ఈనాడు మంచిర్యాల


మంగళవారం 2 జనవరి 2018 | 16 పేజీలు



మంచిర్యాల పట్టణానికి ఆనుకుని ఉన్న క్యాతన్‌పల్లిలో ఓ కూరగాయల వ్యాపారి పట్టా భూమికి ఆనుకుని ఉన్న స.నెం.140లో రూ.10 కోట్ల విలువ చేసే 9.14 ఎకరాల సర్కారు భూమిని ఆక్రమించారు. గేదెల ఫారం, ఫాంహౌజ్ నిర్మించుకుని పండ్లు, కూరగాయల తోటలను సాగు చేస్తున్నారు. పక్కనే ఉన్న రాళ్లవాగును సైతం పూడ్చేస్తూ దానిని కూడా ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. రెవెన్యూ అధికారులు విచారణ జరిపి.. "ఈ భూమి ప్రభుత్వ భూమి.. ఆక్రమితదారులు శిక్షార్హులు" అంటూ హద్దురాళ్లు పాతి చేతులు దులుపుకొన్నారు. ఇప్పటికీ ఆ భూమి కబ్జాలోనే ఉంది. అధికారుల వైఖరిని ఆసరాగా చేసుకున్న ఆ వ్యాపారి మరో అడుగు ముందుకేసి.. పక్కనే ఉన్న రాళ్లవాగును సైతం కబ్జా చేస్తున్నారు. డంపింగియార్డ్‌లో పోయాల్సిన చెత్తాచెదారాన్ని తీసుకొచ్చి వాగులో పోసి.. చదును చేసుకుంటున్నారు. కళ్లముందే ఆక్రమణల పరంపర కొనసాగుతున్నా అడిగేవారే లేరు.

- మంచిర్యాలలో ప్రభుత్వ, అసైన్డు భూములపై రాబందులు
- చర్యలకు అధికారుల మొహమాటం

దర్జాగా కబ్జా..



మంచిర్యాలలో ప్లాట్లుగా చేసిన ప్రభుత్వ స్థలం ఇదే..!!

ఈనాడు పరిశీలన

ఈనాడు-ఆదిలాబాద్

మంచిర్యాల కబ్జా కోరల్లో చిక్కుకుంది. పట్టణానికి ఆనుకుని ఉన్న ప్రభుత్వ, అసైన్డు భూములను రాబందుల్లా పీక్కుతింటున్నారు. పారిశ్రామికంగా దినదినాభివృద్ధి చెందడంతో ఇక్కడి భూములకు భారీగా డిమాండు పెరిగింది. దీంతో ప్రభుత్వ ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. ఆక్రమించి భారీగా నిర్మాణాలు చేపడుతున్నారు. పేదలకు పంపిణీ చేసిన భూములను నిబంధనలకు విరుద్ధంగా తక్కువ ధరకు కొనుగోలు చేసి స్థిరాస్తి వ్యాపారం సాగిస్తున్నారు. అధికారులు మారినప్పుడల్లా వచ్చినవారు కొన్నాళ్లపాటు హడావుడి చేస్తున్నారు. ఆ తర్వాత కబ్జాదారుల చేతిలో కీలుబొమ్మలుగా మారుతున్నారు. బడా నేతలు, వ్యాపారుల హస్తం ఉండడంతో ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకుని చర్యలు తీసుకోవడంలో అధకారులు వెనుకంజ వేస్తున్నారు. మంచిర్యాలలో యథేచ్ఛగా సాగుతున్న భూకబ్జాలపై 'ఈనాడు' పరిశీలన కథనం..

మంచిర్యాల జిల్లా కేంద్రంగా ఏర్పడక ముందు నుంచే సాగుతున్న భూకబ్జాలు ఇప్పుడు విచ్చలవిడిగా మారాయి. స్థిరాస్తి వ్యాపారులే బృందాలుగా ఏర్పడి.. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకోవడం.. రికార్డుల్లోని లొసుగులను ఆసరాగా చేసుకుని అడ్డగోలుగా ఆక్రమించేస్తున్నారు. మరో వైపు అధికార, ప్రతిపక్షం అనే తేడా లేకుండా నేతలు, పాలకులు సైతం కబ్జాదార్లతో చేయికలుపుతున్నారు. ప్రతిసారి సర్వే చేయడం ఆక్రమణలను గుర్తించి జాబితాలను తయారు చేయడం సర్వసాధారణమైంది. ఆ తర్వాత చర్యలు తీసుకోకుండా ఉండటానికి కొందరు అధికారులే కబ్జాదారులకు తెరవెనుక ఉండి న్యాయస్థానానికి వెళ్లి ఆపేవిధంగా సహకరిస్తున్నారు. ఎవరైనా కబ్జాలపైన చర్యల గురించి ప్రశ్నిస్తే.. అదంతా న్యాయస్థానం పరిధిలో ఉందని తప్పించుకుంటున్నారు. ఈ సాకుతో కనీసం వివరాలు ఇవ్వడానికి కూడా నిరాకరిస్తున్నారు. దీంతో పట్టణం అంతా కబ్జాకోరల్లోనే చిక్కుకుంది.

ఇదీ కబ్జా పర్వం..

- మంచిర్యాలకు అతి సమీపంలో ఉన్న గర్మిళ్లలో సేత్వార్, ఖాస్రా పహాణి ప్రకారం 335 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. 67 మంది పేదలకు 222 ఎకరాలను అసైన్డ్ చేశారు. వివిధకార్యాలయాల నిమిత్తం 96 ఎకరాలు కేటాయించగా. . 15.28 ఎకరాలు మిగిలి ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో చూపుతున్నారు. పట్టణానికి ఆనుకుని ఉండటంతో గిరాకీ పెరిగింది. రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని ఎన్‌వోసీలు సృష్టించి అసైన్డు భూములను స్థిరాస్తి వ్యాపారులు కొనుగోలు చేసి వెంచర్లు వేసి ఇంటిస్థలాలుగా విక్రయించారు. ఇంకా మిగిలి ఉన్న భూమిని ఆక్రమించి పట్టాభూముల సర్వే నెంబర్లను చూపించి ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ప్రభుత్వ

(మిగతా 7లో)



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారిపై డివైడర్లు నిర్మించి అందులో అందమైన మొక్కలు నాటించారు. అక్కడి అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో వేగంగా డివైడర్ల నిర్మాణం పూర్తి కావడంతో పాటు రహదారులు పచ్చదనంతో కనువిందు చేస్తున్నాయి.



మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్ ముందు గల ప్రధాన రహదారిపై చేపట్టిన డివైడర్ల నిర్మాణం పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేకపోవడంతో వీటి నిర్మాణం నత్తనడకన సాగుతోంది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి విస్తరణ, డివైడర్ల నిర్మాణ పనుల జాప్యంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

'మలుపు'ల వివాదం..

ఇష్టారాజ్యంగా నిర్మాణం

- రహదారి విస్తరణ, విభాగినుల పనుల్లో జాప్యం
- ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- కరీంనగర్‌లో పచ్చదనం.. మంచిర్యాలలో అస్తవ్యస్తం

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే

మంచిర్యాల ప్రయాణ ప్రాంగణం ప్రధాన రహదారిపై చేపట్టిన విభాగినుల యు-టర్న్ వివాదాన్ని పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారు. విభాగిని మధ్యలో ఒకటి బదులు ఏకంగా మూడు యూటర్న్‌లు నిర్మిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరింత పెరగనుంది. మరోవైపు రహదారి విస్తరణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇప్పటికే ఇరువైపుల మట్టిని తవ్విన గుత్తేదారు బీటీ నిర్మించడంలో ఆలస్యం చేస్తున్నారు. ఈ రహదారి గుండా వెళ్లే వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. మరోవైపు కరీంనగర్ జిల్లాలోని ప్రధాన రహదారులపై విభాగినుల నిర్మాణం వేగంగా పూర్తి చేయడంతో పాటు మొక్కలు నాటి పచ్చదనంతో నింపారు. ఈ నేపథ్యంలో మంచిర్యాల పట్టణంలో కొనసాగుతున్న జాప్యం, ప్రజల ఇబ్బందులపై 'న్యూస్‌టుడే' కథనం..

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ముందు గల ప్రధాన రహదారి విస్తరణ, విభాగినుల నిర్మాణం పనుల్లో గుత్తేదారు

(మిగతా 7లో)

అటకెక్కిన ఆశయం!



పెట్రోల్ బంకు కోసం గతంలో ఉట్నూరులో గుర్తించిన స్థలం

- ఐటీడీఏ పెట్రోల్ బంకులుకు స్థలాలు కరవు
- గిరిజన యువతకు దక్కని ఉపాధి
- అందని ఎన్‌ఓసీ పత్రాలు

ఉట్నూరు, న్యూస్‌టుడే

'అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్న చందంగా మారింది అధికారుల తీరు. ఉమ్మడి జిల్లాలో పెట్రోల్ బంకులను ఏర్పాటుచేసి గిరిజన యువతకు ఉపాధి కల్పించాలన్న జీసీసీ ఆశయం అలసత్వంతో ఆటకెక్కింది. పెట్రోల్ బంకుల నిర్మాణానికి కావల్సిన పెట్టుబడులు, అవసరమైన మానవ వనరులు అందుబాటులో ఉన్నా ఆయా ప్రభుత్వ శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (నో-ఆబ్జెక్షన్ సర్టిఫికేట్స్) అందకపోవడంతోపాటు గుర్తించిన స్థలాల కేటాయించక పెట్రోల్ బంకులు ఏర్పాటు కావడం లేదు. వెరసి గిరిజన యువత ఉపాధికి దూరమవుతున్నారు. ఈ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

ఉట్నూరు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ఆధీనంలో పనిచేస్తున్న గిరిజన సహకార సంస్థ (జీసీసీ) రెండేళ్ల క్రితం ఇండియల్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హిందూస్థాన్ పెట్రోలియమ్ కార్పొరేషన్ లిమిడెట్ (హెచ్‌పీసీఎల్) సహకారంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదకొండు పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ బంకులను జీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించేలా ప్రణాళికలను రూపొందించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలంటే పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు, రోడ్లు, భవనాలు, రెవెన్యూ శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు పొందాల్సి ఉంటుంది. దీనికోసం ముందస్తుగా జీసీసీ నుంచి దానికి సంబంధించిన పూర్తిస్థాయి పత్రాలను ఆయా శాఖలకు సమర్పించాలి.


సామర్థ్యం..

జీసీసీ ద్వారా ఆయా కంపెనీలు ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంకులలో ఒక్కొక్కటి 1200 కిలోలీటర్ల డీజిల్, 4000లీటర్ల పెట్రోల్ సామర్థ్యం కలిగిఉండడంతోపాటు ఒక్కో బంకులో పనిచేయడానికి మేనేజర్, ఇంధనం పోసే సిబ్బంది కలిసి మొత్తం 10 మంది అవసరం. ఈ లెక్కన మొత్తం 11 పెట్రోల్ బంకులను కలిపి 110 మంది నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి లభించే అవకాశం ఉంది.

ప్రతిపాదిత స్థలాలు ఇవే..

జీసీసీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించిన 11 పెట్రోల్ బంకుల స్థలాలు వాటి వివరాలు ఇలా ఉన్నాయి..

జిల్లా...	మండలం..	గ్రామం
ఆదిలాబాద్	ఉట్నూరు	ఉట్నూరు
	ఇంద్రవెల్లి	ఇంద్రవెల్లి
	నార్నూరు	నార్నూరు
	ఇచ్చోడ	ఇచ్చోడ
కుమురం భీం	జైనూరు	జైనూరు
	తిర్యాణి	తిర్యాణి
	కెరమెరి	కెరమెరి
	రెబ్బెన	రెబ్బెన
	బెజ్జూర్	సల్గుపల్లి
మంచిర్యాల	దండెపల్లి	తాళ్లపేట్
నిర్మల్	నిర్మల్	నిర్మల్



జాప్యంతో గ్రహణం..

పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం ప్రముఖ ప్రైవేటు కంపెనీలు ముందుకొచ్చి అవసరమైన పెట్టుబడి పెట్టడానికి సిద్ధమైనప్పటికీ వాటి ఏర్పాటుకు అవసరమైన నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు, ప్రభుత్వ స్థలాల కేటాయింపులో అధికారులు ఆది నుంచి అలసత్వం ప్రదర్శిస్తున్నారు. జీసీసీ అన్ని రకాల

(మిగతా 7లో)

మాజీ మావోయిస్టులు గంగారం, పద్మల తల్లి మృతి



లక్ష్మవ్వ శవం దగ్గర నివాళులు అర్పిస్తున్న ప్రతినిధులు

బెల్లంపల్లి: విప్లవ ఉద్యమంలో పాల్గొని ఆసువులు బాసిన మావోయిస్టులు గజ్జెల గంగారాం, గజ్జెల పద్మల మాతృమూర్తి గజ్జెల లక్ష్మవ్వ(95) అనారోగ్యంతో ఆదివారం రాత్రి బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీలో తుదిశ్వాస విడిచారు. లక్ష్మవ్వ కుమారుడు గజ్జెల గంగారాం అప్పటి నక్సలైట్ ఉద్యమంలో పాల్గొని బాంబుపేలుడు సంఘటనలో మరణించారు. ఈమె కుమార్తె గజ్జెల పద్మకూడా సుదీర్ఘకాలం మావోయిస్టుల ఉద్యమంలో ఉంటూ అనారోగ్యంతో మరణించారు. వృద్ధాప్యంలో ఉన్న లక్ష్మవ్వ మరణించిన వార్త తెలియగానే పలువురు నాయకులు బెల్లంపల్లికి చేరుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మృతదేహంపై ఎర్రజెండాను కప్పి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె అంత్యక్రియలను ఆమె కుమారులు గజ్జెల రాంచందర్, లక్ష్మణ్‌లు ఇతర కుటుంబసభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అమరుల బంధుమిత్రుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శాంతక్క, సామాజికవేత్త మహ్మద్‌హుస్సేన్, తెలంగాణ ప్రజాస్వామ్యవేదిక రాష్ట్ర కన్వీనర్ బి.దుర్గాప్రసాద్, పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎన్.నారాయణరావు మనవహక్కుల వేదికసహాయకార్యదర్శి ఎం.కుమారస్వామి, విరసం సభ్యుడు రవిందర్, ఇఫ్టూ ఉపాధ్యక్షుడు ఎం.డి. చాంద్‌పాషా, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, కాంగ్రెస్, భాకపా తెరాస నాయకులు సి.హెచ్.శంకర్, ఎం.చిన్నరాజం, కె.సతీష్, ఎం.మల్లేష్, బి.నారాయణ, ఎస్.కె.యూసుఫ్, ఇ.వెంకటేష్ వివిధ ప్రాంతాల నుంచి అనేక మంది పాల్గొన్నారు.

మనస్తాపంతో రైలు కింద పడి వృద్ధుడి బలవన్మరణం

ఆదిలాబాద్ గ్రామీణం: మావల మండలం పిట్టలవాడ కాలనీకి చెందిన అడెమకర్ మంజప్ప(61) అనే వృద్ధుడు మంగళవారం మనస్తాపంతో బట్టిసావర్‌గాం గ్రామ శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముంజప్ప స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. కొంత కాలంగా కిడ్నీ, మధుమేహం వ్యాధులతో బాధపడుతున్నారు. స్థానికంగా చికిత్స చేయించుకున్నప్పటికీ వ్యాధి తీవ్రత తగ్గలేదు. దీంతో మనస్తాపానికి గురైన వృద్ధుడు మంగళవారం పర్లి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతునిపై నుంచి రైలు వెళ్లడంతో ఆయన శరీర భాగాలు నుజ్జునుజ్జు కాగా రైలు పట్టాలపై ఎగిరి పడ్డాయి. రైల్వే స్టేషన్‌మాస్టర్ ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మృతదేహాన్ని రిమ్స్ మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన కేసులు నమోదు

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 31న రాత్రి మంచిర్యాల పట్టణంలో పోలీసులు చేపట్టిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 25 కేసులు నమోదు చేసినట్లు సీఐ వేణుచందర్ తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పట్టణ నలువైపులా బృందాలతో వాహనాల తనిఖీ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వ్యక్తులకు జరిమానాలతో పాటు కోర్టులో హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు.

రూ.కోటి కోసం... సమీప బంధువు అపహరణ

- పెద్ద నోట్ల రద్దుతో డబ్బులిచ్చేందుకు గడువు
- పదహారు నెలల తర్వాత ముఠా గుట్టురట్టు
- నిందితుల్లో బెల్లంపల్లివాసులు

ఈనాడు, హైదరాబాద్- న్యూస్‌టుడే, మేడిపల్లి

పెద్దగా చదువుకోలేదు కానీ సాఫ్ట్‌వేర్ సంస్థను నడుపుతుంటాడతను. అందులో పెద్దగా లాభాలు లేకపోవడంతో సమీప బంధువును కిడ్నాప్ చేయాలని అనుచరుల్ని ఆదేశించాడు... అనుకున్నట్లుగానే అనుచరులు విజయవంతంగా కిడ్నాప్ చేసి రూ.కోటి డిమాండ్ చేశారు. పెద్ద నోట్ల రద్దు వల్ల అంత మొత్తం ఇచ్చుకునేందుకు బాధితుడు గడువు అడగడంతో గట్టిగా బెదిరించి వదిలేశారు. గడువులోపు డబ్బు ఇవ్వకపోవడంతో బాధితుడి కారును అపహరించి బెంగళూరులో దాచారు. ఇదంతా జరిగి పదహారు నెలలు గడిచాక బండారం బహిర్గతం కావడంతో పోలీసులు ముఠా గుట్టును రట్టు చేశారు. అచ్చం సినీఫక్కీని తలపిస్తున్న ఈ ఉదంతం రాచకొండ కమిషనరేట్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌వోటీ అదనపు డీసీపీ సయ్యద్ రఫీక్, ఇన్‌స్పెక్టర్లు నవీన్‌కుమార్, జగన్నాథ్‌రెడ్డితో కలిసి మల్కాజిగిరి డీసీపీ ఉమామహేశ్వరశర్మ ఈ ఘటన పూర్వాపరాల్ని సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

కింగ్ పిన్ గడ్డి సదానంద్

పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం కిష్టంపల్లికి చెందిన గడ్డి సదానంద్ అలియాస్ నందు(38) కొన్నేళ్లుగా హైదరాబాద్ హబ్సిగూడలో 'గ్రాఫ్ టెక్నాలజీ' కన్సల్టెన్సీ సంస్థను నిర్వహిస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పిస్తుంటాడు. అందులో నష్టాలు రావడంతో అడ్డదారి తొక్కాలని నిర్ణయించుకు



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సెల్ ఫోన్లు, పిస్టల్

న్నాడు. తనకు సమీప బంధువు, మేడిపల్లి బోడుప్పల్‌లోని పల్లవి మోడల్ స్కూల్ డైరెక్టర్ సుశీల్‌ను కిడ్నాప్ చేసేందుకు కుట్ర పన్నాడు. ఆ బాధ్యతను తన చిన్ననాటి స్నేహితుడు, రామగిరి మండలం సెంటినరీకాలనీ ఎస్‌టీ2-906లో ఉండే చల్లగోని సంతోష్ అలియాస్ సంతు(42)కు అప్పగించాడు. ఈ విషయాన్ని నందు తన డ్రైవర్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి గాంధీనగర్‌కు చెందిన కావేటి రాజ్‌కుమార్ అలియాస్ సన్నీ(26)కు తెలిపాడు. పథకంలో భాగంగా బెల్లంపల్లికి చెందిన అల్గోటి రాహుల్(27), ఎండీ యూనిస్‌ఖాన్(27), ఏలూరి నరేశ్(26), పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఎరుకల నరేశ్(26)లను కలుపుకొని ముఠా కట్టారు. సదానంద్ వీరందరిని హబ్సిగూడలోని తన ఇంటికి పిలిచి కిడ్నాప్ పథకం వివరించాడు. పథకంలో భాగంగా ముఠా ముందుగా కీసర ఆర్‌ఎల్‌ఎన్ కాలనీలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుంది. సుశీల్‌ను కిడ్నాప్ చేశాక ఆ ఇంటిలో బంధించాలని పన్నాగం పన్నారు. సుశీల్‌ను కిడ్నాప్ చేసి తరలించేందుకు కరీంనగర్ నుంచి ఇండికా కారును అద్దెకు తీసుకున్నారు. దారి గుర్తించకుండా ఉండేందుకు సుశీల్ మొహానికి ముసుగు కోసం మంకీక్యాప్, పోలీసులమని నమ్మించేందుకు బ్యాటన్‌లైట్‌ను కొనుగోలు చేశారు.



వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

పథకం తారుమారు

2016 సెప్టెంబరులో పథకం అమలుకు వ్యూహం వేసి, పలుమార్లు రెక్కీ నిర్వహించారు. సుశీల్ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లే సమయంలో కిడ్నాప్ చేయాలని నిర్ణయించుకున్నారు. డిసెంబరు 14న రాత్రి ఏడు గంటల సమయాన్ని ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. స్కూల్ వద్దకు వెళ్లి సుశీల్ బయలుదేరుతున్న సమాచారాన్ని సంతోష్‌కు యూనిస్‌ఖాన్ చేరవేశాడు. సంతోష్, రాహుల్, కిరణ్, నరేశ్ ముందుగానే నాచారం సమీపంలోని చిలకానగర్ క్రాస్‌రోడ్డు వద్ద కాపు కాశారు. సుశీల్ ప్రయాణిస్తున్న కారును సంతోష్ ఆపాడు. తనను తాను పోలీస్‌గా నమ్మించేందుకు చేతిలో బ్యాటన్‌లైట్‌ను పట్టుకున్నాడు. ఇండికా కారులో పోలీస్ అధికారి కూర్చుని రమ్మంటున్నారని సుశీల్‌ను తీసుకొచ్చాడు. కారు వెనక సీటులో అధికారిగా కూర్చున్న కిరణ్.. మాట్లాడే పని ఉందంటూ సుశీల్‌ను కారులోకి రమ్మన్నాడు. అందుకు సుశీల్ అభ్యంతరం తెలపడంతో వెనక నిల్చున్న సంతోష్ గట్టిగా లోపలికి తోశాడు. అనంతరం రాహుల్ కారును ముందుకురించాడు. దీన్నంతటినీ కొద్ది దూరం నుంచి సదానంద్, రాజ్‌కుమార్ గమనిస్తూ ఉండిపోయారు. దారి గుర్తు పట్టకుండా ఉండేందుకు కారులో సుశీల్‌కు మంకీక్యాప్ తొడిగిన ముఠాసభ్యులు.. అతడిని చితకబాది తీవ్రంగా భయపెట్టారు. అనంతరం కీసరలోని గదికి తీసుకెళ్లి బంధించారు. తనను చంపుతారని భయపడిన సుశీల్.. దుండగులు అడిగిన రూ.కోటి ఇచ్చేందుకు అంగీకరించాడు. అదే సమయంలో పెద్ద నోట్లు రద్దు కావడంతో వారం గడువు కావాలని సుశీల్ ప్రాధేయపడ్డాడు. మరోవైపు కొడుకు కనిపించడం లేదని సుశీల్ తండ్రి రాజమౌళి మేడిపల్లి ఠాణాలో ఫిర్యాదు చేశారు. ఈ ఉదంతంపై మీడియాలో ప్రసారం కావడంతోపాటు సుశీల్ వారం గడువు కోరడంతో నిందితులు అతడిని వదిలిపెట్టాలని నిర్ణయించుకున్నారు. సుశీల్ వద్ద నుంచి చరవాణి, బంగారు గొలుసు, ఉంగరం, టిస్సాట్ గడియారం, డెబిట్‌కార్డు, కారు తాళాలు తీసుకొని వదిలివేశారు. పోలీసులు చెబితే తీవ్ర పరిణామాలు తప్పవని బెదిరించారు.

తప్పుడు ధ్రువపత్రాలతో...

పోలీసుల దర్యాప్తులో నందు గురించి విస్మయకర వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. తప్పుడు పత్రాలతో పలు బ్యాంకుల నుంచి రుణాలు పొందినట్లు తేలింది. తన కన్సల్టెన్సీ సంస్థలో పలువురిని ఉద్యోగులుగా సృష్టించి.. వారి వేతన ధ్రువీకరణ పత్రాలతో ఈ రుణాలు తీసుకున్నట్లు గుర్తించారు. నందు చేస్తున్న అక్రమాల గురించి అతడి భార్యలు శిరీష, స్వప్నలకు తెలుసని, వారూ సహకారం అందించినట్లు డీసీపీ తెలిపారు. పరారీలో ఉన్న సదానంద్‌తోపాటు వారిద్దరి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.

అపహరించిన కారు బెంగళూరుకు..

వారం గడిచినా సుశీల్ డబ్బులివ్వకపోవడం.. తమ ఫోన్లకు స్పందించక పోవడంతో ఈసారి దుండగులు మరో పథకమేశారు. 2017 జనవరి 31న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో సుశీల్ ఇంటికి వెళ్లారు. అప్పటికే సుశీల్‌కు చెందిన వోక్స్‌వ్యాగన్ కారు తాళాలు వారి దగ్గరున్నాయి. వాటిలో ఇంటి బయట ఉన్న కారును అపహరించుకుపోయారు. అనంతరం నందు సూచన మేరకు సంతోష్ కారును నేరుగా బెంగళూరుకు తీసుకెళ్లి అక్కడి విమానాశ్రయంలో పార్క్ చేశాడు. తర్వాత నందు విమానంలో బెంగళూరుకు చేరుకుని కారును తన భార్య శిరీషకు చెందిన అపార్ట్‌మెంట్‌లో భద్రపరిచాడు. కారు నామఫలకం మార్చేసి బెంగళూరుకు వెళ్లినప్పుడు వినియోగించేవాడు. మరోవైపు ఈ వ్యవహారాల గురించి బయట ఎక్కడా మాట్లాడొద్దని నందు.. మిగతా సభ్యులకు రూ.లక్ష ఇచ్చాడు. ఆ డబ్బు అయిపోవడంతో సంతోష్ మరికొంత డబ్బు ఇవ్వాలని నందుపై ఒత్తిడి పెంచాడు. అప్పటికే వ్యాపారంలో నష్టపోవడంతో సుశీల్ కారును అమ్మాలంటూ నందు.. సంతోష్‌ను పురమాయించాడు. ఆ కారును హైదరాబాద్ తీసుకొచ్చిన సంతోష్ అమ్మేందుకు ప్రయత్నిస్తున్న సమాచారం మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులకు అందింది. ముఠా కదలికలపై నిఘా ఉంచడంతో నందు మినహా మిగిలిన నిందితులు సోమవారం ఘట్‌కేసర్ ఓఆర్‌ఆర్ దగ్గర చిక్కారు. వారి వద్ద నుంచి .32 పిస్టల్, ఆరు తుటాలు, వోక్స్‌వ్యాగన్, ఇండికా(ఏపీ 15బీజీ 4563), సుశీల్‌కు చెందిన గొలుసు స్వాధీనం చేసుకున్నారు. సంతోష్ ఇచ్చిన సమాచారంతో హబ్సిగూడలోని నందు ఇంటికి వెళ్లిన పోలీసులు తాళం వేసి ఉండటంతో అతడు వినియోగిస్తున్న గ్జువ్‌కారును సీజ్ చేశారు. దర్యాప్తులో నందు తన లైసెన్స్‌డ్ పిస్టల్‌ను సంతోష్‌కు ఇచ్చినట్లు గుర్తించారు.

నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి

యువకుడి మృతి.. మరొకరికి గాయాలు



ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన స్వామి



స్వామి(దాచిన చిత్రం)

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి దొర్లింది. వేడుకల్లో భాగంగా స్నేహితులను కలిసివస్తూ ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదానికి గురికాగా అందులో ఒకరు దుర్మరణం చెందారు. స్థానిక పోలీసుల కథనం ప్రకారం...పట్టణంలోని అల్లూరి సీతారామరాజు నగర్‌కు చెందిన డిగ్రీ చదువుతున్న మేకల స్వామి(20), తారకరామాకాలనీకి చెందిన పెంట సాగర్‌లు కలిసి ఆదివారం రాత్రి 12 గంటలకు జ్యోతినగర్‌లోని స్నేహితుల వద్దకు ద్విచక్రవాహనంపై వెళ్లారు. నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొని తిరిగి 1.30 గంటల సమయంలో తిరిగివస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రామాలయం చౌరస్తాకు వెళ్లే రహదారి పక్కనే గల డ్రైయినేజీలోకి ద్విచక్రవాహనం దూసుకెళ్లింది. ఈ సంఘటనలో స్వామి తలకు తీవ్రగాయాలు కాగా సాగర్ కాలువిరిగింది. క్షతగాత్రులను మంచిర్యాల ఆసుపత్రికి తరలిస్తుండగా స్వామి మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసికొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు.

నేడు మెగా రక్తదాన శిబిరం

ఎదులాపురం, న్యూస్‌టుడే: బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఐదవ వార్శికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఉదయం పది గంటలకు పట్టణంలోని మసూద్‌కూడలిలో మెగా రక్తదానం శిబిరం నిర్వహించనున్నట్లు ఎస్సీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పతిహార ప్రభాకర్ తెలిపారు. సోమవారం స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ పేదలకు దుప్పట్లు, దుస్తుల పంపిణీ కార్యక్రమం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆ సంఘం అధ్యక్షుడు బిక్కి గంగాధర్, నాయకులు బండారి అశోక్, ఎం.రవి, సూరజ్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు శశకళ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక అడుగు.. రైతులకు మేలు



- సహకార సంఘాల్లో వేగంగా కంప్యూటరీకరణ పనులు
- అక్రమాలను అడ్డుకునే అవకాశం

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే

ఒక్కరి కోసం అందరం.. అందరి కోసం ఒక్కరం అనే నినాదంతో ప్రారంభమైన సహకార సంఘాల్లో అక్రమాలు, మోసాలు, తప్పుడు లెక్కల చిట్టాలతో దివాళా దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో ఆ సంఘాలను డిజిటలైజేషన్ ద్వారా బలోపేతం చేస్తున్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, అందులోని సభ్యులు, వారికి అందజేసిన రుణాలు, ఎరువులు, విత్తనాలు, ఆదాయ, వ్యయాలను కంప్యూటర్‌లలో నమోదుచేసి లెక్కలను పక్కాగా నిర్వహించేందుకు అధికారులు నడుం బిగించారు. ఇందులో భాగంగానే మంచిర్యాల జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను సాంకేతికంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో చేపట్టిన ఆధునీకరణ పనుల గురించి 'న్యూస్‌టుడే' కథనం.



మంచిర్యాలలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం

గతంలో జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లోని లావాదేవీలు, రుణాల పంపిణీ, వసూళ్ల వివరాలు, ఎరువులు, విత్తనాల విక్రయాలు వంటి అంశాలను రిజిస్టర్లలో నమోదు చేసేవారు. ఇందులో నిధులను ఇష్టారీతిన వాడుకుని అవసరం ఉన్న సమయంలో లెక్కలు చూపేవారు. పలుమార్లు తప్పుడు లెక్కలు చూపిన పాలకవర్గం సభ్యులపై వారి పదవీ కాలం గడువు పూర్తయిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకునేవారు కాదు. ఈ విధానంతో నిధుల దుర్వినియోగం ఎక్కువై సంఘాలు దివాళా స్థితికి చేరుకున్నాయి. సంఘాలకు వచ్చే ఆదాయ, వ్యయాల్లో అనేక అంతరాలుండేవి. అధికారులు, సిబ్బంది, పాలకవర్గం సభ్యులు చేసే ఇలాంటి అక్రమాలు, మోసాలను చెక్ పెట్టేందుకు అన్ని వివరాలను ఆన్‌లైన్ విధానంలో పొందుపర్చి ఆడిటింగ్‌ను ఆన్‌లైన్ ద్వారా చేస్తే సంఘాల పనితీరు మెరుగుపడుతుందనే ఆశయంతో ఈ విధానాన్ని ఎంపిక చేసుకున్న అధికారులు ముమ్మరంగా ఆధునికీకరణ పనులు చేస్తున్నారు.

జిల్లాలో 20 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉండగా ఒక్కో సంఘానికి రూ. 3.50 లక్షల ఖర్చుతో ఆధునికీకరణ పనులు చేపట్టారు. ఇప్పటికే 16 సంఘాల్లో కంప్యూటరీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. గూడెం, కర్ణమామిడి, ఇటిక్యాల, పడ్తనపల్లి గ్రామాల వ్యవసాయ సహకార సంఘాల్లో పనులు ప్రారంభమయ్యాయి. మరో నెల రోజుల్లో ఆధునికీకరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. కంప్యూటరీకరణ పనులు పూర్తయితే ప్రతి సమాచారం ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సి ఉంటుంది. దీనివల్ల అక్రమాలను నిలిపివేసి రైతులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



ప్రాథమిక వ్యవసాయ సంఘంలో కంప్యూటరీకరణ పనులు చేస్తున్న అధికారులు



★ ఇది ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం హాజీపూర్ మండలం పడ్తనపల్లి గ్రామంలోనిది. ఈ సంఘంలో పడ్తనపల్లి, దొనబండ, పెద్దంపేట, రాంపూర్ గ్రామాలకు చెందిన 1150 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. ఈ రైతులకు 2016-17లో రూ. 2.50 కోట్లు, ఈ ఏడాది రబీలో మరో రూ. 2.50 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. వీటితో పాటు ఎరువులు, విత్తనాలు సంఘం ద్వారానే విక్రయిస్తారు. వరిధాన్యం కొనుగోలు చేసి సొంతంగా ఆదాయం సమకూరుస్తున్నారు. పాలకవర్గ సభ్యులు, రైతుల సహకారంతో మరింత వృద్ధి సాధించేందుకు పారదర్శకత అవసరం. ఇలాంటి సంఘాలను ఆధునికీకరిస్తే పారదర్శకమైన పాలనతో మెరుగుపడుతుంది. అక్రమాలు, మోసాలు అరికట రైతులకు మేలు కలుగుతుంది.

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సభ్యుల వివరాలివే...

మండలాలు	18
కోఆపరేటివ్ బ్యాంకులు	10
ప్రాథమిక సహకార సంఘాలు	20
సంఘాల్లోని సభ్యులు	1,04,000
అందజేసిన రుణాలు	రూ. 220 కోట్లు
ఎరువుల విక్రయ కేంద్రాలు	26

సంఘాలను బలోపేతం చేసేందుకే...

- సంజీవరెడ్డి, జిల్లా సహకార అధికారి, మంచిర్యాల



జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను సాంకేతికంగా అభివృద్ధి చేసి బలోపేతం చేసేందుకే కంప్యూటరీకరణ పనులు వేగంగా చేస్తున్నాం. రైతులు ఒకరికొకరు సహకరించుకుంటేనే అభివృద్ధి చెందే అవకాశం ఉన్నందున వంద శాతం రైతులను సహకార శాఖ పరిధిలోకి తెచ్చి వారికి సహాయం చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. సహకార విధానం ఇతర రాష్ట్రాల్లో బలంగా ఉంది. దానిపై రైతులకు అవగాహన కల్పించి మరింత ఎక్కువ మంది రైతులను సభ్యులుగా చేర్చి సంఘాలను పటిష్ఠం చేసేందుకు ప్రణాళికను రూపొందించాం. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి వరి, కంది ధాన్యం కొనుగోలు చేసి సకాలంలో డబ్బులు అందజేసే అవకాశం ఉంటుంది. ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత సంఘాల ఆదాయం పెంచి రైతులకు మెరుగైన సేవలు అందించేలా కృషిచేస్తున్నాం.





ఈత చెట్టు.. నవ్వినట్టు..

క్లిక్... క్లిక్

ప్రకృతిలో ఎన్నో వింతలు.. తాండూరు మండల కేంద్రం నుంచి కొత్తపల్లి వెళ్లే దారిలో కల్లు గీసిన ఈత చెట్టు మోడువారిపోయింది. అయితే గీత కార్మికులు కల్లుగీసి చెక్కిన చెట్టు ఇలా నవ్వుతూ ఉన్నట్టుగా కనిపిస్తోంది. చెట్టుపై కల్లు కోసం చెక్కిన ప్రతీ చోట కూడా నాలుక చాచి నవ్వుతున్నట్టుగా అటువైపు వెళ్లి, వచ్చే వారిని ఆకర్షిస్తోంది.

- సంతోష్, న్యూస్‌టుడే, తాండూరు

మంత్రి రామన్న వ్యాఖ్యలపై ఆదివాసీ మహిళల నిరసన

ఇచ్చోడ, న్యూస్‌టుడే: అటవీశాఖ మంత్రి జోగు రామన్న ఆదివాసీ ఉద్యమం వెనుక మావోయిస్టుల హస్తం ఉందని వాఖ్యానించారని ఆయన మాటలను ఖండిస్తూ ఇచ్చోడలో సోమవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి, ఆదివాసీ మహిళా సంఘాల వారు నిరసన చేపట్టారు. వారు స్థానిక అంబేడ్కర్‌చౌక్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో, మానవ హారాన్ని ప్రదర్శించి మాట్లాడారు. మంత్రి రామన్న తన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల జిల్లా ఆదిలాబాద్ అని, ఇక్కడి మా ఆదివాసీ ఓట్లతో గెలిచి మాపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గిరిజన సమస్యలను వీలైతే చట్టసభల్లో చర్చించాలని, మావోయిస్టుల పాత్ర ఉందనడం విచారకరమన్నారు. తక్షణమే మంత్రి ఆదివాసీలకు క్షమాపణలు చెప్పాలని, లేదంటే రాబోయే ఎన్నికల్లో మంత్రికి తగిన బుద్ధి చెబుతామన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదన్నారు. పోరాటం వెనుక ఎటువంటి దుష్టశక్తులు లేవన్నారు. ఉద్యమానికి మావోయిస్టులకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. రాస్తారోకో కారణంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం నెలకొంది. ఎస్సై ప్రభాకర్ చేరుకుని మహిళలు, గిరిజన నాయకులకు నచ్చచెప్పడంతో వారు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో ఆదివాసీ తుడుందెబ్బ మండల అధ్యక్షుడు ఆత్రం మహెందర్, బోథ్ డివిజన్ ఆదివాసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు చాహకటి కృష్ణమూర్తి, ఆదివాసీ మహిళా సంఘాల నాయకులు ఆత్రం రంబాబాయి, చాకటి సుమిత్రబాయి, పంద్రం లక్ష్మీబాయి, జుగ్నక్ నిర్మలబాయి తదితరులు పాల్గొన్నారు.



ఇచ్చోడ అంబేడ్కర్ చౌక్‌లో చేస్తున్న ఆదివాసీ మహిళలు

నేటి నుంచి బీఎస్ఎన్ఎల్ మహామేళా

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఈనెల 2 నుంచి 6 వరకు ఉమ్మడి జిల్లాలో బీఎస్ఎన్ఎల్ మహామేళా నిర్వహిస్తున్నట్లు జీఎం ఎస్. నాగిరెడ్డి అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని జీఎంటీడీ బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం, ఆదిలాబాద్ జిల్లాల్లోని 29 ప్రాంతాల్లో మేలాలు ఏర్పాటు చేశామన్నారు. రూ. 49కే ల్యాండ్ లైన్ కనెక్షన్ అందిస్తామని, ఈ వెసులుబాటు మార్చినెల వరకు ఉంటుందన్నారు. ల్యాండ్‌లైన్ వినియోగదారులు రోజూ రాత్రి 10 నుంచి ఉదయం 6 వరకు ఉచితంగా దేశవ్యాప్తంగా మాట్లాడుకోవచ్చన్నారు. త్వరలో అన్నీ మండలాల్లో 3జీ డాటా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. వచ్చే ఆగస్టులోగా నిర్మల్, భైంసా ప్రాంతాల్లో 4జీ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మేళాలో వినియోగదారులకు ఆకర్షణీయమైన పథకాలు, వోచర్లు ప్రదర్శనలో ఉంచుతామని, ఉచితంగా సిమ్‌లు అందజేస్తామన్నారు. ఈ మేళాను సద్వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఎస్‌డీఈ చంద్రశేఖర్, జేటీఓలు భాస్కర్, రవీందర్ పాల్గొన్నారు.

ఘనంగా పెర్సపేన్ ఉత్సవాలు

సిర్పూర్(యు), న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రెసిడెంట్‌గూడలో వెలసిన సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయుల పెర్సపేన్ ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలకు సిర్పూర్‌కార్ ఆత్రం వంశం(గోత్రం)కు మహరాష్ట్ర, నాందేడ్, కిన్వాట్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలు అయిన మంచిర్యాల, నిర్మల్ చెందిన వంశీయులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటారు. సోమవారం ప్రారంభమైన ఉత్సవాలను మహాపూజ, మండగాజలింగ్, గంగాభిషేకం తరువాత ముగిస్తారు. ఉత్సవాలలో ఆత్రం వంశీయులు అధికంగా పాల్గొన్ని పెర్సపేన్‌ను గ్రామంలో ఊరేగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కటోడ లింబారావు, జ్యోతిరాం, జల్లుపటేల్, ఆనంద్‌రావు, దౌలత్‌రావు, రాజ్‌కుమార్, విజయ్, నాగోరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో పెర్సపేన్‌ను ఊరేగిస్తున్న సిర్పూర్‌కార్ ఆత్రం వంశీయులు

'హేమన్‌డార్ఫ్ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తాం'

జైనూర్: ఆదిమ జాతుల ఆత్మబంధువు మానవ పరిణామ శాస్త్రవేత్త హేమన్‌డార్ఫ్ వర్ధంతిని మార్లవాయి గ్రామంలో ఈనెల 11న ఐటీడీఏ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఏటీడబ్ల్యుయూ ఏసీ ఛైర్మన్ కనక లక్కేరావు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని మార్లవాయి గ్రామాన్ని సందర్శించి హేమన్‌డార్ఫ్ విగ్రహాలు, సమాధులను పరిశీలించారు. వర్ధంతి ఏర్పాట్లపై గ్రామస్థులతో మాట్లాడారు. ఇటీవల లంబాడీ ఉపాధ్యాయులను విధులకు హాజరు కావొద్దని అక్కడి గిరిజనులు అడ్డుకున్న విషయంపై ఆరా తీశారు. లంబాడీ ఉపాధ్యాయులు మాకు వద్దు.. ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని గిరిజనులు సూచించారు.

మంచిర్యాల

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

జైపూర్: మాదిగలు రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మార్పీఎస్(టీఎస్) మండలాధ్యక్షుడు రేగుంట గట్టయ్య అన్నారు. సోమవారం ఇందారంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి కోసం వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, డప్పు, చెప్పుకు రూ.2 వేలు పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రక్తనిధి కేంద్రంలో నిల్వలు

ఏసీసీ(మంచిర్యాల): ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రంలో నిల్వలు సోమవారం వరకు ఎ పాజిటివ్ 8, ఎ నెగటివ్ 2, బి పాజిటివ్ 44, బి నెగటివ్ 1, ఏబీ పాజిటివ్ 3, ఏబీ నెగటివ్ 1, ఒ పాజిటివ్ 33, ఒ నెగటివ్ 8 అన్ని పరీక్షలు చేసి సిద్ధంగా ఉన్నాయి. రక్తం అవసరం ఉన్నవారు కేంద్రం స్థిరవాణి సంఖ్య(08736-259259, 252259)లను, లేదా రక్తనిధి కేంద్రం నిర్వాహకుడు డా.డి.విష్ణుమూర్తి చరవాణి(9492557337)ని సంప్రదించగలరు.

పల్లెపదం.. జనపద కళా వైభవం

ప్రతిభతో ఎదిగిన కళకారుడు లక్ష్మణ్ ✴ వినూత్న కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే:

పల్లె పాటలంటే అతనికి చాలా ఇష్టం. తనలోని ఆసక్తిని గుర్తించిన ఆ యువకుడు పాఠశాల స్థాయి నుంచే జానపద పాటలు పాటడం, రాయడంలో మెలకువలు నేర్చుకొన్నారు. తాను రాసిన పాటలను తానే స్వయంగా పాడుతూ వాటికి అతనే నృత్యాన్ని సమకూర్చి ఏరియాలో జానపద కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో తన ఆట పాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి కళాకారుడిగా తనపాత్రకు న్యాయం చేశారు. యువకుడిలోని ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం తెలంగాణ సాంస్కృతిక సారథి ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్‌గా నియమించింది. సాధారణ ఛాయాచిత్రకారుడి నుంచి జానపద కళతో ఉమ్మడి జిల్లాల్లోని కళాకారులకు మార్గదర్శకుడిగా ఎదిగిన సింగరేణి ప్రాంతానికి చెందిన జానపద కళాకారుడు మామిండ్ల లక్ష్మణ్ గురించి 'న్యూస్‌టుడే' కథనం.

మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మామిండ్ల పోషం-రాజమ్మ దంపతుల కుమారుడు లక్ష్మణ్. సింగరేణిలో ఉద్యోగం రావడంతో పోషం తన కుటుంబసభ్యులతో సీసీసీకి వచ్చారు. చిన్నతనంలోనే తండ్రి చనిపోవడంతో లక్ష్మణ్ తల్లి రాజమ్మ పోషణలోనే పెరిగారు. నస్పూర్ మండలం సీసీసీలోని ప్రశాంత్ నగర్‌లో నివాసముంటున్న మామిండ్ల లక్ష్మణ్ మొదట సీసీసీ కార్నర్‌లో ఫొటో స్టూడియోను ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే వారు. చిన్నప్పటి నుంచి పాటలు పాడటంపై ఆసక్తి ఉండటంతో పాఠశాల స్థాయిలోనే మంచి గాయకుడిగా



లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



గోండు నృత్య కళాకారులతో మామిండ్ల లక్ష్మణ్

గుర్తింపు పొందారు. 1997లో పదో తరగతి చదువుతుండగా స్వర్ణమాధురి కళానిలయం వార్షికోత్సవంలో తొలిసారిగా పాటపాడి తన ప్రతిభను చాటుకొన్నారు. 1998లో శ్రీరాంపూర్‌లోని అర్జున్ మాస్టర్ వద్ద నృత్యకారుడిగా, 1999లో అంతడపుల నాగరాజు శిష్యుడిగా స్వర్ణమాధురి కళా నిలయంలో కళాకారుడిగా పనిచేశారు. 2000లో సీసీసీలో వై2కే హంగామా కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మణ్ జానపద కళాకారుడిగా వెలుగులోకి వచ్చారు. 2002లో ఒడిశా, 2005 హైదరాబాద్, 2007 పుణెలో నిర్వహించిన జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొని తన ప్రతిభతో మంచి కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకొన్నారు. 2008 ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొని గ్రూపు నృత్యం విభాగంలో ద్వితీయ బహుమతిని సాధించారు. సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వరద బాధితుల కోసం విరాళాలు సేకరించేందుకు 2006లో నాగరాజు బృందంతో శ్రీరాంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు కళాప్రదర్శనలు ప్రదర్శించారు. గ్రామీణ ప్రాంతాలను పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో అవగాహన పెంచేందుకు అనేక ప్రదర్శనలు నిర్వహించారు.

జానపద కళాకారుడిగా..

లక్ష్మణ్ జానపద కళాకారుడిగా ఊరు తెలంగాణ, జనపాట, ఊరంతా జానపదం, గుగ్గిళ్ల దరువు, పల్లె సింగారాలు, జనంపాట వంటి ఆల్బమ్స్‌లో నటించారు. ఆయన నటించిన 'పల్లెపల్లేనా పల్లేర్లు..', 'వానమ్మ వానమ్మ ఒక్కసారైనా వచ్చి పోవమ్మ..', 'పొడిసేటి పొద్దొలే ఎలమంద..', 'నాగేటి సాళ్లల్ల నా తెలంగాణ..', తెలంగాణలో ఎంతో ప్రాచుర్యం పొందాయి. నాగరాజు దర్శకత్వంతో రూపొంది ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాదారణ పొందిన 'అనిత ఓ అనిత' వీడియో పాటకు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించింది లక్ష్మణే. 'పల్లెటూరి బావ', 'పల్లె జానపదం' 'బతుకమ్మ పాటలు' తదితర ఆల్బమ్స్‌కు నృత్య దర్శకుడిగా పనిచేసి తానే స్వయంగా చిత్రీకరించారు. ఆర్.నారాయణమూర్తి దర్శకత్వంలో వచ్చిన 'పోరు తెలంగాణ' సినిమాలో నటించి తొలిసారి వెండితెరపై కనిపించారు. తర్వాత 'జై తెలంగాణ' సినిమాలో నటించారు.

సాంస్కృతిక సారథి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా

తెలంగాణ ఉద్యమంలో లక్ష్మణ్ చిత్తశుద్ధిని గుర్తించి రాష్ట్రం ఆవిర్భావం తర్వాత తెలంగాణ సాంస్కృతిక సారథి ఉమ్మడి జిల్లాలకు కోఆర్డినేటర్‌గా ఎంపిక చేసింది. అతని మార్గనిర్దేశంలోనే ఉమ్మడి జిల్లాల్లోని సారథి కళాకారులు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ లక్ష్మణ్ 40 నిమిషాలపాటు రూపొందించిన 'బంగారు తెలంగాణ' నృత్య రూపకం రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శితమై మంచి గుర్తింపు తెచ్చుకొంది. ఈ ఏడాది జూన్ 2న హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా అతని నేతృత్వంలో రూపొందిన గోండు నృత్యానికి ఆదరణ లభించింది. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల్లో లక్ష్మణ్ రూపొందించిన జానపద నృత్యానికి ప్రజాప్రతినిధుల నుంచి ప్రసంశలు లభించాయి. జానపద కళాకారుడిగా, తెలంగాణ సాంస్కృతిక సారథి ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్‌గా రాణిస్తున్న లక్ష్మణ్‌ను చాలా మంది ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు.

ప్రభుత్వ ప్రోత్సాహంతోనే కళాప్రదర్శనలు

– మామిండ్ల లక్ష్మణ్, జానపద కళాకారుడు

ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి ఏర్పాటు చేసింది. సారథి ఛైర్మన్ రసమయి బాలకిషన్ మార్గనిర్దేశంలో ఇప్పటి వరకు చాలా ప్రదర్శనలు చేశాం. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచుతాం.



సత్యసాయి సేవా సమితి వారు అందజేసిన దుప్పట్లతో వృద్ధులు

నిరుపేద వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

గూడెం(దండేపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: దండేపల్లి మండలం గూడెం పంచాయతీ పరిధిలోని ఒడ్డెరకాలనీలో సోమవారం సత్యసాయి సేవా సమితి లక్సెట్టిపేట వారి ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సమితి సమన్వయకర్త శ్రీనివాస్ మాట్లాడుతూ పరుల సేవయే పరమాత్మ సేవగా భావించి ప్రతి ఒక్కరు సమాజ సేవలో పాలుపంచుకోవాలన్నారు. 25 మంది వృద్ధులకు దుప్పట్లను అందజేశారు. కార్యక్రమంలో సమితి సభ్యులు శ్రీరామ్మూర్తి, రవీందర్, అంజన్న, లింగమూర్తి, రమేశ్, సుధాకర్, సత్యనారాయణ, ఆలయ సిబ్బంది రమణారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



కమ్మసేవా సమితి కాలసూచీ ఆవిష్కరిస్తున్న జిల్లా కమిటీ సభ్యులు

కమ్మసేవా సమితి కాలసూచీ, దైనందిని ఆవిష్కరణ

ఏసీసీ(మంచిర్యాల), న్యూస్‌టుడే: కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలసూచీని ఆవిష్కరించారు. మంచిర్యాల జిల్లా కేంద్రం రెడ్డికాలనీలోని సంఘం భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాలసూచీని గౌరవ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు ఆవిష్కరించగా, దైనందినిని మంచిర్యాల, కుమురంభీం జిల్లాల అధ్యక్షుడు వడ్డే వినయ్‌కుమార్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నిరేపేద విద్యార్థి చదువుకు రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు కేశవులు, కుటుంబరావు, దిలీప్‌కుమార్, మరళీధర్, నాగేశ్వరరావు, ముక్కామల జగదీష్, రమేష్‌బాబు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో సోమవారం శ్రీలక్ష్మీ గణపతి లైట్‌మోటార్ వెహికిల్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఆశ్రమంలోని విద్యార్థులకు రోజంతా సరిపడే వంట సరకుల కోసం రూ.10 వేల చెక్కును అసోసియేషన్ నాయకులు నిర్వాహకులకు అందజేశారు. అనంతరం ఆశ్రమంలోనే 2018 సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, అధ్యక్షుడు వెంకటరాజు, ప్రధానకార్యదర్శి అబ్దుల్ సయీద్, కోశాధికారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



నిర్వాహకులకు రూ.10వేల చెక్కును అందజేస్తున్న లైట్‌మోటార్ వెహికిల్స్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు

సేంద్రీయ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

భారతీయ రైతు సహకార సంఘం జిల్లా నాయకుడు కేవి ప్రతాప్

నర్సింగాపూర్ (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: రైతులు సేంద్రీయ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని భారతీయ రైతు సహకార సంఘం జిల్లా నాయకులు కేవి ప్రతాప్ అన్నారు. సోమవారం హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంతో భారతీయ రైతు సహకార సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతు సహకార సంఘం ఏర్పడి ఏడాది ముగిసినందున చేసిన పొదుపులు, ఆదాయ వ్యయాలను ప్రతి రైతు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటు వ్యవసాయంలో రైతులకు కావాల్సిన సహకారాన్ని సంఘం ద్వారా అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. అనంతరం ప్రస్తుత యాసంగి పంటలకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, వేసే పంటలపై చర్చించారు. రసాయనిక ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచుకుంటే భూమిలో సారం పెరిగి పంటల్లో మేలైన దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. కొంతమేరకు ఇబ్బందులు ఎదురైనా రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, ప్రధానకార్యదర్శి ఏనుగు భూపతిరెడ్డి, ఎనగందుల కృష్ణమూర్తి, మారు వెంకటరెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, తదితరులు గుడిపేట, నంనూరు, నర్సింగాపూర్, రాపల్లి, కర్ణమామిడి, టీకనపల్లి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేవి ప్రతాప్, పాల్గొన్న రైతులు



ముత్యంపేట సంతలో నీరు లేక ఖాళీగా ఉన్న నీటితొట్లు

సంతలో పశువులకు నీరు కరవు

ముత్యంపేట(దండేపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: దండేపల్లి మండలం ముత్యంపేట పశువుల సంతలో పశువులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. నీటి కోసం ఏర్పాటు చేసిన నీటితొట్లలో నీరు నింపకపోవడంతో రైతులు వాటికి నీరు పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వాటిలో నీరు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

మూఢనమ్మకాలపై అవగాహన

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని సాయికుంటలో సోమవారం స్థానిక మంచిర్యాల వృత్తివిద్యా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ మూఢనమ్మకాలు, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం వల్ల ఏర్పడే అనర్థాలను వివరించారు. దీంతో పాటు చెన్నూరు రోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిచ్చిమొక్కలను తొలగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీదేవి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

మంచిర్యాల

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: హాజీపూర్ మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, తెరాస నాయకులు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే దివాకర్‌రావు నివాసంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే దివాకర్‌రావు చేతులమీదుగా కేక్ కోసి పంచుకున్నారు. అనంతరం కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దివాకర్‌రావు మాట్లాడుతూ 2018లో నియోజకవర్గం అభివృద్ధి వేగంగా జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పేద ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు సక్రమంగా అంది ప్రజలు ఆనందోత్సాహాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు మందపల్లి శ్రీనివాస్, మండల తెరాస అధ్యక్షుడు దొమ్మటి సత్తయ్య, సర్పంచులు జాడి సత్యం, తెరాస నాయకులు బేర పోచయ్య, బేతు రవి, ధర్ని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి: నియోజకవర్గవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు వేడుకలు జరిగాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ నినాదాలు చేశారు. కేక్‌లు కోసి పంచుకున్నారు. విద్యార్థులు, యువకులు, మహిళలు వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. దండేపల్లి కస్తూర్బాగాంధీ విద్యాలయంలో బాలికలు కేక్ కోశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.


దండేపల్లిలో నృత్యం చేస్తున్న బాలికలు


దొనబండ పంచాయతీలో కేక్ కోస్తున్న సర్పంచి సత్యం, తదితరులు


మంచిర్యాలలో ఎమ్మెల్యే దివాకర్‌రావుకు మిఠాయి తినిపిస్తున్న తెరాస నాయకులు

దొనబండ (మంచిర్యాల గ్రామీణం): హాజీపూర్ మండలం దొనబండ, నర్సింగాపూర్, కర్ణమామిడి సీఎస్ఐ చర్చిలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా దొనబండ పంచాయతీలో సర్పంచి జాడి సత్యం ఆధ్వర్యంలో ఎంపీటీసీ సభ్యురాలు బేతు రమాదేవి, వార్డు సభ్యులు, తెరాస నాయకులతో కలిసి కేక్ కోసి సంబరాలు జరుపుకొన్నారు. నర్సింగాపూర్ లూకా చర్చి, కర్ణమామిడిలోని సీఎస్ఐ చర్చిల్లో వివిధ రాజకీయపార్టీల నాయకులు, క్రైస్తవుల సమక్షంలో చర్చి ఫాదర్‌లు శ్రీకాంత్, డేవిడ్‌లు కేక్ కోసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కర్ణమామిడి ఎంపీటీసీ సభ్యురాలు బొడ్డు శైలజ, దొనబండ వార్డుసభ్యులు భూమయ్య, లక్ష్మన్, బానేష్, సతీష్, తెరాస నాయకులు సంతోష్‌గౌడ్, ర్యాకల మల్లేష్, గోపాల్‌రెడ్డి, వెంకటస్వామి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొట్టె లచ్చయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు కొట్టె సత్తయ్య, భాజపా మండల అధ్యక్షుడు జునగరి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు..

ఏసీసీ(మంచిర్యాల): ముఖ్యమంతి పలకరింపుతో మంచిర్యాల జిల్లా యువకుడు పులకరించిపోయారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపేందుకు హైదరాబాద్‌కు వెళ్లిన ఛత్రపతి సాహూ మహరాజ్ సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆరె శ్రీనివాస్ ప్రగతిభవన్‌లో కేసీఆర్‌ను కలిశారు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.


ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఆరె శ్రీనివాస్

మంచిర్యాల పట్టణం: మంచిర్యాలలోని జిల్లా అధికారులకు సోమవారం టీఎన్‌జీవోస్ నాయకులు 2018 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాలనాధికారి ఆర్వీ కర్ణన్, జిల్లా సంయుక్త పాలనాధికారి సురేందర్‌రావు, ఇన్చార్జి డీఆర్వో ప్రియాంక, ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా పంచాయితీ అధికారి నరేందర్, ఎమ్మెల్యే దివాకర్‌రావులకు టీఎన్‌జీవోస్ నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ నాయకులు సురేష్‌బాబు, శ్రీహరి, శ్రీపతి బాబురావు, శ్రీనివాస్, సతీష్, సందీప్, నాగుల గోపాల్, ఎం. పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో ఎమ్మెల్యే దివాకర్‌రావుకు సోమవారం తెరాస పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి మిఠాయి తినిపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, తెరాస పార్టీ నాయకులు గొంగళ్ల శంకర్, పల్లె భూమేష్, పానగంటి శ్రీనివాస్, ఖాజా మీయా, అంజయ్య, ఎగ్గన ఆగరావు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలలో వివేక్ యువసేన నాయకులు ఆదివారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు సుదమల్ల హరికృష్ణ, వివేక్ యువసేన నాయకులు అంజత్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల్లో భక్తుల సందడి

దండేపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది. పెద్ద ఎత్తున భక్తులు దేవాలయాన్ని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈఏడాదిలో మంచి జరగాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా దేవాలయంలో భక్తులకు ప్రత్యేక అర్చన, టెంకాయ పూజలు నిర్వహించారు. స్థానిక శ్రీసీతారామాంజనేయ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎస్ఐ, ఏలీము చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


జేసీ సురేందర్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్‌జీవోస్ నాయకులు


మంచిర్యాలలో కేక్ కోసి మిఠాయిలు పంచుతున్న వివేక్ యువసేన నాయకులు


దండేపల్లిలోని శ్రీరామాంజనేయ ఆలయంలో భక్తుల పూజలు

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న జిల్లా అల్పసంఖ్యాక తరగతుల అభివృద్ధి అధికారి శ్యామలాదేవి మాట్లాడుతూ మహిళలకు చదువులు అవసరమని గుర్తించి నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన మహోన్నత మహిళ సావిత్రీబాయి పూలే అన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పుప్పాల సంతోష్, జయకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కౌసర్ ఫాతిమా, రాష్ట్ర కౌన్సిలర్ జలంపల్లి శ్రీనివాస్, నాయకులు నీలాదేవి, శ్రీమన్నారాయణ, చీపెల్లి బాపు, సమ్మయ్య, మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్ లింగం, పీఓడబ్ల్యూ నాయకులు మంగ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శ్యామలదేవి

ఘనంగా ధనుర్మాస వ్రతమహోత్సవాలు


తులసిపూజలో పాల్గొన్న మహిళలు


తులసీమాతకు హారతి ఇస్తున్న మహిళ

మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: ధనుర్మాస వ్రత మహోత్సవాలు, శ్రీవేంకటేశ్వర శరణాగతి దీక్షలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా కొనసాగుతున్నాయి. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్‌స్వామి మంగళాశాసనాలతో జెట్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో గత 18 రోజులుగా స్థానిక తితిదే కళ్యాణ మండపంలో వైభవంగా జరుగుతున్నాయి. ఉదయం సేవాకాలం, సామూహిక శ్రీవిష్ణుసహస్రపారాయణము, శ్రీమద్భగవద్రామానుజుల వైభవ ప్రవచన కార్యక్రమాలు నల్లాన్ చక్రవర్తుల విష్ణుప్రియ అధ్యక్షతన వైభవోపేతంగా జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం తులసిపూజ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

దండేపల్లి: సంఘ పటిష్టతతో పాటు సమాజ సేవలో సభ్యులు భాగస్వాములు కావాలని మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల సత్యనారాయణ, జాబు సుగుణాకర్ కోరారు. దండేపల్లిలో సోమవారం మున్నూరు కాపు 2018 సంఘ కాలసూచీని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐక్యంగా ఉంటూ రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి సాధించేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల, యువజన, మెపా నాయకులు చిట్ల శ్రీనివాస్, గుర్రం సత్తయ్య, బొలిశెట్టి రాజయ్య, లింగారెడ్డి, జాబు కాంతారావు, కొండు సత్తయ్య, ముత్యాల శంకరయ్య, మొరుపుటాల సత్తయ్య, మల్లేశ్, గుర్రం గంగన్న, అప్పాల మనోహర్, బొలిశెట్టి రమేశ్, లక్ష్మీనారాయణ, పిట్టల అశోక్, చీపురుశెట్టి శ్రీనివాస్, సత్తన్న పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ కాలసూచీ ఆవిష్కరణ

మంచిర్యాలవిద్యావిభాగం, న్యూస్‌టుడే: తెలంగాణ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) 2018 సంవత్సర కాలసూచీని సోమవారం ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆవిష్కరించారు. సోమవారం ఎమ్మెల్యే నివాసం వద్ద టీయూటీఎఫ్ నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివాకర్‌రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు నిబంధనలు అమలు, సీపీఎస్ విధానం రద్దుకు తనవంతుగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి ప్రేంరావు, ప్రధాన కార్యదర్శి బన్న రవిందర్, రాష్ట్ర కార్యదర్శులు దామోదర్‌రావు, లక్ష్మారాం, మల్లేశం, జిల్లా కార్యదర్శులు పత్తి సత్తయ్య, చిన్నయ్య, మురళిమోహన్, సత్యనారాయణ రావు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.


కాలసూచికలను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

పాలనాధికారికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాలలోని క్యాంప్ కార్యాలయంలో పాలనాధికారి ఆర్వీ కర్ణన్‌కు సోమవారం జిల్లా అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త పాలనాధికారి సురేందర్‌రావు, పౌర సంబంధాల శాఖ జిల్లా అధికారి సంపత్‌కుమార్ తదితర అధికారులు పాలనాధికారికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగుల సంఘం రూపొందించిన 2018 నూతన సంవత్సర డైరీని పాలనాధికారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీఆర్వో ప్రియాంక, జేసీ సురేందర్‌రావు, ఆర్డీఓ శ్రీనివాస్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్‌రావు దేశ్‌పాండే, వడ్లకొండ ప్రభాకర్, వీరయ్య, కుమారస్వామి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఏసీసీ(మంచిర్యాల): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనాథాశ్రమం(ఆనందనిలయం)లో సోమవారం జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్ కుటుంబసభ్యులు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని విద్యార్థులు, వృద్ధులతో కలసి కేక్ కట్ చేశారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు, అనాథలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ సభ్యులు మధుసూదన్‌రెడ్డి, చందూరి మహేందర్, గోనె భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి సన్నిధిలో పాలనాధికారి కుటుంబం

మంచిర్యాల సాంస్కృతికం: నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని పాలనాధికారి దంపతులు స్వామివారి సన్నిధికి ఆదివారం రాత్రి హాజరయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీవిశ్వనాథ ఆలయంలో జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్, ప్రత్యేక ఉప పాలనాధికారి ప్రియాంక చక్కా దంపతులు కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలోని వేంకటేశ్వరస్వామి, శివుడు, వాసవికన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అంతకుముందు ధర్మకర్తమండలి ఛైర్మన్ సిరిపురం శ్రీనివాస్, పాలక సభ్యులు, ఆలయ నిర్వాహణాధికారి ఫణతుల వేణుగోపాల్ పాలనాధికారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



రెవెన్యూ అధికారులు రూపొందించిన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న పాలనాధికారి ఆర్వీ కర్ణన్ తదితరులు



ఆశ్రమ నిర్వాహకులు, అనాథ విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న పాలనాధికారి కర్ణన్

కడెం నుంచి దండేపల్లి చివరి వరకు నీరందించాలి

★ రైతు సేవాసంఘం డిమాండ్

దండేపల్లి, న్యూస్‌టుడే: యాసంగికి కడెం జలాశయం నుంచి దండేపల్లి మండలం చివరి వరకు నీరందించి రైతులను ఆదుకోవాలని రైతు సేవా సంఘం అధ్యక్షుడు గుర్రం సత్తయ్య కోరారు. సోమవారం దండేపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడెం ఎత్తిపోతల వల్ల దండేపల్లి మండలంలోని కేవలం 30వ డిస్ట్రిబ్యూటరీ కాలువ పరిధిలోని ఆయకట్టుకు మాత్రమే నీరందుతుందని ఎగువ ఆయకట్టుకు నీరు అందదని అన్నారు. 28వ కాలువ వరకు కడెం ద్వారా నీరందించాలని అన్నారు. ఈఖరీఫ్‌లో దోమపోటు వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని యాసంగికి నీరందించి ఆదుకోవాలన్నారు. ఇటీవల మృతి చెందిన రైతు సంఘ నాయకుడు పెరుమాండ్ల రామాగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ నాయకులు దుంపల రాజన్న, బొలిశెట్టి గంగన్న, లింగారెడ్డి, గుర్రం గంగన్న, ముత్యాల శంకరయ్య, అల్వాల సత్యం తదితరులు పాల్గొన్నారు.



రామాగౌడ్‌కు నివాళులు అర్పిస్తున్న రైతు సంఘ సభ్యులు

టీజీపెటా కాలసూచీ ఆవిష్కరణ

మంచిర్యాల క్రీడావిభాగం, న్యూస్‌టుడే: తెలంగాణ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర (టేబుల్)కాలసూచీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమవారం పుర అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర, జిల్లా నోడల్ అధికారి రాజేశంగౌడ్ చేతులమీదుగా విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కె.రాంమ్మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు బండి రవి, ఉపాధ్యక్షుడు విఠల్, జిల్లా అధ్యక్షుడు సిరంగి గోపాల్, ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సుదర్శన్, కోశాధికారి రాజమల్లు, సాంబమూర్తి, సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కాలసూచీని ఆవిష్కరిస్తున్న పుర అధ్యక్షురాలు మామిడిశెట్టి వసుంధర, జిల్లా నోడల్ అధికారి రాజేశంగౌడ్ తదితరులు

నేడు మంచిర్యాలలో ప్రైవేట్ ఆసుపత్రుల బంద్

మంచిర్యాల పట్టణం: ఇండియన్ మెడికల్ కౌన్సిల్ స్థానంలో ఇండియన్ మెడికల్ కమీషన్ ఏర్పాటుకు నిరసన మంచిర్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రైవేట్ ఆసుపత్రుల బంద్ నిర్వహిస్తున్నట్టు ఐఎంఏ అధ్యక్షుడు సుఖబోగి వెంకటేశ్వర్లు, కార్యదర్శి మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్‌కు వినతి పత్రం ఇవ్వనున్నట్టు వారు తెలిపారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆసుపత్రులను మూసి వేస్తున్నట్టు వారు పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి సహకరించాలని కోరారు. స్థానిక గీతాభవన్ హోటల్ నుంచి ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యే నిరసన ర్యాలీలో ఐఎంఏ వైద్యులు, వైద్య సిబ్బంది అందరూ హాజరు కావాలని వారు కోరారు.

నేడు ఉత్తరద్వార దర్శనం

మంచిర్యాల సాంస్కృతికం, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీవిశ్వనాథ ఆలయంలో మంగళవారం శివ ముక్కోటి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సంఘనభట్ల నరహరిశర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వనాథుడు భక్తులకు ఉత్తరద్వార దర్శనమివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 6 నుంచి 12 గంటల వరకు ఈ దర్శనం ఉంటుందని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఆదివాసీలకు నేరుగా రుణాలు అందజేయాలి

● ముగిసిన రాయిసెంటర్ల వార్షికోత్సవాలు

ఉట్నూరు, న్యూస్‌టుడే: ఉట్నూరులోని పీఎమ్మార్సీలో ఏర్పాటుచేసిన గోండ్వానా పంచాయితీ రాయిసెంటర్ల వార్షికోత్సవాలు సోమవారం ముగిశాయి. జిల్లా సార్‌మేడి మెస్రం దుర్గు అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవాలకు ఆదిమ గిరిజన సంక్షేమ, సలహా కమిటీ ఛైర్మన్ కనక లక్కేరావుతోపాటు తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సోయం బాపురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీలకు బ్యాంకులతో సంబంధం లేకుండా నేరుగా రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఎవరు రెచ్చగొట్టినా ఆదివాసీ యువత రెచ్చిపోకుండా తమ హక్కుల సాధన కోసం శాంతియుతంగా ఉద్యమాలు చేయాలన్నారు. వార్షికోత్సవం ముగింపు సందర్భంగా పలు తీర్మాణాలను చేశారు. వాణిజ్య పంటలను తగ్గించి ఆహార పంటలను పండించాలని, ఆదివాసీ గూడాలల్లో ధాన్యం గిడ్డంగులను ఏర్పాటు చేయాలని, అన్యాక్రాంతమైన ఆదివాసీల భూములను గుర్తించి జిల్లా రాయిసెంటర్ల దృష్టికి తీసుకొస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని, ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాయిసెంటర్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులను గుర్తించి అందజేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో ఏపీఓ జనరల్ కుమ్ర నాగోరావు, ఎస్డీసీ రాయిసిడం చిత్రు, డీడీ పోచం, ఏటీడీఓ ఆత్రం భాస్కర్, గొడం చందన్, రాయిసెంటర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తొడసం దేవ్‌రావు, నాయకులు ఆత్రం భుజంగ్‌రావు, హిరాకుమ్ర జాకు, ఖమ్ము, గెడం గోపిచంద్, కోసు, సిడం మధుకర్, అర్క వసంత్, కుర్సెంగ సూర్యబాన్ తదితరులు పాల్గొన్నారు.

కిక్కు రూ. 6 కోట్లు..

● రికార్డుస్థాయి మద్యం విక్రయాలు

● డిసెంబరులో 20 శాతం పెరిగిన అమ్మకాలు



మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: డిసెంబర్ చివరి నాలుగు రోజుల్లో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. 2016 డిసెంబరుతో పోల్చితే 2017 డిసెంబరులో విక్రయాలు 20 శాతం పెరిగాయి. గత సంవత్సరం నాలుగు రోజుల్లో ఎన్నడు లేనంతగా విక్రయాలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జిల్లాలో 69 మద్యం దుకాణాలు, 06 బార్లు ఉన్నాయి. హాజీపూర్ మండలం గుడిపేట మద్యం డిపో నుంచి రోజువారీగా సుమారు రూ.2 కోట్ల విలువైన మద్యం.. దుకాణాలకు తరలుతాయి. డిసెంబర్ 30, 31 రెండు రోజుల్లో రూ. 6.3 కోట్ల విక్రయాలు జరగడం విశేషం. 2016 డిసెంబరులో రూ.48 కోట్లు, 2017 డిసెంబరులో రూ.61 కోట్ల విక్రయాలు జరిగాయి. ముఖ్యంగా నాటుసారా అరికట్టడంలో అధికారులు సఫలీకృతులవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఛీప్ లిక్కర్ అమ్మకాలు జరిగి రాష్ట్రంలోనే జిల్లా ప్రతి నెల ప్రథమ, ద్వితీయస్థానాల్లో నిలుస్తోంది.

దర్జాగా కబ్జా..



ప్రభుత్వ స్థలంలో ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన ఇళ్లు



ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టిన ప్రహారీ

(మొదటిపేజీ తరువాయి) అవసరాల నిమిత్తం సేకరించిన భూమి సైతం కబ్జాకు గురైంది. నిషేధిత భూములను రిజిస్ట్రేషన్లు చేస్తూనే ఉన్నారు. ఒక్కోసారి ఒక్కోపట్టా భూమి సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేయిస్తున్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారు.



ఇది ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే శిక్షార్హులు అంటూ రెవెన్యూ శాఖ ద్వారా ఏర్పాటుచేసిన బోర్డు

● పట్టణానికి ఆనుకుని ఉన్న సర్వే నెం.324లో 117.04 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. అందులో ఎనిమిది మందికి 34.15 ఎకరాలను అసైన్డ్ చేయగా.. ఆ భూముల్లో క్రయవిక్రయాలు చేశారు. ఖాళీగా ఉన్న మరో 22.29 ఎకరాలను అధికార పార్టీకి చెందిన ఓ భూవ్యాపారి బినామీ పేర్లతో కొనుగోలు చేసి తిరిగి అమ్మేశారు. దీనిపై ఏడాది కిందటే స్థానికులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఆక్రమణకు గురైనట్లు నిర్ధారించినా. . ఆ భూమిని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లిన అధికారులను కొందరు నేతలు అడ్డుకోవడంతో ఇప్పుడు ఆ భూమంతా కబ్జాదారుల చేతుల్లోనే ఉంది.

● పాత మంచిర్యాల శివారు ప్రాంతంలో స.నెం. 269లో 12.20 ఎకరాలు, స.నెం.270లో 5.13 ఎకరాలను ఐటీఐ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమి ఆక్రమణకు గురైంది. పట్టణం విస్తరించడంతో అక్కడ ఎకరం రూ.5 కోట్లకు పైగా ధర పలుకుతోంది. తప్పుడు పత్రాలను సృష్టించి క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. 3.12 ఎకరాలు ఆక్రమణకు గురైనట్లు రెవెన్యూ అధికారులు లెక్క తేల్చారే తప్ప.. నిర్మాణాలు జరుపుతున్నా ఆపలేకపోతున్నారు.

● ఆర్టీసీ బస్టాండ్ వెనుక భాగంలో గల జాఫర్‌నగర్‌లో సర్వే నెం.422లో 13.07 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇప్పటికే మూడెకరాల వరకు ఆక్రమించారు. ఆంధ్రకాలనీలో సర్వే నెం.315లో 8.10 ఎకరాల భూమిని ఓ భూవ్యాపారి బినామీ పేర్లతో కొనుగోలు చేసి క్రయవిక్రయాలు చేశారు. రాజీవ్‌నగర్‌లో సర్వే నెం.345లో 310 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇందులో 40 ఎకరాలను కబ్జా చేశారు. క్వారీ రోడ్డులోని సర్వే నెం.140లో ఐదు ఎకరాలు, సర్వే నం.145లో 1.10 ఎకరాలు, సర్వే నం.284లో ఒక ఎకరం, సర్వే నెం.279లో 1.18 ఎకరాలు, సర్వే నం.327లో నాలుగు ఎకరాల ప్రభుత్వ భూములుండగా.. వీటిలో సగానికి పైగా ఆక్రమించి వాటిని అమ్మేశారు.

చర్యలు తీసుకుంటాం..

ఆర్వీ కర్ణన్, పాలనాధికారి, మంచిర్యాల

కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ భూముల ఆక్రమిత దారులకు నోటీసులిచ్చాం. నేనొచ్చాక ఎక్కువగా భూ కబ్జాలపైనే దృష్టిసారించాను. ఇదే పనిగా దీన్ని ముందేసుకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడానికి కొంత ఇబ్బందిగా ఉంటుంది. రెవెన్యూ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తా.



నిర్మించిన ఇంటిముందు ప్రభుత్వ భూమి దిమ్మె

మలుపుల వివాదం..

ఇష్టారాజ్యంగా నిర్మాణం



మంచిర్యాలలో చేపట్టిన రహదారి విస్తరణ పనులు

(మొదటిపేజీ తరువాయి) తీవ్ర జాప్యం చేస్తున్నారు. మరో పక్క యు-టర్న్‌ల వివాదంపై పాలనాధికారి ఆర్వీ కర్ణన్ అధికారులతో కమిటీ వేసినా సమస్య పరిష్కారం కాలేదు. ఒక్క యు-టర్న్ నిర్మించాల్సిన డివైడర్‌కు ఇప్పుడు మరో రెండు జత అయ్యాయి. ఫలితంగా రహదారి విస్తరణ పనులు ముందుకు సాగడంలేదు. బెల్లంపల్లి చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి విస్తరణ పనులు రోడ్లు భవనాల శాఖ అధికారులు (ఆర్ అండ్ బి) చేపట్టారు. గతంలో 60 అడుగుల వెడల్పుతో ఉన్న రహదారిని రూ.2.40 కోట్ల నిధులతో 80 అడుగుల వెడల్పుతో 570 మీటర్ల పొడవు నిర్మిస్తున్నారు. మధ్యలో 3.5 అడుగుల ఎత్తుతో విభాగినులు నిర్మిస్తున్నారు.

● మంచిర్యాల ప్రయాణ ప్రాంగణానికి ముందు రెండు యు-టర్న్‌లు పెట్టాలని ఆర్టీసీ అధికారులు డిమాండ్ చేశారు. అక్కడ ఒక్కటే నిర్మించాలని ఆర్ అండ్ బీ అధికారులు నిర్ణయించారు. ఆర్టీసీ అధికారుల అభ్యంతరంపై పాలనాధికారి ఆర్వీ కర్ణన్ నలుగురు అధికారులు డీసీపీ, ఆర్టీఓ, ఆర్ అండ్ ఈఈ, ట్రాఫిక్ సీఐలు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని రెండు నెలల కింద ఆదేశించారు. సాధారణంగా గీతాభవన్ హోటల్ పక్కన విభాగిని మూసి వేస్తే గోదావరిఖని, లక్షెటిపేట, బెల్లంపల్లి ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు డిపోకు ఎడమ పక్క నుంచి లోపలికి వెళ్లే అవకాశం ఉంది. శ్రీలక్ష్మి హోటల్ ఎదురుగా గల బస్టాండ్‌కు కుడి పక్క యు-టర్న్ ఇస్తే లోపలి బస్సులు బయటకు వచ్చి వివిధ ప్రాంతాలకు వెళ్లడానికి సులభంగా ఉంటుంది. యు-టర్న్‌ల వివాదాన్ని కమిటీ సభ్యులు ఎటు తేల్చకపోవడంతో గుత్తేదారు బస్టాండ్ ముందు రెండు, పోలీస్‌స్టేషన్ ముందు ఒకటి యు-టర్న్ నిర్మిస్తున్నారు.

● యు-టర్న్‌ల వివాదంతో ప్రధాన రహదారిపై విభాగినుల నిర్మాణం పనుల్లో జాప్యం జరుగుతుంటే, ఆ రహదారి విస్తరణ పనుల్లోనూ గుత్తేదారు మరింత ఆలస్యం చేస్తున్నారు. విస్తరణ కోసం రహదారి ఇరుపక్కల మట్టితవ్వి వదిలివేయడంతో ఆ ప్రాంతంలో ఉన్న వ్యాపారుల దుకాణాలు, వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి ప్రయాణ ప్రాంగణానికి ఎడమపక్క ఉన్న విభాగిని మూసి వేయించి, రహదారి విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



మంచిర్యాల ఆర్టీసీ బస్టాండ్‌కు ముందు రెండు యు-టర్న్‌లు పెట్టడంతో ట్రాఫిక్ సమస్య మరింత పెరిగింది. నిబంధనల ప్రకారం 570 మీటర్ల పొడవు నిర్మించి డివైడర్‌కు మధ్యలో ఒకటే యు-టర్న్ పెట్టాలని ఉంది. ఇక్కడి అధికారులు, రాజకీయ నాయకుల ఒత్తిళ్లలో మూడు యు-టర్న్‌లు పెట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు బస్టాండ్‌లోకి నేరుగా ఎడమ పక్కన నుంచి బస్టాండ్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. అక్కడ యు-టర్న్ అవసరం లేకున్నా పెట్టడంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది.

'వేతన సవరణకు కమిటీ వేయాలి'

నిర్మల్ పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉద్యోగులకు ఏప్రిల్- 2018 నుంచి రావాల్సిన వేతన సవరణ కోసం కమిటీని వేయాలని, నూతన వేతనాలను ప్రకటించాలని విద్యుత్తు ఉద్యోగుల సంఘం (1104) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రేగుంట రాజేశ్వర్ ప్రకటనలో కోరారు. వర్క్‌మెన్, నాన్ వర్క్‌మెన్‌లకు ఒకేరకమైన వేతనం అమలుచేయాలని కోరారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్తు సరఫరాను జనవరి 1 నుంచి ప్రారంభించడం హర్షణీయమన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు ప్రకటిస్తున్నామన్నారు. నిరంతర విద్యుత్తు సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా విద్యుత్తు ఉద్యోగులంతా పూర్తి సహకారంతో పని చేస్తామని చెప్పారు.

అటకెక్కిన ఆశయం!

(మొదటిపేజీ తరువాయి) పత్రాలను ఆయాశాఖలకు సమర్పించినా వారి నుంచి మాత్రం స్పందన కొరవడింది. మరోవైపు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి రెవెన్యూ శాఖాధికారులను కలిసి కేటాయించాలని విన్నవించినా కేటాయించలేదు. ఫలితంగా పెట్రోల్ బంకులు ఏర్పాటు నత్తనడకన సాగడంతో గిరిజన యువతకు ఉపాధి అందని ద్రాక్షలా మారింది.

సమస్యలివే..

● ఆదిలాబాద్ ఉట్నూరులో పెట్రోల్ బంకు ఏర్పాటుకు జీసీసీ అధికారులు నిర్ణయించారు. దీని కోసం ఐటీడీఏ సమీపంలో ఉన్న ఎకరం భూమిని రెండేళ్ల క్రితం గుర్తించారు. ఆ భూమిని తమకు కేటాయించాలని వారు రెవెన్యూ అధికారులను కోరారు. పరిశీలించి పత్రం అందజేయాలని ఐటీడీఏ పీఓ సైతం ఆదేశించారు. కానీ ఇప్పటికీ స్థలం కేటాయించలేదు. దీంతో ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా మారింది.

● కుమురం భీం జిల్లాలోని తిర్యాణి మండలంలో ఏర్పాటు చేయాలని భావించిన పెట్రోల్ బంకుకు రెవెన్యూ, అగ్నిమాపక, విద్యుత్తు, ఆర్‌అండ్‌బీ శాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు అందినప్పటికీ పోలీసుశాఖ నుంచి అందలేదు.

● మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం తాళ్లపేటలో ఏర్పాటు చేయదల్చిన పెట్రోల్‌బంకుకు స్థలం ఉన్నా ఆయా ప్రభుత్వశాఖల నుంచి నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు అందలేదు.

● నిర్మల్ జిల్లాలో పెట్రోల్‌బంకు ఏర్పాటుకు అవసరమైన స్థలం అందుబాటులో ఉంది. పోలీసు, అగ్నిమాపక, విద్యుత్తు, ఆర్‌అండ్‌బీశాఖల నుంచి అనుమతి కూడా లభించింది. కానీ రెవెన్యూశాఖ నుంచి ధ్రువీకరణ పత్రం అందకపోవడంతో ఏర్పాటుకాలేదు.

ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్లాం..

ప్రతాప్‌రెడ్డి, జీసీసీ డీఎం

జీసీసీ ద్వారా పెట్రోల్ బంకుల ఏర్పాటు చేయడంతో గిరిజన ప్రాంతాలలోని వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందుబాటులోకి రానుంది. నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి లభిస్తుంది. బంకుల ఏర్పాటుకు అవసరమైన ఆయాశాఖల నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు, స్థలాల కేటాయింపులో జరుగుతున్న జాప్యం గురించి ఐటీడీఏ పీఓ దృష్టికి తీసుకెళ్లాం. ఆయాశాఖల నుంచి రాగానే ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.

వచ్చే నెలలో కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభం

నేరడిగొండ: వచ్చే నెలలో కుప్టి ప్రాజెక్టు పనులు ప్రారంభమవుతాయని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. సోమవారం ఆయన నేరడిగొండ మండలంలో పర్యటించారు. కుప్టి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు కొయ్యాడి గంగయ్య నూతన సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన తేనేటివిందు కార్యక్రమానికి హాజరయ్యారు. ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యతాభావం పెరుగుతుందన్నారు. గ్రామంలో హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను పరిశీలించారు. కుప్టి ప్రయాణ ప్రాంగణంలో శుద్ధ జలసౌకర్యాన్ని ఏర్పాటు చేసిన గంగయ్యను అభినందించారు. సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని సూచించారు. అనంతరం వడూర్ గ్రామంలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి నష్టపోయిన నాలుగు కుటుంబాలను పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రూ.3200, బియ్యం, వస్తుసామగ్రిని ఎమ్మెల్యే అందజేశారు. ప్రభుత్వ పరంగా ఆ కుటుంబాలను ఆదుకుంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు దావుల భోజన్న, తహసీల్దార్ కూనల గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు ఆత్రం లక్ష్మణ్, మండల రైతు సమన్వయ సమితి సమన్వయకర్త గడ్డం భీంరెడ్డి, కుమారి పీఏసీఎస్ ఛైర్మన్ శివారెడ్డి, సర్పంచులు మందుల రమేష్, ఆడె పర్శురాం, వడూర్ ఎంపీటీసీ సభ్యుడు ఉప్పు పోశెట్టి, నాయకులు, కుంట కిరణ్‌కుమార్‌రెడ్డి, తిత్రె నారాయణ్‌సింగ్, రాథోడ్ సజన్, సరసాని మహేందర్‌రెడ్డి, జూల లింగన్న, మద్దెల నారాయణ, గాదె రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వేలమందికి హామీ.. ఏడాదంతా ఉపాధి

- 165 రకాల పనులతో ఆర్థిక వృద్ధి
- గ్రామాల్లో మార్పునకు అవకాశం
- ఈ సంవత్సరం కొత్త పుంతలు



మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే

గ్రామాల్లో నెలకొన్న కరవు, పనులలేమి వల్ల నిరుపేదలు బతుకుపోరాటం సాగించారు. సరైన వర్షాలు లేకపోవడం, కూలీలకు పనుల కల్పనలో ఇబ్బందులు ఏర్పడడంతో అనేక మంది పొట్టకూటి కోసం అవస్థలు పడ్డారు. పట్టణీకరణ నేపథ్యంలో ఉపాధి కోసం గ్రామాల నుంచి వలసలు పెరిగిన పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ ఉపాధిహామీ పథకం పేదల కుటుంబాలకు ఆసరాగా నిలిచింది.

ఈ సంవత్సరం ఏకంగా 165 రకాల పనులు కల్పించి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడంతో పాటు రైతుల జీవితాల్లో వెలుగులు నింపనుంది. మరోవైపు కనీసం వంద పనిదినాల ఉపాధిని కల్పించి నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోనుంది. ఈ సంవత్సరం అమలు కానున్న ముఖ్యమైన ఉపాధి పనులు, వీటిని సద్వినియోగం చేసుకోవడానికి ఉన్న అవకాశాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.



హాజీపూర్ మండలం దొనబండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్మిస్తున్న వంటగది ఇది. 250 మంది విద్యార్థులు ఉండే ఈ పాఠశాలలో ఇప్పటి వరకు వంటగది లేదు. దీంతో ఉపాధి హామీ పథకం కింద నిర్మించాలని దరఖాస్తు చేసుకున్నారు. వెంటనే పరిశీలించిన అధికారులు రూ.2 లక్షలు మంజూరుచేశారు. పనులు ప్రారంభించి పునాది స్థాయి వరకు పనులు పూర్తిచేశారు. మిగతా నిర్మాణ పనులు పూర్తిచేయాల్సి ఉంది. గది నిర్మిస్తే ఆ పాఠశాలలో మధ్యాహ్నభోజనం వంట కష్టాలు గట్టెక్కుతాయి.



హాజీపూర్ మండలం దొనబండకు దాసరి పాపారావు అనే రైతు నాడెపు కంపోస్టు తయారీ యూనిట్‌ను నిర్మించుకున్నారు. రూ.11,200 నిధుల ఖర్చుతో ఉపాధి కూలీలతో ఈ నిర్మాణం చేశారు. ఇందులో పశువుల పేడ వేసి సేంద్రీయ ఎరువు తయారుచేస్తున్నారు.

ఉపాధి హామీ జాబ్‌కార్డులు, చేసే పనుల వివరాలివే...

- పంచాయతీలు 209
- నమోదైన జాబ్‌కార్డులు 1,22,835
- నమోదైన కూలీలు 2,52,905
- పని చేసే జాబ్‌కార్డులు 69,205
- పనిచేసే కూలీలు 1,18,935
- కల్పించిన పనిదినాలు .... 33 లక్షలు
- చేపట్టిన పనులు 58,147
- కొనసాగుతున్న పనులు 35,613
- బడ్జెట్ అంచనా విలువ .... రూ.64 కోట్లు (సుమారుగా)

చెక్‌డ్యాంల నిర్మాణాలు..



ఎగువ నుంచి దిగువ ప్రాంతాలకు వృథాగా వెళ్లే వర్షపు నీటికి అడ్డుకట్ట వేసి ఆపేలా నిర్మాణం చేస్తారు. తద్వారా ఆ నీటిని నిల్వ చేసి రైతుల పంటలకు సాగునీరు అందిస్తారు.

జిల్లాలో మంజూరైనవి	పూర్తిచేసినవి	ఖర్చుచేసిన నిధులు
: 70	: 70	: రూ.67.22 లక్షలు


చెరువుల నిర్మాణం...



చెరువులు లేని గ్రామాల్లో స్థలం గుర్తించి చిన్నపాటి చెరువులను నిర్మాణం చేసేలా చర్యలు చేపడుతారు. చెరువు నిర్మాణం పనులు ఉపాధి కూలీలే చేయాల్సి ఉంటుంది. దీనికోసం రూ.20 లక్షల మేరకు ఉపాధిహామీ ద్వారా నిధులను ఖర్చుచేసే అవకాశం ఉంది.




సేంద్రీయ వ్యవసాయాన్ని పెంచేందుకు వీలుగా ఉండే నాడెపు కంపోస్టు గుంతలను నిర్మాణం చేస్తారు. సేంద్రీయ ఎరువులతో రైతులు చక్కని దిగుబడులు సాధించొచ్చు.



- జిల్లాలో మంజూరైన కంపోస్టు గుంతలు : 4844
- పూర్తయినవి : 72
- పనులు కొనసాగుతున్నవి : 1043
- ప్రారంభం కానివి : 3730

నీటి నిల్వ గుంతలు...




- మంజూరైన గుంతలు : 3968
- పనులు కొనసాగుతున్నవి : 1152
- పనులు పూర్తయినవి : 752
- ఖర్చుచేసిన నిధులు : రూ.92 (లక్షలు)

రైతుల పంట పొలాలు, ప్రభుత్వ భూములు, అటవీప్రాంతంలో వర్షం ద్వారా కురిసిన నీటిని ఒడిసి పట్టేందుకు నీటి నిల్వగుంతలను నిర్మాణం చేస్తారు. ఈ గుంతల్లో నిలిచిన నీటితో భూగర్భజలాలు పెరిగి సాగునీటికి ఇబ్బంది ఉండదు

ఇంకుడు గుంతలు..



భూగర్భజలాలు పెంపొందించేందుకు ఇంటింటికి ఇంకుడుగుంతల నిర్మాణాలు చేసుకోవచ్చు. వర్షం ద్వారా కురిసిన నీటితో పాటు వృథా నీటిని సంరక్షించి భూగర్భజలాలు పెరిగేలా చూసేందుకు ఉపాధి హామీ కూలీల ద్వారా ఇంకుడుగుంతలు నిర్మాణం చేస్తారు. దీనికయ్యే ఖర్చులను ఉపాధిహామీ నిధులతో కూలీలకు చెల్లిస్తారు.



- మంజూరైనవి : 1043
- పూర్తయినవి : 254
- ప్రారంభంకానివి : 789
- నిధులు : 68.96 (రూ.లక్షలు)


నీటితొట్టిల నిర్మాణాలు...



- మంజూరైనవి : 56
- పారంభం కానివి : 52
- పూర్తయినవి : 04
- నిధులు : 51.62

గ్రామాల్లో పశువులు, గొర్రెలు, మేకల తాగునీటి అవసరాలు తీర్చేందుకు నీటితొట్టిల నిర్మాణం చేపట్టనున్నారు. పశువులకు సమృద్ధిగా శుద్ధమైన తాగునీరందించడం నీటితొట్టిల ప్రత్యేకత. దీనికోసం రూ.21,743 చెల్లిస్తారు. ఉపాధి పథకం కూలీలతోనే నిర్మాణం చేస్తారు.

సీసీ రహదారి



- మంజూరైన సీసీ రహదారులు : 530
- పనులు కొంతమేరకు పూర్తయినవి : 421
- పనులు కొనసాగుతున్నవి : 509
- ప్రారంభం కాని రహదారులు : 21
- నిధులు (రూ.లక్షల్లో) : 1254.97

గ్రామాల్లోని మట్టి రహదారులను సీసీ రహదారులుగా మార్చేందుకు పనులు చేస్తున్నారు.

మొక్కల పెంపకం




ఉపాధి పథకం ద్వారా టేకు మొక్కల పెంపకం (బండ్‌ప్లాంటేషన్) పనులు చేస్తున్నారు.



- మంజూరైనవి : 3600 మందికి
- కొనసాగుతున్నవి : 3099
- నిధులు:రూ.1544.22 లక్షలు



అన్ని మండలాల్లో శ్మశానవాటికలను నిర్మాణం చేసేందుకు అనుమతులు మంజూరుచేశారు.




- మంజూరైన శ్మశానవాటికలు : 58
- పనులు నడుస్తున్నవి : 27
- ప్రారంభం కానివి : 31
- నిధులు : రూ.8.75 లక్షలు

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించేందుకు వంట గదుల నిర్మాణాలు చేపట్టారు.

ఖర్చుచేసిన నిధులు (రూ.లక్షల్లో) : 32



- మంజూరైన వంటగదులు : 353
- కొనసాగుతున్న పనులు : 121
- ప్రారంభం కానివి : 232



పాఠశాలలోని మరుగుదొడ్లు :
- మంజూరైనవి : 113
- పనులు నడుస్తున్నవి : 07
- ప్రారంభం కానివి : 106
- ఖర్చు చేసిన నిధులు : రూ. 2 లక్షలు


పశువుల పాకలు :
- మంజూరైనవి : 86
- పూర్తయినవి : 08
- నిధుల ఖర్చు : రూ.28,500

అంగన్‌వాడీ కేంద్రాలు:

మహిళా, శిశు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అంగన్‌వాడీ భవనాలు లేని గ్రామాల్లో నూతన పక్కా భవనాలను నిర్మాణం చేసేందుకు ఉపాధి ద్వారా పనులు చేపట్టారు.



- మంజూరైన భవనాలు : 54
- పనులు నడుస్తున్నవి : 02
- ప్రారంభం కానివి : 52



కోళ్ల ఫారాలు
- మంజూరైనవి : 12
- పూర్తయినవి : 01
- ప్రారంభం కానివి : 11
- ఖర్చయిన నిధులు : 20వేలు


మేకల కొట్టాలు
- మంజూరైనవి : 61
- పూర్తయినవి : 04
- ప్రారంభంకానివి : 57
- ఖర్చయిన నిధులు : 35 వేలు

ఇలా ముందుకెళ్లాలి..

ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి పనులు చేసుకోవాలంటే ముందుగా ఆ గ్రామ క్షేత్రసహాయకుడి సహకారంతో ఉపాధి హామీ ఏపీఓ లేదా మండలపరిషత్తు అభివృద్ధి అధికారిని సంప్రదించి పనుల కోసం దరఖాస్తులు చేసుకోవాలి. సంబంధిత అధికారులు ఆ పనులను, అక్కడి అర్హతలను పరిశీలించి ప్రతిపాదనలు తయారుచేసి అనుమతుల కోసం ఉన్నతాధికారులకు పంపిస్తారు. కేవలం 15 రోజుల్లోనే పనులను మంజూరుచేస్తారు. అనుమతులు మంజూరైన వెంటనే అదే గ్రామానికి చెందిన కూలీలతోనే పనులు ప్రారంభిస్తారు. పూర్తి చేసిన పక్షం రోజుల్లోగా కూలీలకు డబ్బులు చెల్లిస్తారు.

పంచాయతీ భవనాలు

పంచాయతీలను బలోపేతం చేసే దిశగా పక్కా భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఉపాధి పథకం ద్వారా పనులు చేసేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా భవనాల నిర్మాణాలు జోరుగా ప్రారంభమయ్యాయి.



- మంజూరైన భవనాలు : 37
- పనులు నడుస్తున్నవి : 26
- పూర్తయినవి : 05
- ప్రారంభంకానివి : 06
- నిధులు : రూ.112.70 లక్షలు

పనుల సమాచారం.. యాప్‌తో సాకారం



ఉపాధి హామీ పనుల వివరాలు తెలుసుకోవడానికి ప్రభుత్వం మొబైల్ యాప్‌ను రూపొందించింది. దీని పేరు 'జన్ మన్‌రేగా'. దీన్ని ప్లేస్టోర్ నుంచి ఇన్‌స్టాల్ చేసుకోవచ్చు. ఈ యాప్‌లో ఉపాధిహామీకి చెందిన ఆస్తులు, కూలీలు, పనులు తదితర అన్ని వివరాలు పొందుపర్చారు.



హత్యలు ఆగాలి.. అబలకు అండగా నిలవాలి

- ఆగని నేరాలు
- నిత్యం రహదారి ప్రమాదాలు
- పోలీసులు.. ప్రజలతో సత్సంబంధాలు పెంచుకోవాలి


కొత్త జిల్లాల పునర్విభజన తర్వాత ఏర్పడిన రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల సంఖ్య పెరుగుతోంది. ప్రధాన కేసుల నమోదులో తేడా లేకున్నా ఆస్తి తగాదాలు, కక్షలు, మహిళలపై వేధింపుల కేసులు దినదినం పెరుగుతూనే ఉన్నాయి. దొంగతనాలు తగ్గినా, కేసుల ఛేదనలో అధికారులు పూర్తిస్థాయిలో విజయవంతం కాలేకపోతున్నారు. ఉమ్మడిజిల్లాలో నేరాల చరిత కలిగిన మంచిర్యాల గతేడాది నేరాల నమోదులోనూ మొదటి స్థానంలోనే నిలిచింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది నేరాల సంఖ్య తగ్గుముఖం పట్టి అందరూ సంతోషంగా ఉండడానికి అటు ప్రజలు, ఇటు పోలీసులు చేపట్టాల్సిన చర్యలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..



మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే

గతేడాది (2017) వివిధ కారణాల వల్ల నేరాలకు పాల్పడినవారిపై 2,506 కేసులు నమోదయ్యాయి. సింగరేణి కార్మిక ప్రాంతమైన జిల్లాలో హత్యలు, రోడ్డుప్రమాదాలు, దొంగతనాలు, మహిళలపై వేధింపులు, భూ వివాదాలపై నమోదవుతున్న కేసులే అధికం. షీ, టాస్క్‌ఫోర్స్ బృందాల ద్వారా పలు అక్రమాలకు అడ్డుకట్ట వేస్తున్నారు. నేరాలకు తగినట్లుగా సిబ్బంది లేమి తీవ్ర సమస్యగా చేరింది. జిల్లాలో మహిళ నేరాలను అదుపులోకి తీసుకురావడంతో పాటు రోడ్డుప్రమాదాల నివారణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. పలు పోలీస్‌స్టేషన్లలో పోస్టింగ్‌ల కోసం పోటీ పడుతున్న అధికారులు ఆయా ప్రాంతాలలో నేరాలపాటు అక్రమాలను అదుపు చేయడంలో శ్రద్ధ చూపటం లేదు.

ప్రమాదాలకు పాడాలి చరమగీతం..



ఇందారం వద్ద లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

రహదారి ప్రమాదాల తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. మంచిర్యాల నుంచి బెల్లంపల్లి మార్గం, లక్సెట్టిపేట, ఇందారం, రామకృష్ణాపూర్ ప్రాంతాల్లో రోడ్డుప్రమాదాల సంఖ్య విపరీతంగా పెరుగుతూ వస్తోంది. ప్రమాదాల నివారణకు పోలీసులు గతేడాది డ్రంక్ అండ్ డ్రైవ్ ద్వారా 2,476 కేసులు నమోదు చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి.

- జరిగిన ప్రమాదాలు 321
- మృత్యువాత పడినవారు 125
- గాయపడ్డవారు 296

క్షణికావేశాలు, కక్ష సాధింపులు



క్షణికావేశాలు, కక్షసాధింపులకు కోల్‌బెల్ట్ ప్రాంతం పేరు పడిపోయింది. పలు హత్యల ఘటనలు జిల్లాలో సంచలనం కలిగించాయి. మంచిర్యాల పట్టణంలో ఆస్తి తగాదాల విషయంలో పినతల్లితో పాటు తమ్ముడిని హత్య చేసిన సంఘటన, పాతకక్షలతో లక్సెట్టిపేటలో చంద్రమౌళి అనే యువకుడిని అదే ప్రాంతానికి చెందిన ముగ్గురు అతి కిరాతకంగా తల్వార్‌తో హత్య చేశారు. మంచిర్యాలలో వివాహేతర సంబంధం అనుమానంతో భార్యను చంపిన కేసులో భర్త అనిల్ కటకటాలపాలయ్యాడు.



లక్సెట్టిపేటలో హత్యకు గురైన చంద్రమౌళి



మంచిర్యాలలోని అశోక్‌రోడ్‌లో చింటును హత్య కేసులో నిందితుల అరెస్ట్ చూపుతున్న పోలీసులు

జరిగిన దొంగతనాలు	525
అపహరణకు గురైన సొత్తు	రూ. 1,59,68,151
స్వాధీనం చేసుకున్న మొత్తం	రూ. 63,50,403



మంచిర్యాలలో దొంగతనం కేసును దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ఆగని దొంగతనాలు..

జిల్లాలో అత్యంత సమస్యగా మారిన దొంగతనాలను నివారించడంలో పోలీసులు విఫలమయ్యారు. పట్టపగలు, రాత్రి అని తేడా లేకుండా దొంగలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తమ చేతులకు పనిచెప్పి లక్షల విలువైన సొత్తును అపహరించుకుపోతున్నారు. నిఘా కెమెరాలు, బందోబస్తు, రాత్రి గస్తీలు మరింత పెంచి దొంగతనాలను నివారించితే ప్రజల్లో పోలీసులపై పూర్తిస్థాయిలో నమ్మకం కలిగే వీలు ఉంది.

మహిళలపై వేధింపులు



ఆత్మహత్యకు పాల్పడిన విద్యుల్లత మృతదేహం

జిల్లాలో అత్యంత విషాదకరమైన సంఘటనలు తరచూ మహిళలపై జరుగుతున్న వేధింపులే. గతంలో పోలిస్తే కేసుల నమోదుల సంఖ్య తగ్గినా ఇటీవల చోటుచేసుకున్న సంఘటనలు తీవ్ర విషాదాన్ని నింపాయి. ముఖ్యంగా ప్రేమ వివాహం చేసుకోవటం కొద్దికాలం తర్వాత ఆర్థిక సంబంధిత సమస్యలు తలెత్తి భార్యాభర్తల మధ్య తీవ్ర విభేదాలతో పోలీసులను ఆశ్రయించడం షరామాములుగా మారింది. షీ బృందాలతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.



వరకట్నపు హత్యలు	4
వరకట్నపు చావులు	7
ఆత్మహత్యలు	9
వరకట్నపు వేధింపు కేసులు	251
అత్యాచారాలు	32
అపహరణలు	11
మహిళలకు సంబంధించిన ఇతర కేసులు	152

అక్రమాలకు అడ్డుకట్ట

అక్రమాలను నిరోధించడానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్, క్రైం బ్రాంచ్ బృందాల పనితీరు మెరుగుపడింది. ముఖ్యంగా నిషేధిత గుట్కా, కల్తీ నిత్యవసర వస్తువులు, నాటుసారా, గంజాయి వంటి అమ్మకాలను అరికట్టడంలో పోలీసులు సఫలీకృతులయ్యారు. పట్టణంతో పాటు మండల కేంద్రాల్లో నిర్బంధ తనిఖీలు, నిత్యం వాహనాల తనిఖీల ద్వారా అనుమతి లేని 771 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



గుట్కా నిల్వలను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

జిల్లాలో 2017లో నమోదైన ముఖ్యమైన కేసుల వివరాలు

హత్యలు	18
మోసపూరితం	209
హత్యాయత్నం	38
డ్రంక్ అండ్ డ్రైవ్	2425
బహిరంగ దూమపానం	2476

సిబ్బంది లేమే ప్రధాన సమస్య..

- రామగుండం కమిషనరేట్ పరిధిలో కీలకమైన మంచిర్యాల పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో గతేడాది 634 కేసులు నమోదయ్యాయి. ఒక స్టేషన్‌లో ఈ స్థాయిలో కేసులు నమోదవడం ఉమ్మడిజిల్లాలోనే మొదటిసారి.
- మంచిర్యాల పట్టణంలో రెండో పోలీస్‌స్టేషన్‌తో పాటు ట్రాఫిక్‌కు ప్రత్యేకంగా స్టేషన్ ఏర్పాటు చేయాలి. రింగ్‌రోడ్డు సౌకర్యం లేకపోవడంతో భారీ వాహనాలు పట్టణంలోని రహదారుల వెంబడే వెళ్తుండటంతో ప్రమాదాల పరంపర కొనసాగుతోంది. రోడ్డు విస్తరణ, వాహనాల తరలింపు మళ్లిస్తే ప్రమాదాలను నివారించవచ్చు.
- పట్టణంలో ఎస్‌హెచ్‌ఓతో పాటు ఇద్దరు ఎస్సైలు, నలుగురు ఏఎస్సైలు, ఆరుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 24 మంది కానిస్టేబుళ్లు ఉన్నప్పటికి కోర్టు, గన్‌మెన్లు, రైటర్లు ఇతరాత్ర పనుల కోసం సిబ్బందిని కేటాయించడంతో కేసుల పరిశోధనకు ఆటంకం ఎదురవుతోంది.
- దక్షిణ మధ్య రైల్వేమార్గం ఉండటంతో పాటు శివారు ప్రాంతాలు వేగంగా విస్తరిస్తున్నందున పోలీసుల సంఖ్య పెంచాలి.

నేరాల అదుపునకు కృషి



- డీసీపీ వేణుగోపాల్‌రావు

నేరాలను అదుపు చేస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి నిరంతరం కృషి చేస్తున్నాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉన్నాం. సాంకేతిక పరంగా నేరాలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన నైపుణ్యంతో ముందుకు వెళుతున్నాం. ప్రజలతో సత్సంబంధాలు మరింత మెరుగుపరుచుకుంటాం. పోలీసులకు ప్రజలు మరింత సహకరిస్తే నేరాలను తగ్గించేందుకు మార్గం సులువుగా ఉంటుంది.

సేవా కేంద్రం.. ఆదాయ మార్గం

- నిరుద్యోగ యువతకు అవకాశం
- బ్యాంకుల్లో ఖతాదారులకూ తప్పిన బారులు

చెన్నూరు, న్యూస్‌టుడే

ప్రభుత్వ సంక్షేమ పథకాలను బ్యాంకుతో అనుసంధానించడంతో ప్రతి ఒక్కరికీ ఖాతా తప్పనిసరిగా మారింది. పథకాల అమలులో పారదర్శకత కోసం ప్రతి పైసా నేరుగా లబ్ధిదారులకే అందేలా ఏర్పాటు చేశారు. చెల్లింపు ఏదైనా ఆన్‌లైన్ విధానంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకే చేరుతోంది. ఫలితంగా బ్యాంకు సేవలు ప్రతి ఒక్కరికీ అనివార్యమయ్యాయి. ఈ పరిస్థితుల్లో ఖతాదారులకు చేయూతనందించడానికి బ్యాంకులు ఏర్పాటు చేసిన సేవా కేంద్రాలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈ కేంద్రాలు అందిస్తున్న సేవలపై న్యూస్‌టుడే కథనం..

బ్యాంకు సేవలు ప్రజల వద్దకే వచ్చాయి. అంతర్జాల సేవలతో ఎక్కడికక్కడే ఖాతాదారులకు అవసరమైన లావాదేవీలు చక్కబెడుతున్నారు. ఈ సేవ కేంద్రాల్లో శూన్య నగదు(జీరో బ్యాలెన్స్)తో కొత్తగా ఖాతాలు తెరచుకోవడం, ఆధార్ అనుసంధానంతో బయోమెట్రిక్ విధానం ద్వారా నగదు ఉపసంహరణకు అవకాశం ఉంది. ఒక్కో ఖాతాదారుడు ఒక రోజులో రూ.10 వేల వరకు ఉపసంహరించుకోవడానికి, రూ.20 వేల పరిమితి వరకు జమ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఫలితంగా బ్యాంకులపై పని భారం తగ్గింది.

వివిధ బ్యాంకులు ఏర్పాటు చేసిన కేంద్రాలు

బ్యాంకులు	సేవా కేంద్రాలు
ఎస్‌బీఐ	32
ఆంధ్రాబ్యాంకు	28
తెలంగాణ గ్రామీణ బ్యాంకు	16

సేవా భావం.. ఉపాధి మార్గం

బ్యాంకు సేవా కేంద్రాల వల్ల పలువురికి ఉపాధి దొరుకుతోంది. కంప్యూటర్, ల్యాప్‌టాప్, అంతర్జాలం, బయోమెట్రిక్ పరికరం వంటి పెట్టుబడితో సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారికి ఈ ఉపాధి అవకాశాలు కలిసి వచ్చాయి. ఖాతాదారులకు సేవలందిస్తూ ప్రతిఫలం పొందుతున్నారు. సేవల ద్వారా వీరికి సేవా రుసుములు లభిస్తున్నాయి.



బ్యాంకు సేవా కేంద్రాలపై అవగాహన లేకపోవడంతో ఖాతాదారులు తమ నగదు లావాదేవీలను నిర్వహించుకునేందుకు ఇలా బ్యాంకుల ముందు బారులు తీరుతున్నారు. చెన్నూరు ఎస్‌బీఐ ముందు ప్రతి రోజూ ఈ పరిస్థితి ఉంటుంది.



చెన్నూరులోని తహసీల్దారు కార్యాలయం ఎదురుగా భారతీయ స్టేట్ బ్యాంకు వారు ఖాతాదారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సేవా కేంద్రమిది. ఉదయం 8 రాత్రి 8 గంటల వరకు ఈ కేంద్రంలో ఖాతాదారులు నగదు లావాదేవీలు చేసుకోవచ్చు. బ్యాంకుల సెలవు దినాల్లో సైతం ఇక్కడ నగదు ఉపసంహరణ, జమ తదితర బ్యాంకు సేవలు పొందవచ్చు.



శ్యామల అనే మహిళ చెన్నూరులో ఎస్‌బీఐ ఖాతాదారుల సేవా కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అదనపు ఆదాయం కోసం ఇందులోనే జిరాక్సు యంత్రాన్ని ఏర్పాటు చేసుకొన్నారు. ఈ కేంద్రం ద్వారా బ్యాంకు ఖాతాదారులంతా ఎలాంటి ఇబ్బందులు లేకుండా వివిధ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారు.

బారులు తీరే ఇబ్బందులు తప్పాయి



పోచన్న, ఖాతాదారు, చెన్నూరు

బ్యాంకుల్లో లావాదేవీల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. దీంతో వ్యయ, ప్రయాసలు తప్పేవి కావు. ఇప్పుడు ప్రతినిధుల ద్వారా బ్యాంకు సేవలు గ్రామాల్లోనే అందించడం వల్ల ఆ ఇబ్బందులు తీరాయి. అనుకూలమైన సమయంలో బ్యాంకు సెలవు దినాల్లో కూడా సంబంధం లేకుండా బ్యాంకింగ్ సేవలు పొందగలుగుతున్నాం.

భద్రతతో కూడిన లావాదేవీలు



రవికిరణ్‌రెడ్డి, ఎస్‌బీఐ సేవా కేంద్ర నిర్వాహకుడు

ఖాతాదారుల సేవా కేంద్రం ద్వారా బయోమెట్రిక్ విధానంలో లావాదేవీలు అత్యంత భద్రతతో కూడినవి. ఆధార్‌తో అనుసంధానమైన వారికి ఈ సేవలు లభిస్తాయి. బ్యాంకు సెలవు దినాల్లో ఇతర సందర్భాల్లోనూ మెరుగైన సేవలందించడానికి ఓవర్‌డ్రాఫ్టు సౌకర్యం కల్పించాలి. స్థిరత్వంతో కూడిన ఆదాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి.

గూడెం ఎత్తిపోతల వద్ద గోదావరి



రాయపట్నం వంతెన వద్ద నిండు కుండలా నది

అందాలకు నెలవు.. సిరుల కల్పతరువు

జీవనది గోదావరి ప్రకృతి అందాలకు నెలవుగా ఈ ప్రాంత వాసుల పాలిట సిరులు కురిపించే కల్పతరువు మారింది. జలాశయం రూపంలో గోదారమ్మను ఒడిసి పట్టడంతో ఎల్లంపల్లి నుంచి ధర్మపురి వరకు మూడు కాలాలు నిండుకుండలా ఉంటూ అటు రైతులు, ఇటు కుల వృత్తులకు అండగా నిలుస్తోంది. వర్షాభావ పరిస్థితుల్లో సాగునీరు అందే అవకాశాలు లేక రబీలో వరి సాగు నామమాత్రంగా ఉన్నా లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లోని 20 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తూ వరప్రదాయినిగా మారింది. -న్యూస్‌టుడే, లక్సెట్టిపేట



కనీస వేతనాలు అమలు చేయాలి

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఉపరితల బొగ్గు గనిలో మట్టి వెలికితీత పనులు చేపట్టే డాట్ కంపెనీ యాజమాన్యం కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయడంలేదని ధర్నా చేపట్టారు. సోమవారం కంపెనీ క్యాంపు కార్యాలయం ఎదుట సీఐటీయూ అనుబంధ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాయకులు, కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి సంకె రవి మాట్లాడారు. 2019 జనవరి 19 నుంచి పెరిగిన వేతనాలు అమలు చేయలేదని, బకాయిలను ఇప్పటి వరకు కార్మికులకు చెల్లించలేదని అన్నారు. గంటల పనివిధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు, డిమాండ్ల కోసం అడిగే కార్మికులపై కంపెనీ యాజమాన్యం పనిభారం మోపుతూ బెదిరింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. తెరాస ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కార్మికులకు జరుగుతున్న దోపిడీని అడ్డుకోవడంలో విఫలమయ్యారని అన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించేందుకు చొరవచూపాల్సిన సింగరేణి యాజమాన్యం పట్టించుకోవడంలేదని, కంపెనీలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందించేందుకు వెళ్లిన సీఐటీయూ నాయకులు, కార్యకర్తలను కంపెనీ యాజమాన్యం సెక్యూరిటీ గార్డులతో అడ్డుకుంది. దీంతో యూనియన్ శ్రేణులు, కార్మికులతో కలిసి ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి రామగిరి రామస్వామి, ఏరియా ఉపాధ్యక్షుడు జి.బాలాజీ, గైని సుధాకర్, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


డాట్ కంపెనీ ఎదుట ధర్నాకు దిగిన సీఐటీయూ శ్రేణులు

భూగర్భ బొగ్గుగనుల్లో పెరిగిన ఉత్పత్తి

గోదావరిఖని: రామగుండం ప్రాంతలోని ఆర్జీ-1 భూగర్భ బొగ్గుగనుల్లో గతంలో కంటే ఐదు శాతం ఉత్పత్తి పెరిగిందని జీఎం విజయ్‌పాల్‌రెడ్డి వెల్లడించారు. భూగర్భ బొగ్గుగనుల్లో ఉత్పత్తి పెరగడం శుభసూచకమన్నారు. ఉపరితల గనిలో 10 శాతం ఉత్పత్తి పెంచుకున్నామన్నారు. గతంలో కంటే ఉత్పత్తి పుంజుకుందని, రానున్న కాలంలో కూడా ఇదే విధంగా సహకారం అందించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్థానిక జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. డిసెంబరు నెలలో 100 శాతం బొగ్గు ఉత్పత్తి చేశామని, బొగ్గు రవాణాలో 29 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. 20 శాతం ఉత్పాదకత పెరిగిందని, రానున్న కాలంలో ఇదే విధంగా బొగ్గు ఉత్పత్తి పెంచుకుని సంస్థను లాభాల బాటలో నడిపించాలన్నారు.

నేడు మీట్ యువర్ జీఎం

గోదావరిఖని: కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మంగళవారం సాయంత్రం ఆర్జీ-1 జీఎం విజయ్‌పాల్‌రెడ్డి సమక్షంలో మీట్ యువర్ కార్యక్రమం నిర్వహించనున్నామని పర్సనల్ డీజీఎం హన్మంతరావు తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు నేరుగా జీఎంను కలిసి సమస్యలను విన్నవించుకునే అవకాశం ఉందని, కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మూడు గనుల్లో వందశాతం బొగ్గు ఉత్పత్తి

● మందమర్రి ఏరియా జీఎం ఎం.రాఘవులు

మందమర్రి, న్యూస్‌టుడే: మందమర్రి ఏరియాలోని మూడు గనులు నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం వంద శాతం సాధించినట్లు ఏరియా జీఎం ఎం.రాఘవులు అన్నారు. సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఏరియా భూగర్భగనులు, ఉపరితల గనుల్లో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. ఏరియాలోని కె.కె-1 గనిలో నిర్ధేశిత డిసెంబరు బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 17,000 టన్నులకు గాను 111శాతంతో 18,786 టన్నులను సాధించిందన్నారు. సంవత్సర లక్ష్యంలో సైతం 113 శాతంతో ముందుకు సాగుతుందన్నారు. కె.కె-5 గనిలో 20,400 టన్నులకు గాను 103 శాతంతో 20,934 టన్నులను సాధించినట్లు తెలిపారు. ఆర్కే-1ఏ గనిలో 17,000 టన్నులకు గాను 14,945 టన్నులు(88శాతం) బొగ్గు ఉత్పత్తి జరిగినట్లు పేర్కొన్నారు. కాసిపేట గనిలో 35,800 టన్నులకు గాను 18,959 టన్నుల(53శాతం) బొగ్గు ఉత్పత్తి అయ్యిందన్నారు. కొత్తగా అందుబాటులోకి రానున్న కాసిపేట-2 గనికి సైతం ఉత్పత్తి లక్ష్యాన్ని కేటాయించిన ఇంకా ఉత్పత్తి మొదలు కాలేదని పేర్కొన్నారు. తొలిసారిగా కళ్యాణిఖని ఉపరితల బొగ్గు గనిలో నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 శాతం సాధించడం శుభాపరిణామమని తెలిపారు. గనిలో 1,27,000 టన్నులకు గాను 1,27,001 టన్నులు(100 శాతం), ఆర్కేపీ ఓసీపీలో 2,40,000 టన్నులకు గాను 1,18,918 టన్నులు(50శాతం) బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు స్పష్టంచేశారు. వందశాతం బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన కె.కె-1, కె.కె-5, కెకెఓసీపీ కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు. ఏరియాలో డిసెంబరులో నిర్ధేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 4,98,100 టన్నులకు గాను నెలాఖరునాటికి 3,26,446 టన్నులు(66శాతం) వచ్చిందన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరం డిసెంబరు నాటికి బొగ్గు వృద్ధి రేటు నాలుగు శాతం అధికంగా ఉందని దీంతో సింగరేణిలో మందమర్రి ఏరియా మూడో స్థానంలో నిలువడం అభినందనీయమన్నారు. 3.54 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసినట్లు చెప్పారు. గత యేడాది కన్నా 14శాతం వృద్ధి రేటు పెరిగిందని తెలిపారు.


బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడిస్తున్న జీఎం ఎం.రాఘవులు, అధికారులు

ఫిబ్రవరిలో కె.కె-6 ప్రజాభిప్రాయ సేకరణ

మందమర్రి ఏరియాలో త్వరలో అందుబాటులోకి రానున్న కాసిపేట-2 గని భూసేకరణ చివరిదశకు చేరుకుందని ఏరియా జీఎం రాఘవులు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న కె.కె-6 గనికి సంబంధించి ఫిబ్రవరిలో పర్యావరణ అనుమతి, ప్రజాభిప్రాయసేకరణ చేపట్టనున్నట్లు చెప్పారు. అన్ని సహకరిస్తే 2018-19లో గనిలో టన్నెల్ పనులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. గని పరిసరాల ప్రాంతాల ప్రజల కోసం మెగా మెడికల్ క్యాంపు కొద్ది రోజుల్లో నిర్వహించనున్నామని, శ్రావణపల్లి గనికి సంబంధించి సింగరేణి బోర్డు అప్రూవల్ రావాల్సి ఉందన్నారు. సమావేశంలో ఏరియా ఏస్వోటుజీఎం కె.వెంకటేశ్వర్లు, కె.కె-ఓసీపీ పీవో వి.రాంమూర్తి, ఏజీఎం(ఈఎం) రాంచంద్రామూర్తి, డీజీఎం పర్సనల్ పి.గోవిందరాజు, రాజశేఖర్(సివిల్), సుబ్రమణ్యం(వర్క్‌షాపు), సురేష్(ఫైనాన్స్), డీజీఎం నాగేశ్వర్‌రావు, ఎస్ఈ రాజన్న(ఐఈడీ), పర్యావరణాధికారి డి.సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలసూచీ ఆవిష్కరణ

మందమర్రి: నూతన సంవత్సరంలోనూ రక్షణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకతలో లక్ష్యాన్ని సాధించాలని మందమర్రి ఏరియా జీఎం ఎం.రాఘవులు తెలిపారు. స్థానిక జీఎం కార్యాలయంలో సోమవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అధికారులతో కలిసి ఆయన 2018 కాలసూచీ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ... లక్ష్యాన్ని సాధించి సంస్థను లాభాల బాటలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో ఏరియా ఏస్వోటుజీఎం కె.వెంకటేశ్వర్లు, కె.కె-ఓసీపీ పీవో వి.రాంమూర్తి, ఏజీఎం(ఈఎం) రాంచంద్రామూర్తి, డీజీఎం పర్సనల్ పి.గోవిందరాజు, రాజశేఖర్(సివిల్), సుబ్రమణ్యం(వర్క్‌షాపు), ఎస్ఈ రాజన్న(ఐఈడీ), పర్యావరణాధికారి డి.సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్తుకు సహకారం

● విద్యుత్తు కేంద్రాలకు సరిపడా బొగ్గు రవాణా
● రోజువారీ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి
● ఉద్యోగులకు సింగరేణి సీఎండీ శ్రీధర్ లేఖ

గోదావరిఖని, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు సరఫరాకు సోమవారం నుంచి నిర్ణయించడంతో విద్యుత్తు కేంద్రాలకు సరిపడా బొగ్గును రవాణా చేయాల్సిన అవసరం ఉందని సింగరేణి ఛైర్మన్ ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉద్యోగులకు ఆయన లేఖ రాశారు. సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే విద్యుదుత్పత్తి కేంద్రాలకు సరిపడా బొగ్గును అందించగలుగుతామన్నారు. దాని కోసం కార్మికులు, అధికారులు కష్టపడి పనిచేసి, రాష్ట్ర అభివృద్ధిలో తమవంతు బాధ్యత పోషించాలని సూచించారు. రానున్న మూడు నెలల్లో రోజుకు 2.33 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.14 లక్షల టన్నులను రవాణా చేయాలని పేర్కొన్నారు. డిసెంబరు నాటికి గడిచిన తొమ్మిది నెలల్లో బొగ్గు ఉత్పత్తితో పాటు రవాణా మెరుగుపడిందన్నారు. మట్టి తొలగిపులో కూడా మెరుగైన ఫలితాలు సాధించిందని చెప్పారు. 2016, డిసెంబరు నాటికి 427 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిందని, ఈసారి 9 శాతం వృద్ధి సాధించి, 461 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేసిందని తెలిపారు. 2016, డిసెంబరు నాటికి 221.7 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్‌బర్డెన్ తొలగించామని, ఈసారి ఇదే నెలకు 28 శాతం వృద్ధి సాధించి, 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించామని వివరించారు. మొదటి తొమ్మిది నెలల్లో 419 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసిందని, డిసెంబరు 27న ఒక్క రోజే 2.12 లక్షల బొగ్గును ఉత్పత్తి చేసి రికార్డును సాధించిందని పేర్కొన్నారు. సంస్థ అభివృద్ధితో పాటు బొగ్గుపైనే ఆధారపడి ఉన్న విద్యుదుత్పత్తి కేంద్రాలకు సరిపడా బొగ్గును అందించి, కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.


సింగరేణి సీఎండీ శ్రీధర్

ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ లాభాల్లో ముందంజ

బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్

రెబ్బెన, న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తూ బెల్లంపల్లి ఏరియా గనులు రెండవ స్థానంలో నిలిచిందని బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్ అన్నారు. సోమవారం గోలేటిలోని జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 2017 ఏప్రిల్ నుంచి డిసెంబరు వరకు 50,10,000 టన్నులకు గాను 52,32,307(104) టన్నుల సాధించిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గత అక్టోబరు వరకు ఏరియా గనులు రూ.401 కోట్ల లాభాలను ఆర్జించాయన్నారు. డిసెంబరు నెలలో ఏరియా గనులు 90 శాతం ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. ఇందులో ఖైరిగూర ఓసీపీ 85 శాతం, బీపీఏ ఓసీపీ-2 89 శాతం, డోర్లి-1 ఓసీపీ 97 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించాయన్నారు. మరో మూడు నెలల గడువులో ఏరియా అధికారులు నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమిస్తాయన్నారు. త్వరలో గోలేటి క్రాసు రోడ్డు సమీపంలోని సీహెచ్‌పీని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం యార్డును కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కార్మిక కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డోర్లి-1 ఓసీపీ జీవిత కాలం మరో ఏడాది కాలం పొడగించేందుకు బోర్డుకు ప్రతిపాదనలు పంపించినట్లు చెప్పారు. గోలేటి ఓసీపీ రాబోవుతుందని, ఆ గనిలో 80 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలున్నట్లు తెలిపారు. ఏడాదికి 40 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. కాలనీల, నిర్వాసిత గ్రామాల్లో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. క్రీడలను ప్రోత్సహించేందుకు అందుబాటులోకి మైదానాన్ని తీసుకవచ్చామన్నారు. పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం సీఎస్ఆర్ కింద రూ.21 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ముందుగా జీఎం ఏరియాలోని కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు అధికారులకు, నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏరియా ఇన్‌ఛార్జి డీవైజీఎం(పర్సనల్) బి.సుదర్శనం, డీవైపీఎం రాజేశ్వర్, రామశాస్త్రి, ఐఈడీ అధికారి మోహన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బెల్లంపల్లి ఏరియా జీఎం కె.రవిశంకర్

సంస్థ అభివృద్ధిలో ఉద్యోగుల కృషి అభినందనీయం

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణి అభివృద్ధి సాధించాలంటే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరం ఉందని శ్రీరాంపూర్ జీఎం సుభాని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-న్యూటెక్ గనిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎస్ఎల్‌పీ ద్వారా పదోన్నతులు పొందిన ఉద్యోగులకు ఆయన పదోన్నతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ పదోన్నతి పొందిన కార్మికులు సంస్థ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. కంపెనీ ఆదాయానికి ఎలాంటి ప్రత్యామ్నాయాలు లేవని, కార్మికులే సంస్థకు బలమన్నారు. ఉద్యోగుల సమష్టి కృషితోనే సంస్థ అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం పీవీ సత్యనారాయణ, తెబొగకాసం నేతలు కె.సురేందర్ రెడ్డి, వీరభద్రయ్య, డి.నర్సయ్య, కరుణాకర్, రాజు, శంకరయ్య, గని అధికారులు భిక్షమయ్య, మాదవ్, ప్రవీణ్‌సింగ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ఆర్కే-న్యూటెక్ గనిపై కార్మికుడికి పదోన్నతి పత్రాలు అందజేస్తున్న జీఎం సుభాని

ఆర్కే-6 గనిలో..

ఏరియాలోని ఆర్కే-6 గనిలో సోమవారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఎస్ఎల్‌పీ ద్వారా పదోన్నతులు పొందిన కార్మికులకు సంబంధిత పత్రాలను గని ఎస్ఓఎం ఎన్.సత్యనారాయణ అందజేశారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు శ్రీనివాసరావు, సీహెచ్.శ్రీనివాస్, రాందాస్, రాంనర్సయ్య, తెబొగకాసం నాయకులు మేడారపు సత్తయ్య, పానుగంటి సత్తయ్య, రాజయ్య, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ట్రస్టు ఆధ్వర్యంలో బల్లలు మంజూరు

మందమర్రి పట్టణం: విశాఖట్రస్ట్ ఆధ్వర్యంలో మందమర్రి ప్రభుత్వ పాఠశాలకు 150 బల్లలు మంజూరు చేసినట్లు ట్రస్ట్ సభ్యుడు మద్దిశంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 50, ఫిల్టర్‌బెడ్ పాఠశాలకు 60, కేకే1 (అంగడిబజార్) పాఠశాలకు 20, వెంకటాపూర్ పాఠశాలకు 20 బల్లలు చొప్పున మంజూరు అయినట్లు తెలిపారు. బల్లలు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారుడు గడ్డం వివేక్, మాజీ మంత్రి గడ్డం వినోద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.


మాధవికి ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న జీఎం సుభాని

క్రీడల్లో రాణించి సంస్థకు పేరు తీసుకురావాలి

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగ క్రీడాకారులు క్రీడల్లో రాణించి సంస్థకు పేరు తీసుకురావాలని శ్రీరాంపూర్ జీఎం సుభాని తెలిపారు. డిసెంబర్ 29, 30 తేదీల్లో బెల్లంపల్లి ఏరియాలోని తిలక్ మైదానంలో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో వాకింగ్, 400 మీటర్ల రిలే రేస్‌లో శ్రీరాంపూర్‌కు చెందిన గరిగె మాధవి రెండు బంగారు పతకాలను సాధించింది. ఈ సందర్భంగా సోమవారం ఏరియా జీఎం కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాధవికి జీఎం సుభాని ప్రశంసాపత్రాన్ని అందజేసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన మాధవి ఫిబ్రవరిలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం నేత కె.సురేందర్‌రెడ్డి, ఏరియా అధికారులు సత్యనారాయణ, చిత్తరంజన్‌కుమార్, శ్రీనివాసరావు, ఫణి, కిరణ్, తుకారాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




ఉపరితల గనిపై కేకు కోస్తున్న ప్రాజెక్టు అధికారి కవీంద్ర, ఇతర అధికారులు


సంబరాలు జరుపుకొంటున్న జీఎం, అధికారులు, ఉద్యోగులు


రామకృష్ణాపూర్‌లోని ఆర్కే-1ఏ గనిపై ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతున్న సింగరేణి ఏజెంటు కుమారస్వామి

సంస్థ మనుగడతోనే ఉద్యోగులకు భవిష్యత్తు

● ప్రాజెక్టు అధికారి ఎస్.కవీంద్ర ● ఉపరితల గనిపై నూతన సంవత్సర సంబురాలు

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ లాభాలు గడించి మనుగడ సాగిస్తేనే భావి తరాలకు భవిష్యత్తు ఉంటుందని ఉపరితల గని ప్రాజెక్టు అధికారి ఎస్.కవీంద్ర అన్నారు. శ్రీరాంపూర్ ఉపరితల గని 12వ ఆవిర్భావ దినోత్సవం, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం గని ఆవరణలో ఆధ్వర్యంలో అధికారులు, కార్మికులు సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణికి ఉపరితల గనికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ ఉత్పత్తికి కృషి చేయాలని హితవు పలికారు. ఈ సందర్భంగా కేక్ కోసి ఉద్యోగులందరికి పంపిణీ చేశారు. ఉపరితల గనిలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులకు ఆయన నూనత సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో గని మేనేజర్ ఎండీ జాకీర్ హుస్సేన్, రక్షణాధికారి కె.వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రాజెక్టు ఇంజినీర్ సీహెచ్.రవిందర్, సీనియర్ పర్సనల్ అధికారి ఎస్‌వీ రాజేశ్వర్‌రావు, తెబొగకాసం నాయకులు మందమల్లారెడ్డి, డీకొండ అన్నయ్య, జి.మహిపాల్‌రెడ్డి, పిట్ కార్యదర్శి పెంట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్‌లో..

శ్రీరాంపూర్ ఏరియా స్టోర్స్, టింబర్ యార్డులో ఎస్ఈ (ఈ అండ్ ఎం) సోమశేఖర్‌రావు ఆధ్వర్యంలో అధికారులు, కార్మికులు నూతన సంవత్సర వేడుకలు సంఘాలకు అతీతంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంస్థ పురోభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేయాలని కోరారు. సంస్థ లాభాలు గడిస్తేనే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయగలుతుందని వివరించారు. మనుషుల ప్రాణాలకు హాని కలిగించే మద్యం, దూమపానాన్ని మానుకోవడానికి కొత్త సంవత్సరంలో నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఈ సోమశేఖర్‌రావు కేక్ కోసి తోటి, అధికారులకు, కార్మిక నేతలకు, కార్మికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఈ (ఈ అండ్ ఎం) నాగభూషణ్‌రావు, ఈఈ (ఈ అండ్ ఎం) సత్యనారాయణ, గుర్తింపు సంఘం తెబొగకాసం నేతలు రమణారావు, రాజు, బుస్స సదానందం, సంక్షేమ విభాగం ఇన్ఛార్జి సయ్యద్ షౌకత్ అలీ, కార్యాలయ సిబ్బంది ఉపేందర్‌రావు, నిరంజన్‌రెడ్డి, ఏఐటీయూసీ నాయకుడు బదావత్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి కార్మికవాడల్లో

మందమర్రి/రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి, రామకృష్ణాపూర్ సింగరేణి కార్మికవాడల్లో నూతన సంవత్సరం సంబరాలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం తెల్లవారుజామున వరకు యువతీయువకులు, కార్మికులు, వారి కుటుంబాలు కొత్త యేడాదికి స్వాగతం పలికారు. కాలనీల్లో, ప్రధాన కూడళ్లు, స్టేడియం, ఇళ్లలో కేకులు కోసి పంచుకున్నారు. డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ విందు వినోదాలతో వేడుకలు జరుపుకొన్నారు. సోమవారం కాలనీల్లో పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు.


ఆర్కేపీలో కేకు కోస్తున్న చిన్నారులు

జీఎం కార్యాలయం ఆవరణలో...

మందమర్రి పట్టణంలోని సింగరేణి జీఎం కార్యాలయంలో నూతన సంవత్సరం సంబరాలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఏరియా జీఎం ఎం.రాఘవులు కేకు కోసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులకు కేకు పంపిణీ చేశారు. అంతకు ముందు ఆయన ఏరియాలోని అన్ని బొగ్గు గనులు, విభాగాలకు వెళ్లి కార్మికులు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కె.కె ఓసీపీ పీవో వి.రాంమూర్తి, డీజీఎం పర్సనల్ పి.గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు. ఆర్కే-1ఏ గనిపై నిర్వహించిన వేడుకల్లో భాగంగా ఏజంటు కుమారస్వామి, సీనియర్ అండర్ మేనేజర్ జయంత్‌కుమార్, సంక్షేమాధికారి శ్రావణ్‌కుమార్‌లు కార్మికులు, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు మందమర్రిలోని సేవా సమితి కార్యాలయంలో సభ్యులు, మహిళలు, యువతులు కేకు కోసి సంబరాలు నిర్వహించారు.

ఐకే1ఏ గనిపై

జైపూర్: ఇందారం ఐకే1ఏ గని ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పీవో రాజేశ్వర్‌రెడ్డి, మేనేజర్ ఓదెలు కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, వారిని ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం సింగరేణి కాలసూచికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు అజయ్‌కుమార్, రమేష్, నజీర్, మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, తెబొగకాసం నాయకుడు విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక క్షేత్రంలో వేడుకలు

శ్రీరాంపూర్ గ్రామీణం: శ్రీరాంపూర్ ఏరియాలోని బొగ్గు గనులు, విభాగాలపై నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఏరియా జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జీఎం సుభాని కేక్ కోసి ఉద్యోగులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో సంస్థ అభివృద్ధికి కార్మికులు తోడ్పడాలన్నారు. ప్రస్తుత వార్షిక సంవత్సరంలో ఏరియాలోని భూగర్భ గనులు వంద శాతం ఉత్పత్తిని సాధించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం పీవీ సత్యనారాయణ, డీవైజీఎం(పీ) చిత్తరంజన్‌కుమార్, ఏజీఎం కేఆర్ ఫణి, గుర్తింపు సంఘం నేతలు కె.సురేందర్‌రెడ్డి, రాళ్లబండి రాజన్న, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ఏరియా గనులలో వేడుకలు

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా గనుల, విభాగాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోలేటి జీఎం కార్యాలయంలో బెల్లంపల్లి జీఎం కె.రవిశంకర్, డోర్లి-1 ఓసీపీలో ప్రాజెక్టు అధికారి కె.కొండయ్య, స్టోర్‌లో డీవైజీఎం గౌరిశంకర్, బీపీఏ ఓసీపీలో మేనేజర్ రమేష్ సోమవారం కేకు కోసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో సంస్థను అభివృద్ధి బాటలో నడిపించేందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియాలోని కార్మిక క్షేత్రమైన గోలేటిలో నూతన సంవత్సర వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. రెబ్బెన మండలంలో శుక్రవారం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మిక వాడల్లో మహిళలు, సింగరేణి గ్రంథాలయంలో స్నేహ కల్చరల్ సంస్థ ఆధ్వర్యంలో కేకు కోసి సంబరాలు జరుపుకొన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ సంబరాల్లో పాల్గొని నృత్యాలు చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఏ వాడ చూసిన కోలాహలంగా కనబడింది.


రెబ్బెన నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా కార్మిక కుటుంబాలు


గోలేటి సింగరేణి గ్రంథాలయంలో కేకు కోస్తున్న చిన్నారులు


ఓసీపీలో కేకు కోస్తున్న ప్రాజెక్టు అధికారి కె.కొండయ్య


మందమర్రిలోని సింగరేణి సేవా కార్యాలయంలో కేకు కోస్తున్న యువతులు, మహిళలు


సింగరేణి కాల సూచీ విడుదల చేస్తున్న గని అధికారులు


శ్రీరాంపూర్ జీఎం కార్యాలయంలో కేక్ కోస్తున్న జీఎం సుభాని


కార్మికుడిని సన్మానిస్తున్న కైరిగూర ఓసీపీ ప్రాజెక్టు అధికారి మోహన్‌రెడ్డి

పొదుపుతో విశ్రాంత జీవితం ఆనందమయం

రెబ్బెన, న్యూస్‌టుడే: పదవీ విరమణ పొందిన ఉద్యోగులు పొదుపును అలవర్చుకుంటేనే విశ్రాంత జీవితం ఆనందమయమని కైరిగూర ఓసీపీ ప్రాజెక్టు అధికారి మోహన్‌రెడ్డి అన్నారు. ఓసీపీలో పని చేసి పదవీ విరమణ పొందిన నలుగురు ఉద్యోగులను సోమవారం గని ఆవరణలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో అధికారులు సన్మానించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ఇన్నాళ్లు సింగరేణి సంస్థ అభివృద్ధికి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. అర్హులైన కార్మికులకు ఎస్ఎల్‌పీ, ఎస్ఎల్ఐ ఉత్తర్వులను అందజేశారు. ముందుగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కేకు కోసారు. ఈ కార్యక్రమంలో కైరిగూర ఓసీపీ మేనేజర్ శ్రీరమేష్, ఆక్టింగ్ ప్రాజెక్టు ఇంజనీర్ బి.శ్రీనివాస్, తెబొగకాసం ఫిట్ కార్యదర్శి బి.భాస్కరచారి, సూపర్‌వైజర్లు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

TENTH Social Studies

Globalisation

2 Marks Questions

Q: Why do Government try to attract more foreign investment?

A: More foreign investment helps in increasing the economic activities. This helps in employment generation. So the Government try to attract more foreign investment.

Q: Where do MNC's setup offices and factories for production? Give reason.

A: MNC's establish offices and factories for production near the markets or places where skilled and unskilled labours are available or where factors of production is available.

Q: What are the various ways in which countries can be linked?

A: The various ways in which countries can be linked are

★ The movement of goods, services, investment and technology.

★ The movement of people between countries in search of better income, better jobs, better education.

Q: The impact of globalisation has not been Uniform. Explain the statement.

A: ★ It is benifitted to rich persons in the urban areas.

★ Some large Indian companies emerged as MNCs.

★ Thousands of small producers closed their units and met losses.

★ Many employees lost their employment and workers saw their rights erode.

Q: Why do developed countries want developing countries to liberalise their trade and investment? What do you think should the developing countries in return?

A: ★ Developed countries want developing countries to liberalise their foreign trade and foreign investment.

★ So that MNC's owned by these developed countries can expand into developing countries.

★ Developed countries with huge wealth, which is greater than the budgets of many developing countries can influence the world trade balance.

Q: Appreciate the role of WTO in promoting Globalisation.

A: W.T.O. is playing a crucial role in promoting globalisation. It promotes global business and international trade. It is the process of rapid integration of the countries. It provides a global platform to the countries for smoother solution for their problems and to establish greater free trade agreements on goods, services and technology.

Q: MNCs provide better quality products. Do you agree?

A: MNCs setup offices and factories for production in regions where they can get cheap labour and other resources.

★ The production process is divided into small parts and spread out across the globe.

★ This is done so that the cost of production is low and the MNC's can earn greater Profits giving quality products.

Q: What is the difference between foreign trade and foreign investment?

A: Foreign trade: It is any kind of trade (exports & imports) with other countries of the world.

Foreign investment: Private capital investment by firms of one country into those of another country is called foreign investment.

Q: Nearly all major multi nationals are American, Japanese or European such as Nike, Coca-Cola, Pepsi, Honda, Nokia. Can you guess why?

A: To start a MNC, enormous wealth is required. Only developed countries like the above can start MNC's as their wealth sometimes exceeds the entire budget of the developing countries. They are financially strong. So most of the MNC's are from America, Europe and Japan.

Q: What are the problems being faced by the small producers and workers by the impact of Globalisation? (2 Marks)

A: The MNC place orders for production with small producers. The products produced are sold by the MNCs under their own brand names. The MNC's have tremendous power to determine manufacturing conditions for the local producers. The History has shown the most of the local producers have failed to compete with the MNC's. So, either they have sold their units to the MNC's or have been wiped off.

ప్రతిభ

What was the previous name of WTO?



Writer: K. Srinivasa Rao, Subject Expert

4 Marks Questions

Q: How has liberalisation of trade and investment policies helped the globalisation process?

A: ★ Liberalisation of trade and investment helped the Globalisation process.

★ Its policies removed many barriers and restrictions in Industrialisation.

★ Establishment of MNCs accelerated the globalisation.

★ Quality of goods increased

★ Goods and services availability is greatly increased throughout the world.

★ Due to liberalisation of trade and investment policies transport system developed well.

★ Mobile Phones, internet and computer facilities developed well.

★ We can access any information with low cost internet facilities within seconds.

Q: What were the reasons for putting barriers to foreign trade and investment by the Indian Government? Why did it wish to remove these barriers?

A: ★ To protect the producers within the country from foreign competition.

★ Industries were just coming up, with foreign competition they may not survive.

★ Foreign investment may be influence our economy.

★ Our goods quality is less than compare to foreign goods.

★ Around 1991, Indian government decided that the time had come for foreign competition.

★ It believed that competition would improve our goods quality.

★ Foreign technology help for us.

★ So it wished to removed these barriers.

Q: Globalisation will continue in the future. Can you imagine what the world would be like twenty years from now? Give reasons for your answer.

A: After 20 years the world would undergo a positive change with the features of the following.

★ Improved quality of products

★ More access to information technology

★ Healthy competition

★ Better living standards

★ Increased volume of output, income and employment.

The above changes are going to happen because-

★ Human resources are plenty.

★ Enterpreneurship will grow.

★ Domestic markets of all major countries will experience growth.

★ All major countries will have a broad resource and Industrial base.

Q: Elsewhere we read what may be development for one may be destructive for others. The setting of SEZs has been opposed by some people in India. Find out who are these people why are they opposing it.

A: ★ What may be development for one may be destructive for others.

★ The setting of Special Economic zones has been opposed by some people.

★ SEZs need not pay taxes for first five years

★ SEZs have flexible labour laws.

★ They have world class facilities

★ People are against SEZs as many companies which setup SEZs are not functioning well.

★ They were provided exemptions at the expense of other companies.

Q: How is information technology connected with globalisation? Would globalisation have been possible without the expansion of IT?

A: Information and communication technology has played a major role in spreading out production of service across countries.

★ The development in IT in the areas of computers Tele communications, internet have been changing rapidly.

★ Internet also allows us to send instant e -mail and talk across the world at negligible costs.

★ With the help of IT, Globalisation able to integrate of one's country's economy with world economy.

★ Globalisation would not have been possible without expansion of IT.

Q: Supposing you find two people arguing: One is saying that globalisation has hurt our country's development. The other is telling globalisation is helping India develop. How would you respond to these arguments?

A: Positive Impact

1) Increases in the volume of trade in goods and services.

2) Inflow of private foreign capital and export orientation of the economy.

3) Increases the volume of out put, income and employment

Negative impact

1) It may not help in achieving sustainable growth

2) It may lead to aggravation of income inequalities within countries.

3) Whatever may be the negative impacts of the globalisation I feel that it has now become a process which is catching the fancy of more and more nations. Hence we must become ready to accept globalisation with grace and also maximise economic gains from the world market.

1 Mark Questions

Q: What is Globalisation?

A: Globalisation is a major change that occurred across the globe in the late 20th century. This has political, cultural as well as economic dimensions.

Q: What is Arab spring?

A: Tunisia, Egypt were influenced by each other's revolutions and uprooting of dictators. This was called Arab spring in the media.

Q: Would you say Ford motors is an MNC? Why?

A: Yes, we can say Ford motors is an MNC, because its production units have spread over 26 countries of the world. This is the most important feature of an MNC.

Q: What was the previous name of WTO?

A: The previous name of WTO was GATT (General Agreement on Trade and Tariff)

Q: When was the W.T.O established?

A: The W.T.O was established on 01.01.1995

Q: How many countries are currently the members of the W.T.O.?

A: The W.T.O has 159 member countries as on 2.3.2013

Q: What is tariff?

A: A tax on a duty on imports which can be levied on physical units is called tariff.

Q: What is Privatisation?

A: Privatisation means encouraging private sector and discouraging public sector.

Q: Where is the Headquarters of W.T.O?

A: It is in Geneva - Switzerland.

Q: What is meant by MNC?

A: An MNC is a Multi National Corporation, owns and controls production in more than one nation.

Q: What is liberalisation?

A: Removing barriers or restrictions set by the Government is known as liberalisation.

Q: Why was World Trade Organisation setup?

A: The World Trade Organisation was setup to liberalise international trade.

Q: Define Economic reforms of New Economic Policy 1991.

A: The Economic Reforms of NEP 1991 was called liberalisation of trade and services.

Q: Expand I.B.R.D. and S.E.Z and IMF.

A: I.B.R.D: International Bank for Reconstruction and Development.

S.E.Z: Special Economic Zone

IMF: International Monetary Fund

Q: What is outsourcing?

A: Outsourcing means going out to a source outside the company to buy regular service.

Q: State the new strategies of New Economic Policy.

A: 1) Liberalisation

2) Privatisation

3) Globalisation

Q: Write any two impacts of liberalisation and globalisation in India?

A: 1) There are better services in communication sector.

2) Many food processing companies have taken over the market.

టీఆర్‌టీ-2017

తెలుగు (కంటెంట్)

ప్రతిభ

తెలుగు సాహిత్యంలో చాలా ఉద్యమాలు వెలువడ్డా ఎక్కువగా కవితోద్యమాలు సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. ఉద్యమం అంటే తీవ్రమైన ప్రయత్నం. ఇది కార్యరూపంగా కూడా ఉంటుంది. ఆధునిక ఉద్యమాల్లో జాతీయోద్యమం, భావ కవితోద్యమాలు సమాంతరంగా కొనసాగాయి.

'కిన్నెరసాని' ఎవరి ఊహా ప్రేయసి ...?



రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు

జాతీయోద్యమ కవిత్వం

దీన్నే స్వాతంత్ర్యోద్యమం అంటారు. 'అందరూ ఒక్కటే' అనే భావమే జాతీయత. ఈ ఉద్యమం దేశభక్తితో కూడింది. ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా, స్వాతంత్ర్య కాంక్షకు ప్రతిబింబంగా జాతీయోద్యమం ప్రారంభమైంది. దీనికి అనుగుణంగా తెలుగు కవులు తమ కలాలను ఝుళిపించి 'మేము సైతం' అన్నారు. తమ పాటలు, కావ్యాల ద్వారా ప్రజలను జాగృతపరిచారు. దేశభక్తిని రగిలించారు.

'భరత ఖండంబు చక్కని పాడియావు
హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
తెల్లవారను గడుసరి గొల్లవారు
పితుకుచున్నారు మూతులు బిగియగట్టి'

అనే చిలకమర్తి వారి పద్యం తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఇందులో ఆంగ్లేయుల దోపిడిని అందరికీ అర్థమయ్యేలా వెల్లడించారు. చిలకమర్తివారే జైలుకు వెళ్లడం మాతృభక్తికి నిదర్శనమంటూ - 'చెరసాలల్ పృథుచంద్రశాలలెయగున్... ' అని చాటారు. రాయప్రోలు సుబ్బారావు దేశభక్తితో కూడిన పద్యాలు, గేయాలు ఎన్నో రాశారు. ఆంధ్రావళి, జడకుచ్చులు లాంటి రచనలు చేసి 'కోకిలస్వామి' అనిపించుకున్నారు. రాయప్రోలు వారి...

'ఏ దేశమేగినా ఎందుకాలిడిన
ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైన
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీ జాతి నిండు గౌరవము'

గేయం నేటికీ ప్రచారంలో ఉంది.

తుమ్మల సీతారామమూర్తిని 'మహాత్ముడి ఆస్థాన కవి' అంటారు. 'తెనుగులెంక' (లెంక అంటే సేవకుడు) అనే బిరుదు సంపాదించారు. వీరి 'రాష్ట్ర గానం', 'మహాత్మకథ', 'ధర్మజ్యోతి' లాంటి రచనలు స్వాతంత్ర్యోద్యమానికి ఊపిరిచ్చాయి.

జాతీయోద్యమంలో అంటరానితనం నిర్మూలన, ఖాదీ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా, మద్యపాన నిషేధం లాంటివి అంతర్భాగాలయ్యాయి. వీటి గురించి తెలుగు కవులు ప్రచారం చేశారు. అంటరానితనాన్ని తీవ్రంగా నిరసిస్తూ మంగిపూడి వేంకటశర్మ 'నిరుద్ధ భారతం' రాశారు. అస్పృశ్యతపై రాసిన తొలి ఖండ కావ్యమిది. విశ్వనాథ, తుమ్మల, దాశరథి, వానమామలై వరదాచార్యులు, పుట్టపర్తి నారాయణాచార్యులు... ఇలా ఎందరో తమ కలాలతో ఆంగ్లేయులపై నిప్పులు కురిపించారు.

'మాతలకు మాత సకల సంపత్సమేత
మా భరతమాత'

అన్న జాషువా 'బాపూజీ', 'నేతాజీ' లాంటి ఖండ కావ్యాల్లే కాకుండా, 'గబ్బిలం' సగమంతా దేశభక్తిని చాటిదే. గడియారం వేంకటశేషశాస్త్రి 'శివభారతం', దుర్భాక రాజశేఖర శతావధాని 'రాణా ప్రతాపసింహ', విశ్వనాథ 'ఝాన్సీలక్ష్మి' ఆ రోజుల్లో ఉత్తేజపరిచాయి. 'జాతీయ గేయ కవిసార్వభౌమ'గా పేరొందిన గరిమెళ్ల సత్యనారాయణ రాసిన 'మాకొద్దీ తెల్లదొరతనము దేవా..' అనే 120 పంక్తుల గేయం ఆంగ్లేయులను గడగడలాడించింది. తెలుగువారిని ఉద్రేకపరిచింది. ఉన్నవ లక్ష్మీనారాయణ - మాలపల్లి, వట్టికోట ఆళ్వారుస్వామి - ప్రజల మనిషి, మహీధర రామమోహనరావు - కొల్లాయి గట్టితేనేమి, వేంకట పార్వతీశ కవులు - మాతృ మందిరం... మొదలైన నవలలు స్వాతంత్ర్య పోరాటానికి సమాయత్తం చేశాయి. దామరాజు పుండరీకాక్షుడు రాసిన 'స్వరాజ్యసోపానాలు', 'గాంధీ మహోదయం', కొప్పరపు సుబ్బారావు రాసిన 'రోషనార', వేదం వెంకట్రాయశాస్త్రి రాసిన 'ప్రతాపరుద్రీయం' లాంటి నాటకాలు మరింత దేశభక్తికి తోడ్పడ్డాయి. శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, గోపీచంద్, గంగినేని వెంకటేశ్వరరావు, బొల్లిముంత శివరామకృష్ణ, నెల్లూరి కేశవస్వామి మొదలైన వారంతా తమ కథల ద్వారా చైతన్యం కలిగించారు. కనుపర్తి వరలక్ష్మమ్మ 'గాంధీ దండకం' రాస్తే మంగిపూడి 'గాంధీ శతకం' రాశారు. గాంధీపై వచ్చినంత కవిత్వం మరో నాయకుడిపై రాలేదు. జాతీయ పతాకం, రాట్నం కవితా వస్తువులయ్యాయి. జాతీయ పతాకాన్ని తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించడం గర్వకారణం. గురజాడ 'దేశభక్తి' గేయం అంతర్జాతీయ గేయంగా ప్రశంసలు పొందింది.

జాతీయోద్యమ కవిత్వంపై ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి అక్షరాలా పరిశోధన చేసి, గ్రంథం వెలువరించారు. ఆంధ్రరాష్ట్రోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం జాతీయోద్యమంలో భాగంగానే భావించాలి.

భావ కవితోద్యమం

ఆంగ్లంలోని కాల్పనికోద్యమం భావ కవిత్వ ఉద్యమానికి మూలం. ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లండ్ దేశాల్లో దీని ప్రభావం బాగా ఎక్కువ. 'లిరికల్ పొయెట్రీ' పేరు కూడా భావ కవిత్వానికి వాడుతున్నారు. భావ కవిత్వానికి ఆ పేరు పెట్టిన వారు గాడిచర్ల హరిసర్వోత్తమరావు. ఈ కవిత్వం 1910 లో ప్రారంభమై దాదాపు 1935 వరకు కొనసాగింది. ఆంగ్ల కవులైన జాన్సన్, షెల్లీ, వర్డ్స్‌వర్త్, కీట్స్, బైరన్, షేక్‌స్పియర్‌ల ప్రభావం తెలుగు కవులపై బాగా ఉంది. 'భావ కవిత్వం' అనే పేరుపై వాదోపవాదాలు జరిగాయి. భావం లేని కవిత్వం ఉండదు కదా! ఇందులో అస్పష్టత ఎక్కువ కాబట్టి 'అభావ కవిత్వం' అంటే సముచితంగా ఉంటుందన్నారు. 'వస్తువు, భావం, భాషలలో భావానికే ప్రాధాన్యం ఎక్కువ కాబట్టి భావ కవిత్వం అనే పేరు సమంజసమే' అన్నారు సి.నారాయణరెడ్డి.

భావ కవిత్వ లక్షణాలు:

★ ప్రకృతి ప్రీతి ★ ప్రణయారాధన
★ స్వేచ్ఛా ప్రయత్నం ★ ఆత్మాశ్రయరీతి
★ అపూర్వత లేదా అద్భుతతత్వం

డా. సి. నారాయణరెడ్డి 'ఆధునికాంధ్ర కవిత్వం - సంప్రదాయములు - ప్రయోగములు' అనే సిద్ధాంత వ్యాసంలో దేశభక్తి కవిత్వం - సంఘ సంస్కరణ కవిత్వం - స్మృతి కవిత్వం అనేవి కూడా చేర్చారు.

భావ కవిత్వంలో ప్రణయ తత్వానికే పెద్దపీట. ఇది ప్రబంధాల్లోని శృంగారం లాంటిది కాదు. భావ కవిత్వం ఉదాత్త ప్రణయానికి ప్రాధాన్యంతో వెలువడింది. స్త్రీని ఒక ఆరాధ్య దేవతగా భావిస్తారు. ప్రేయసిగా ఆదరిస్తారు. సహచరిగా గౌరవిస్తారు. రాయప్రోలు సుబ్బారావు 'తృణకంకణం' కావ్యంతో భావ కవిత్వం మొదలైంది. ఈయన 'అమలిన శృంగార సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఇందులో శారీరకమైన ఆకర్షణ కంటే స్నేహ మాధుర్యం ఎక్కువ. సంయోగ శృంగారంలో కంటే వియోగ శృంగారంలో పరవశిస్తారు. ఇందులో ఆత్మాశ్రయత్వం ఉంటుంది. ఒక్కొక్క కవి ఒక్కొక్క ఊహా ప్రేయసిని ఊహించుకుంటాడు.

దేవులపల్లి కృష్ణశాస్త్రి - ఊర్వశి
నాయని సుబ్బారావు - వత్సల
అడవి బాపిరాజు - శశికళ
శివశంకరశాస్త్రి - హృదయేశ్వరి
విశ్వనాథ - కిన్నెరసాని

దేవులపల్లి కృష్ణశాస్త్రిపై ఆంగ్ల కవి షెల్లీ ప్రభావం ఎక్కువ. అందుకని ఆయన్ను 'ఆంధ్రా షెల్లీ' అంటారు. 'కృష్ణపక్షం'లో ఆత్మాశ్రయత్వం ఎక్కువ. కవి తన అనుభవాలను, కోరికలను, బాధలను నిర్భయంగా ప్రకటిస్తాడు. భావకవిత్వంలో దేశభక్తి, స్మృతి కవిత్వాలకు చెందినవి ఉంటాయనడానికి మచ్చుకి కొన్ని: విశ్వనాథ - వరలక్ష్మీ త్రిశతి, ఆంధ్రప్రశస్తి, దువ్వూరి రామిరెడ్డి - భగ్న హృదయం, నాయని సుబ్బారావు - మాతృ గీతాలు.

భావకవులు కొత్త భావచిత్రాలు ప్రయోగించి భావ నవ్యత తీసుకువచ్చారు. 'రేయి కడుపున చీకటి ఛాయవోలె' అనేది ఇలాంటి భావ చిత్రమే. కొత్త పదబంధాలు సృష్టించారు. మూగకనులు - మంచుమంట - లేత గుసగుసలు - వలపుటాకలి మొదలైనవి.

భావ కవిత్వంపై ప్రతి విమర్శ ఎక్కువగా వచ్చింది. ఇది కవి సొంత గోడు అన్నారు. అస్పష్టత హద్దులు మీరిందన్నారు. ఏడుపుగొట్టు కవిత్వం అన్నారు. భావకవిత్వం 'అంధానుకరణ' తప్ప ఏమీలేదన్నారు. అక్కిరాజు ఉమాకాంతం అనే పండితుడు 'నేటికాలపు కవిత్వం' అనే పుస్తకంలో భావ కవిత్వంపై దుమ్మెత్తి పోశారు. భావ కవిత్వం 'పులుముడు కవిత్వం'గా నిరసించారు. ఇంత వ్యతిరేకత వెలువడినా ఆధునిక కవిత్వంలో భావ కవిత్వం ఒక వినూత్నరీతిగా నిలదొక్కుకుంది. 'కొత్తపాతల మేలు కలయికతో సంప్రదాయ ప్రయోగముల సముచిత మేళనముతో తెలుగునాట వెలుగులు చిమ్మినదీ భావకవిత్వము' అని సినారె ప్రకటించారు.

జాతీయోద్యమంలో వెలువడిన గీతాలు, కవులు

★ శ్రీగాంధీ నామం మరువాం మరువాం
సిద్ధము జైలుకు వెరువాం వెరువాం
- దామరాజు పుండరీకాక్షుడు

★ కొల్లాయిగట్టితేనేమి? మాగాంధి
కోమటై పుట్టితేనేమి?
- బసవరాజు అప్పారావు

★ గాంధీలాలీ మోహన గాంధీ లాలీ
కరుణాసాంద్రా మోహన దాస
- కనుపర్తి వరలక్ష్మమ్మ

★ దండాలు దండాలు భారతమాత
అవి అందుకొని దీవించు భారతమాత
- వడ్డాది సీతారామాంజనేయ కవి

★ జండాయెత్తర - జాతికి ముక్తిర
నిండగు శక్తిర - నిల్పర కీర్తి
- గురజాడ రాఘవశర్మ

★ పరదేశీయులు తొలగండి
ఈ భారతదేశం మా దేశం
- వానమామలై వరదాచార్యులు

భావ కవిత్వంలో వెలువడిన ముఖ్యమైన కావ్యాలు

రాయప్రోలు సుబ్బారావు	తృణకంకణం, కష్టకమల, వనమాల
దేవులపల్లి కృష్ణశాస్త్రి	కృష్ణపక్షం, ఊర్వశి, ప్రవాసం
నాయని సుబ్బారావు	సౌభద్రుని ప్రణయయాత్ర
వేదుల సత్యనారాయణశాస్త్రి	దీపావళి
నండూరి సుబ్బారావు	యెంకి పాటలు
విశ్వనాథ సత్యనారాయణ	కిన్నెరసాని పాటలు
దువ్వూరి రామిరెడ్డి	కృషీవలుడు, వనకుమారి
పింగళి, కాటూరి	సౌందరనందం
వేంకట పార్వతీశ కవులు	ఏకాంత సేవ

భావకవులు - వారి ముఖ్యమైన కవిత్వ పంక్తులు

దేవులపల్లి కృష్ణశాస్త్రి	'ఆకులో ఆకునై పూవులో పూవునై .....' 'నవ్విపోదురుగాక నాకేటిసిగ్గు' 'నా మరణశయ్య పరచుకున్నాను నేనె'
నాయని సుబ్బారావు	'దైవతమ నీవు, నీదు ప్రత్యక్షమునకు గడియలెంచుచునుండు భక్తుడను నేను'
నండూరి సుబ్బారావు	'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా కూకుండనీదు కూసింతసేపు'
బసవరాజు అప్పారావు	'కోకిలా కోకిలా కూయబోకే గుండెలు బద్దలు చేయబోకే'
రాయప్రోలు సుబ్బారావు	'సరససాంగత్య సుఖవికాసములకన్న దుస్సహ వియోగభారమెమధురము సకియ'
గురజాడ అప్పారావు	'ప్రేమనిచ్చిన ప్రేమ వచ్చును ప్రేమనిలిపిన ప్రేమనిలుచును'
విశ్వనాథ సత్యనారాయణ	'జలజలా పొంగింది - బిలబిలా నడిచింది పరికిణీతొక్కాడు పదియేళ్ళకన్నిలా'

అభ్యాస ప్రశ్నలు

1. 'చెరసాలల్ పృథు చంద్రశాలలె యగున్ ....' అన్నదెవరు?
1) రాయప్రోలు 2) గరిమెళ్ల
3) చిలకమర్తి 4) మంగిపూడిశర్మ

2. 'మహాత్ముడి ఆస్థాన కవి'గా పేరుగాంచింది ఎవరు?
1) తుమ్మల సీతారామమూర్తి 2) జాషువా
3) విశ్వనాథ 4) గురజాడ

3. 'జాతీయ గేయ కవిసార్వభౌమ' ఎవరు?
1) వానమామలై వరదాచార్యులు 2) విశ్వనాథ
3) దాశరథి 4) గరిమెళ్ల

4. 'నిరుద్ధ భారతం' రాసిన కవి ఎవరు?
1) కుసుమ ధర్మన్న 2) బోయి భీమన్న
3) మంగిపూడి వేంకటశర్మ 4) ఎవరూకాదు

5. కనుపర్తి వరలక్ష్మమ్మ రచన ఏది?
1) గాంధీ దండకం 2) గాంధీ నాటకం
3) బాపూజీ కావ్యం 4) నేతాజీ కావ్యం

6. 'కొల్లాయి గట్టితేనేమి మా గాంధి కోమటై పుట్టితేనేమి' రాసినవారు?
1) బసవరాజు అప్పారావు
2) తుమ్మల సీతారామమూర్తి
3) జాషువా 4) కాళోజీ

7. 'జాతీయోద్యమ కవిత్వం'పై సిద్ధాంత గ్రంథం రాసిందెవరు?
1) రాయప్రోలు 2) మద్దూరి సుబ్బారెడ్డి
3) జి.ఎన్. రెడ్డి 4) ఆరుద్ర

8. 'శ్రీగాంధీ నామం మరువాం మరువాం ...' అనే గేయం రచించిన కవి ఎవరు?
1) దామరాజు పుండరీకాక్షుడు 2) గరిమెళ్ల
3) వడ్డాది సీతారామాంజనేయ కవి 4) ఎవరూకాదు

9. భావ కవులపై ఏ ఆంగ్ల కవి ప్రభావం ఉంది?
1) షెల్లీ 2) కీట్స్ 3) వర్డ్స్‌వర్త్ 4) అందరూ

10. 'అమలిన శృంగార సిద్ధాంతం' అంటే ఏమిటి?
1) దాంపత్య శృంగారం
2) దేవతా స్త్రీల శృంగారం
3) స్నేహపూర్వకమైన శృంగారం
4) వియోగ శృంగారం

11. భావ కవిత్వపు కాలం ఏది?
1) 1910–25 2) 1910–35
3) 1915–35 4) 1900–25

12. 'శశికళ' ఎవరి ఊహా ప్రేయసి?
1) దేవులపల్లి 2) విశ్వనాథ
3) అడవి బాపిరాజు 4) ఎవరూకాదు

13. 'గుండె గొంతుకలోన కొట్లాడుతాదిరా ....' అన్న కవి రాసిన కావ్యం ఏది?
1) యెంకి పాటలు 2) నీలగిరి పాటలు
3) కిన్నెరసాని పాటలు
4) బసవరాజు గేయ సంపుటి

14. భావ కవిత్వంలోని కొత్త పదబంధానికి ఉదాహరణ ఏది?
1) మంచుమంట 2) వలపుటాకలి
3) మూగకనులు 4) అన్నీ


15. 'నేటి కాలపు కవిత్వం' రచించిందెవరు?
1) సి.ఆర్.రెడ్డి 2) దేవులపల్లి
3) అక్కిరాజు 4) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

సమాధానాలు

1–3	4–3	7–2	10–3	13–1
2–1	5–1	8–1	11–2	14–4
3–4	6–1	9–4	12–3	15–3.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ...
pratibhadesk@eenadu.net

హాయ్ బుజ్జీ!!



ఈ పిట్టలు అపార్టుమెంట్లు కట్టేస్తాయ్!

పక్షి గూళ్లు చూసే ఉంటారు... ఏ చూరుకో చెట్లపైనో కనిపిస్తుంటాయి... గుప్పెడంతే ఉంటాయా గూళ్లు... అయితే ఓ రకమైన పక్షులున్నాయి... అవి ఏకంగా అపార్టుమెంట్లు కట్టేస్తాయి... ఆశ్చర్యపరిచే ఆ సంగతులేంటో చదివేయండి మరి!

ఓ పది, ఇరవై కుటుంబాలతో మనం అపార్టుమెంట్లు కట్టుకుంటాం. ఒకే పెద్ద భవంతిలో వాటాల్ని పంచుకుంటాం. గదులు కేటాయించుకుంటాం. ఇలా చేసేది మనమేనా? సోషల్ వీవర్ పక్షులూ చేసేస్తాయి. అయితే అపార్టుమెంట్లు అనగానే మనలా ఇసుక, సిమెంటుతో కట్టినవి కాదండోయ్... చెట్లపైన చిన్న చిన్న కర్రలు... గడ్డి ఆకులు వంటి వాటితోనే. అయితే మిగతా పక్షి గూళ్లలా ఇవి చిన్నగా ఉండవు. భారీ పరిమాణంలో ఉంటాయి. లోపల అంతరాలు అంతరాలుగా వందల సంఖ్యలో గదులుంటాయి. ఒక్కమాటలో చెప్పాలంటే బోలెడు పక్షులు కలిసి ఒకే పెద్ద పక్షి గూడుని నిర్మించుకుంటాయన్నమాట.

■ ఈ గూళ్ల కొలతలు వింటే అయ్య బాబోయ్ అనేస్తారు. ఇరవై అడుగుల వెడల్పు, పది అడుగుల ఎత్తు, వెయ్యి కిలోల బరువుతో ఉంటాయివి. 100 జంటల పక్షులుండేంత పరిమాణం ఈ గూళ్లది.



> ■ ఆశ్చర్య పరిచే సంగతి తెలుసా? చెట్లు, విద్యుత్తు స్తంభాలపై కట్టుకునే ఈ గూళ్లు గాలి వానకో, వాన నీటికో అంత సులువుగా కూలిపోవట. ఏకంగా ఏళ్లకు ఏళ్లు దృఢంగా స్థిరంగా ఉంటాయట.

ఈ గూళ్లతో ఏకంగా చెట్టే పడిపోగలదు.

■ అద్భుతమైన ఈ గూటికి... ఎండిపోయిన చెట్ల కొమ్మలే సిమెంట్. మనం ఇంటిని అలంకరించుకున్నట్టే ఈ పక్షులు కూడా గూటి లోపల నిర్మాణానికి గడ్డి, దూది, ఆకులు, ఈకల్ని వాడేస్తాయి. పది అంగుళాల పొడవుతో మూడు అంగుళాల వెడల్పుతో ద్వారమూ నిర్మించుకుంటాయి. వీటికి ఎంత తెలివంటే... పాముల్లాంటి శత్రువులు లోపలికి చొరబడకుండా ముళ్లతో ప్రత్యేకఏర్పాటు చేసుకుంటాయి.


■ అంతేకాదూ... ఈ గూళ్ల మధ్యలో హాలు లాంటి విశాలమైన గది దాని చుట్టూ బోలెడు బుల్లి గదులు ఉంటాయి. వీటి ప్రత్యేకతలు ఏమిటంటే... గూడు మధ్యలోని పెద్ద గది ఉష్ణాన్ని నిలిపి ఉంచుకుంటూ రాత్రుల్లో వెచ్చగా ఉంటుంది. పగటిపూట బయట వాతవరణ ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుందిగా... దానికి తగ్గట్టు చుట్టూ ఉన్న గదులు పగటిపూట 7 నుంచి 8 డిగ్రీల సెల్సియస్‌తో చల్లగా ఉంటాయట. ఏమైనా భలే ఏర్పాటులెండి.

■ వీటిని చూస్తే మనకే కాదూ ఇతర జాతి పక్షులకూ ముచ్చటేస్తుందేమో... అందుకే పిగ్మీ ఫాల్కన్, రెడ్ హెడ్డెడ్ ఫించెస్ వంటి పక్షులూ ఈ గూళ్లను ఎంచక్కా వాడేసుకుంటాయి.

■ ఐదున్నర అంగుళాల పొడవు, 26 నుంచి 32 గ్రాముల బరువుండే ఈ పక్షుల చిరునామా ఆఫ్రికా.

■ ఈ చిట్టిపొట్టి పిట్టలు... కీటకాలు, పురుగులు, విత్తనాల్లాంటివి తిని పొట్ట నింపుకొంటాయి. ఇవి నీటిని తాగవట. పదార్థాల నుంచే అవసరమయ్యే తేమను గ్రహిస్తాయట.

అంకెల్లో బొమ్మ



ఆణిముత్యం

మౌనంగా ఉండటం అంటే మనం ఇంకో మార్గం ద్వారా మన వాదనను కొనసాగించడమే


– చేగువేరా

నేర్చుకుందాం!

Lose = కోల్పోవడం

Loose = వదులుగా ఉన్న

దారేది?




బావిలో నీరు వేడిగా ఉంటుందేం?

ఎందుకు ఏమిటి ఎలా

ప్రశ్న: బావిలో నీరు చలికాలంలో వేడిగా, వేసవి కాలంలో చల్లగా ఎందుకుంటుంది?

జవాబు: నీటికున్న ఉష్ణ వాహకత్వ లక్షణం వల్ల ఈ తేడా వస్తుంది. నీటి ఉష్ణవాహకత చాలా తక్కువ. వేసవికాలంలో పగలు చాలా వేడిగా ఉంటుంది. అయినా ఆ వేడిని నీరు గ్రహించి వేడిగా కావడానికి సాయంత్రం వరకూ పడుతుంది. అందుకే వేసవి కాలంలో పగలు బావి నీళ్లు చల్లగా ఉంటాయి. రాత్రి పూట కాస్త వెచ్చగా అనిపిస్తాయి. అదే విధంగా చలికాలంలో పగటిపూట ఉన్న చల్లదనాన్ని మెల్లగా పొందుతాయి. కానీ పగటి పూట ఉన్న ఎంతోకొంత ఎండ వల్ల వచ్చిన వేడిని గ్రహించడానికి సాయంత్రం వరకూ పడుతుంది. ఆ వేడి మరుసటి రోజు పగటి పూట వరకూ అంతో ఇంతో ఉంటుంది. చలికాలంలో రాత్రి పూట బయట ఉన్న చలి వల్ల, బావి నీటికున్న అధమ ఉష్ణ వాహకత్వం వల్ల తన దగ్గరున్న వేడిని అంత తొందరగా కోల్పోదు. అందువల్ల పగటి పూట బావి నీరు కొంత వెచ్చగా అనిపిస్తుంది. ఒక్కోసారి మనం బయట ఉన్న లోహ పదార్థాల్ని తాకి, బావిలో నీటిని తాకితే అవి వెచ్చగా, లోహపు వస్తువులు చల్లగా అనిపిస్తాయి. అందుకు కారణం లోహపు వస్తువు వేడిగా ఉందని, బావిలో నీరు చల్లగా ఉందని భావించకూడదు. మన శరీరం నుంచి వేడిని స్వీకరించేతత్వం లోహపు వస్తువులకు ఎక్కువగా ఉండటం వల్ల అవి చల్లగా, నీటికి ఆ తత్వం తక్కువగా ఉండటం వల్ల సాధారణంగా అలా అనిపిస్తాయి.



– **ప్రొ॥ ఎ.రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక(తెలంగాణ)

సబ్జెక్ట్ ల్యాబ్ — ఇంగ్లిష్

ఆంగ్ల అచ్చులైన **a, e, i, o, u** లను బొమ్మల ఆధారంగా సరైన చోట నింపితే పదాలు అర్థవంతమవుతాయి.

1) _ pple
2) s _ t
3) d _ g
4) r _ d
5) b _ nch
6) v _ n
7) b _ s
8) p _ g

జర్మనీ రాజధాని?

స్కూల్ సవాల్

1. మన దేశంలో 'సిటీ ఆఫ్ సెవెన్ ఐలాండ్స్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
2. 'రాజతరంగిణి' రాసిందెవరు?
3. జర్మనీ రాజధాని ఏది?



దారిశెట్టి సాన్వి, కృష్ణవేణి పాఠశాల, సిర్పూర్ కాగజ్‌నగర్

జవాబులు: స్కూల్ సవాల్: 1. ముంబయి 2. కల్హణుడు 3. బెర్లిన్

సబ్జెక్ట్ ల్యాబ్ - ఇంగ్లిష్: 1-A 2-I 3-O 4-E 5-E 6-A 7-U 8-I

గుండెపోటుతో వాలీబాల్ సీనియర్ కోచ్ మృతి



ఎండీ.అక్బర్ అలీ(పాతచిత్రం)

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బెల్లంపల్లి పట్టణానికి చెందిన వాలీబాల్ సీనియర్ కోచ్ ఎండీ.అక్బర్‌అలీ ఆదివారం రాత్రి గుండెపోటుతో హఠ్మానణానికి గురయ్యారు. పట్టణం లోని 29వ వార్డుకు చెందిన అక్బర్‌అలీ వాలీబాడ్ క్రీడాకారుడిగానే కాక కోచ్‌గాను సేవలందించాడు. అక్బర్‌అలీ శిక్షణలో ఎంతో మంది యువకులు వాలీబాల్‌లో సత్తా చాటుతున్నారు. గతంలో సింగరేణి సంస్థలో కార్మికుడిగా కూడ పని చేశారు. అక్బర్ అలీ కుటుంబసభ్యులను జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రేణికుంట్ల ప్రవీణ్, స్థానిక కౌన్సిలర్ రాజ్‌లాల్ యాదవ్‌లు పరామర్శించారు.

గిరిజన ప్రాంతాల్లో 15 ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ భవనాలు

ఎదులాపురం, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతాల్లో ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు రూ.3 కోట్లతో 15 ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలను నిర్మించనున్నారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య అధికారి రాజీవ్‌రాజు వివరాలు వెల్లడించారు. ఆరోగ్య ఉప కేంద్రం, అంగన్‌వాడీ కేంద్రం ఒకే భవనంలో ఉండేలా వీటిని నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క భవనానికి రూ.20లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో 126 ఆరోగ్య ఉప కేంద్రాలుండగా 89 కేంద్రాలకు స్వంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన వాటిలో గిరిజన ప్రాంతాల్లో స్వంత భవనాలు లేని కేంద్రాలు 15 గుర్తించామని అన్నారు. గుర్తించిన గ్రామాల్లో వీటిని నిర్మించి ఈ భవనంలోనే అంగన్‌వాడీ కేంద్రం కూడా ఉండేలా ప్రణాళిక చేశామన్నారు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణకు వసతి సౌకర్యం కలుగుతుందన్నారు.

ఏఐజీఈటీఓఏ కాలసూచీ ఆవిష్కరణ

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని జీఎంటీడీ బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయంలో సోమవారం జీఎం ఎస్.నాగిరెడ్డి చేతుల మీదుగా ఏఐజీఈటీఓఏ కాలసూచిని ఆవిష్కరించారు. సంఘం బలోపేతం, అధికారుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషి చేయాలని ఈసందర్భంగా జీఎం వారిని కోరారు. కార్యక్రమంలో ఏజీఎం కె.దేవిదాస్, ఎస్‌డీఈలు టి.అనిల్‌కుమార్, చంద్రశేఖర్, సభ్యులు రంజిత్, విఘ్నేశ్, రవీందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: మంగళవారం గోంగూర దానంచేస్తే ఆర్థిక విషయాలు అనుకూలిస్తాయా?, వాస్తుదోషాలు ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: అమ్మో! ఒకటో తారీఖు (శ్రీకాంత్, రాశి).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'బెండకాయ కొబ్బరి వేపుడు', మీ చేతి వంట 'మలైకోఫ్తా కర్రీ', 'ఆలూకార్న్ సూప్', జస్ట్ ఎ మినిట్ 'గుమ్మడి పరోటా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు(విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జబర్దస్త్ (రిపీట్), 06-00: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్) 06-30: తేనె మనసులు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 పిట్టగోడ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి 07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 అల్లరే అల్లరి
08:30 సరదాగా కాసేపు
09:00 పటాస్
09:30 మహాతల్లి
09:45 ఫ్రూట్స్
10:00 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస: సాఫ్ట్ స్కిల్స్ ఎవరికి ఎంత అవసరం - పార్ట్ 1 (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: వండర్ వెజిటబుల్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: మహిళల్లో గుండె జబ్బులా? ఎలా అడ్డుకుందాం? (ఉ.9:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్: స్త్రీలలో మూత్రనాళ సమస్యలా? ఎటువంటి జాగ్రత్తలు అవసరం? (మ.2:00, రా.7:00)
- ★ అంతరంగం: కొత్త సంవత్సరంలో తీసుకునే సంకల్పాలను..మీరు మధ్యలోనే వదిలేయకుండా ఉండాలంటే ఏంచేయాలి? (ఉ.10:00)
- ★ అంతరంగం: మీ పిల్లల ఫోన్లను చెక్ చేయాలనుకుంటున్నారా? మరి వారిని ఎలా మ్యానేజ్ చేయాలి? (మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. నూతన సంవత్సరం - ఆరోగ్య సంకల్పాలు, 2. పూర్ణాయుషుకు పోషకాహారం, 3. లాలాజలం..ఓ దివ్యౌషధం (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. రక్తంలో పూడికలు ఏర్పడడానికి కారణాలు, 2. మనం హోటళ్ళో తినగా మిగిలిన ఆహారాన్ని ప్యాక్ చేసి ఇంటికి తీసుకొని వెళ్లడం మంచిదేనా?, 3. శరీరంలో వాపుల వెనుక దాగున్న వాస్తవాలు (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: గుండె ఆరోగ్యం (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: చర్మ సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: మధుమేహం (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: ENT (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్ 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగపెళ్ళి (శోభన్‌బాబు, విజయశాంతి) 10-00: మార్నింగ్ షో: బాలమిత్రుల కథ (మాస్టర్‌దేవానంద్, మాస్టర్ సురేంద్ర) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఘటోత్కచుడు (ఆలీ, రోజా) సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో : హృదయం (మురళి, హీరా) రాత్రి: 7-00: ఫస్ట్‌షో: బాగ్దాద్ గజదొంగ (ఎన్టీఆర్, జయలలిత) 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల ఛాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్, ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - చోలే ఆలూ ఔర్ గోబీ కా టిక్కీ ఛాట్, ఉ.9.30: సూపర్ భీమ్ - గేమ్ షో, ఉ.11.00: గోరుముద్దలు - కర్డ్ అండ్ ఓట్స్ సెరియల్, ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - స్పినాచ్ ఎగ్ పొంగణాలు, ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్" - మటన్ దమ్ బిర్యానీ & కార్జం వేపుడు, మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - అవలక్కి ఎర్రియప్ప, మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్ - అరవి కబాబ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - గుమ్మడికాయ హల్వా, మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్ - గుమ్మడికాయ గింజలతో సూప్, మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పారిస్ క్యూసైన్) - పార్కీ ఫ్రైడ్ చికెన్ & చికెన్ కర్రీ విత్ పొటాటోస్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఇండియన్ కేక్, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ - స్టఫ్డ్ ఎగ్ విత్ చికెన్ & చాక్లెట్ ఎక్లైర్స్, మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ - పెరుగు మిర్చి మటన్ బిర్యానీ & కాజు మటన్ ఫ్రై, మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్" - ఉల్లి పునుగులు, మ.2.45, రా.10.30: ఎట్‌హోమ్ - మ్యాంగో స్క్వాష్ & క్లాసీ రంచ్ డ్రెస్సింగ్, మ.3.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం, మధురవాడ, విశాఖపట్నం, 5-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ గోదారంగనాథస్వామి ఆలయం, ఎదులాబాద్, మేడ్చల్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ఈటీవీ న్యూస్, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 02-01-2018

ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (అష్టాదళ పాదపద్మారాధన సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయ స్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారికల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ +ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:**12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ (రిపీట్), **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు - భక్తిచైతన్యం, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - గుహ్య అగస్త్యేశ్వరస్వామి ఆలయం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాలకృష్ణమాచార్యులు.

ఉదయం: 06-00 శ్రీ లలితాసహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 శ్రీ కనకధారాస్తోత్రం 08-00 పుణ్యక్షేత్రం, 08-30 ఆరుద్ర దర్శనం (లైవ్), 11-00 ధర్మ సందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీ కనకధారాస్తోత్రం, 05-30 హనుమాన్ చాలీసా, 06-00 శ్రీ లలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తి విశేషాలు, 07-30 అమృత కలశం 08-00 ఆరుద్ర దర్శన మహోత్సవం 08-30 శ్రీమద్భగవద్గీత, 09-00 దుర్గాసప్తశతి 09-30 మహా భారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తి విశేషాలు, 11-00 గోదామృతం.

ఉదయం: 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: చందమామ, 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 రారండోయ్ వేడుకచేద్దాం, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 కళ్యాణ వైభోగం రిపీట్, **సాయంత్రం:** 04-00 డ్రామా జూనియర్స్ రిపీట్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్).

ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: పోకిరి, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కోడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లి కూతురు, 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: లీడర్, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్ర బంధం, 10-00 నీలికలువలు, 10-30 స్టార్ మా పరివార్ అవార్డ్స్.

ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: నేనున్నాను, 11-30 నాగిని 2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 షిరిడి సాయి, 03-00 సినిమా: శంభో శివ శంభో, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 జూలకటక, 10-30 సినిమా: మిస్టర్ ఫర్‌ఫెక్ట్.

ఉదయం: 06-00 స్నిచ్, 07-54 రాక్ ఆఫ్ ఏజెస్, 09-53 టీనేజ్ మ్యుటెంట్ నింజా టర్‌టిల్స్: ఔట్ ఆఫ్ ది షాడోస్, 11-52 300: రైజ్ ఆఫ్ యాన్ అంపైర్, **మధ్యాహ్నం:** 01-24 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్.

రబీ మొక్కజొన్నలో చీడల నివారణ



రబీలో సాగుచేసిన మొక్కజొన్నలో పలు చీడపీడలు ఆశించి నష్టపరుస్తున్నాయి. వాటిని సకాలంలో గుర్తించి తగునివారణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని కేవీకే శాస్త్రవేత్త ఎస్.నర్సింహారెడ్డి సూచించారు. మొక్కజొన్నకు పూతకు ముందు నుంచి గింజ పోసుకునే వరకు నీటి తడులు అందించాలి. మొక్కజొన్నలో రసం పీల్చే పురుగులు, కాండం తొలిచే పురుగులు ఎక్కువగా ఆశిస్తున్నాయి.

కాండం తొలిచే చారల పురుగు: ఇవి లార్వా దశలో ఆకుముడతలో దాగిఉండి ఆకులోని పచ్చని భాగాన్ని తిని నష్టం కల్గిస్తాయి. తర్వాత దశలో కాండం అడుగుభాగాన చేరి కాండాన్ని తొలిచి రంధ్రం చేస్తాయి.

గులాబీ రంగు పురుగు: ఇది ఆకుల పత్రహరితాన్ని గోకి తినడం వల్ల ఆకులు పలుచగా మారతాయి. పెరిగిన లార్వా కాండానికి రంధ్రం చేసి మొవ్వు భాగాన్ని తిని మొక్క చనిపోయేటట్లు చేస్తుంది. ఈ పురుగుల నివారణకు పురుగాశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి. మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., లీటరు నీటికి కలిపి మొక్క మొలిచిన 15 రోజుల్లోపు పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే 30 రోజుల తర్వాత ఆకు సుడుల్లో కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలను వేయాలి.

రసం పీల్చే పురుగు: 25 నుంచి 30 రోజుల పైబడిన పైరుపై పేనుబంక నల్లి ఆశించి దిగుబడులను తగ్గిస్తాయి. వీటి తల్లిపురుగులు మొక్క ఎదిగే భాగాల నుంచి, ఆకుల నుంచి రసం పీల్చడం వలన ఆకులు లేత పసుపు రంగుకు మారి మొక్కలు గిడసబారి పోతాయి. ఇవి విసర్జించే తేనెలాంటి జిగురు పదార్థంపై నల్లని బూజు ఏర్పడి కిరణజన్య సంయోగక్రియకు ఆటంకం కలుగుతుంది. వీటి నివారణకు ఎసిఫేట్ 1.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ, లీటరు నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

మొవ్వుతొలిచే పురుగు: ఈ పురుగుల వల్ల 90 శాతం పంటకు నష్టం కలిగే ప్రమాదం ఉంది. ఈగ ఆకు అడుగు భాగాలలో తెల్లని, సన్నటి పొడవాటి గుడ్లను విడివిడిగా పెడుతుంది. ఈ గుడ్లు 3 రోజుల్లో పొదిగి పిల్లపురుగు మొవ్వు భాగం నుంచి మొక్కలోకి ప్రవేశించి తినడం వలన మొవ్వు ఎండిపోతుంది. ఎండిన మొవ్వులను పీకితే తేలికగా వస్తాయి. నివారణకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను మొవ్వు తొలిచే ఈగ నివారణకు చాళ్లలో విత్తేటపుడు ఒక మీటరు కు 2 గ్రాముల చొప్పున వాడాలి.

కంకినల్లి: పూతదశ నుంచి గింజలు గట్టిపడే దశవరకు కంకినల్లి బెడద ఎక్కువగా ఉంటుంది. పసుపు పచ్చ రంగులో ఉన్న వందల కొద్ది నల్లులు కంకిని ఆశించి రసం పీల్చి నష్టపరుస్తాయి. గింజలు కట్టక 10-80 శాతం నష్టం జరుగుతుంది. గాలిలో తేమ ఎక్కువగా ఉన్నపుడు నల్లిసోకిన కంకులపై బూజు తెగులు ఎక్కువగా రావడానికి అవకాశం ఉంది. దీని నివారణకు కార్బరిల్ 5 శాతం పొడి మందును ఎకరానికి 8 కిలోల చొప్పున కంకులపై చల్లాలి.

– న్యూస్‌టుడే, గరిడేపల్లి

చెరకులో చెదపురుగులు

ముచ్చెలు నాటినప్పటి నుంచి చెరకులో అయిదారు కణుపులు ఏర్పడే వరకు చెదపురుగుల తాకిడి ఉంటుంది. సారవంతమైన నల్లరేగడి భూముల్లో ఈ చెదపురుగులు తక్కువగా ఉన్నప్పటికీ, తేలికపాటి ఇసుక, గరప నేలల్లో ఎక్కువగా ఉంటాయి. నీటి వనరులు తక్కువగ ఉండే భూముల్లో ఇవి ఎక్కువగా ఆశిస్తాయి. ఇవి భూమిలోని ముచ్చెలను కూడా తొలుస్తాయి. కనుక మొలకభాగం (కన్నులు) కూడా చెదపురుగులకు ఆహారమైపోతుంది. దాంతో సాళ్ళలో ఖాళీలు ఏర్పడుతాయి. ఈ విషయాన్ని గమనించడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికీ చెదపురుగులే దీనికి కారణమని గ్రహించలేం. విత్తన లోపమని భ్రమపడతాం లేదా విత్తనం నేలలో ఎక్కువ లోతుకు పోయి ఉంటుందని భావిస్తాం. ముచ్చెలు నాటిన వారం రోజుల్లోపు మొలకలు కనిపించక పోతే, అక్కడ మట్టిని పెకిలించి చూడాలి. ముచ్చెలు డొల్లలుగా ఏర్పడి చెదపురుగులు కనిపిస్తాయి. అలా ఖాళీలు ఏర్పడిన చోట మళ్ళీ ముచ్చెలు నాటినప్పటికి ఉపయోగం ఉండదు. కాబట్టి చెరకు సాగుకు ముందుగానే చెదపురుగుల నివారణ చర్యలు చేపట్టాలి.

నివారణ చర్యలు: 5 శాతం ఆల్డ్రిన్, 5 శాతం క్లోరిన్‌గానీ, 5 శాతం హెప్టాక్లోర్ గానీ, ఎకరాకు 10 కిలోలు చొప్పున విత్తడానికి ముందే సాళ్ళలో చల్లడం ద్వారా చెదలను సమర్థవంతంగా అరికట్టవచ్చు. సహజంగా 6-8 కణుపులు ఏర్పడినపుడు చెదపురుగులు పెరుగుతున్న గడలను ఆశించి నష్టపరుస్తాయి. ఆ దశలో వెంట వెంటనే నీరు పారించడం వల్ల చెదపురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. ఆ దశలో చెరకునకు నీటి అవసరం ఎక్కువ కాబట్టి ఎక్కువ నీరందించినా నష్టం ఉండదు.

– ఎ.నవీన్‌రెడ్డి, ఈనాడు వ్యవసాయ విభాగం


శాకాంబరీ అమ్మవారికి సమర్పించిన 56 రకాల ప్రసాదాలు


శోభాయాత్రలో సెల్‌ఫోన్లలో ఫొటోలు దిగుతున్న మార్వాడీ మహిళలు


శోభాయాత్రలో పాల్గొన్న మహిళలు, యువతులు, చిన్నారులు

వైభవంగా శాకాంబరి దేవి అవతరణోత్సవం

ఆదిలాబాద్ సాంస్కృతికం, న్యూస్‌టుడే

కలశాలతో మహిళల శోభాయాత్ర

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శాకాంబరి దేవి అవతరణోత్సవం సోమవారం ఎంతో వైభవంగా జరిగింది. ఈసందర్భంగా మహిళలు కలశాలతో శోభాయాత్ర నిర్వహించారు. దేవినామ స్మరణతో పురవీధులు మార్మోగాయి. రాణిసతీజీ మందిర్ నుంచి ప్రారంభమైన ఈ శోభాయాత్ర పట్టణ ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగి భుక్తాపూర్‌లోని శాకాంబరి దేవి ఆలయానికి చేరుకుంది. మహా హారతి అనంతరం దేవికి 56 రకాల నైవేద్యాలు సమర్పించారు.

ఎంపీ సమక్షంలో కొత్త సంవత్సర వేడుకలు

ఇచ్చోడ, న్యూస్‌టుడే: ఇచ్చోడ మండల తెరాస నాయకులు 2018 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం ఆదిలాబాద్‌లో ఎంపీ గోడం నగేష్‌ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు ఎంపీతో కేక్ కోయించి వేడుకలు జరుపుకొన్నారు. తెరాస ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేసే కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఈ ఏడాది సైతం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ ఛైర్మన్ అడె శీల, తెరాస జిల్లా నాయకుడు జీవి రమణ, తెరాస మండల నాయకులు గాడ్గె సుభాష్, ఖరే సంజీవ్, మారుతి తదితరులు పాల్గొన్నారు.


నూతన సంవత్సరం సందర్భంగా తెరాస కార్యకర్తలతో కేక్ కోస్తున్న ఎంపీ గోడం నగేష్

జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ

ఆదిలాబాద్ నేరవిభాగం: జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలు తీసుకున్న విష్ణు ఎస్ వారియర్ సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారికను మర్యాదపూర్వకంగా కలిశారు. న్యాయమూర్తి నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చిన సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉట్నూర్‌లో గొడవలు సద్దుమణిగాయని చెప్పారు. పోలీసులు ఎంతో ఓపికతో పనిచేయడంతోనే ఏజెన్సీలో ప్రశాంత వాతావరణం నెలకొందని చెప్పారు. కోర్టు వ్యవహారాల్లో పోలీసు శాఖ బాధ్యతాయుతంగా పనిచేయాలని న్యాయమూర్తి సూచించారు.


జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారికకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీ వారియర్

ముగిసిన టీ-20 క్రికెట్ లీగ్ పోటీలు

ఆదిలాబాద్, కుమురంభీం జిల్లా జట్ల విజయం

గుడిపేట (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హాజీపూర్ మండలం గుడిపేటలోని పోలీసు పటాలంలో గత మూడురోజులుగా నిర్వహిస్తున్న వెంకటస్వామి మెమోరియల్ టీ-20 క్రికెట్ లీగ్ పోటీలు హోరాహోరీగా సాగి సోమవారం ముగిసాయి. చివరిరోజు ఉదయం ప్రారంభమైన తొలి మ్యాచ్‌లో మంచిర్యాల, ఆదిలాబాద్ జిల్లా జట్లు పోటీపడ్డాయి.

● మొదట బ్యాటింగ్ చేసిన ఆదిలాబాద్ జట్టు 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 156 పరుగులు చేసింది. ఈ జట్టులో జైగణేష్ 28 బంతుల్లో అత్యధికంగా 52 పరుగులు, ఇర్ఫాన్ 34, లుక్‌మాన్ 30 పరుగులు చేశారు. మంచిర్యాల జట్టు బౌలింగ్ చేయగా రాజశేఖర్‌రెడ్డి మూడు, అరవిందరెడ్డి, శశి లు చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం మంచిర్యాల జట్టు 157 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగి నిర్ణీత 20 ఓవర్లలో కేవలం 136 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. ఈ పోటీలో ఆదిలాబాద్ జట్టు రెండు వికెట్ల తేడాతో విజయం సాధించింది. జట్టులోని లుక్‌మాన్‌కు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది.

● మధ్యాహ్నం నిర్వహించిన మరో పోటీలో నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల జట్లు పోటీపడ్డాయి. ఇందులో మొదటగా బ్యాటింగ్ చేసిన కుమురంభీం జట్టు 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 219 పరుగులు స్కోరు సాధించింది. ఈ పోటీలో శ్రీనివాస్ 64 బంతుల్లో 105 పరుగులు చేశాడు. లడ్డు 59 పరుగులు చేశాడు. నిర్మల్ జిల్లా క్రీడాకారులు బౌలింగ్ చేసి యశ్వంత్‌రాయ్, సతీష్, రాములు చెరో ఒక వికెట్ తీశారు. అనంతరం 220 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన నిర్మల్ జిల్లా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 78 పరుగులు చేసి ఆలౌట్ కాగా కుమురంభీం ఆసిఫాబాద్ జట్టు 141 పరుగుల భారీ ఆధిక్యంతో విజయం సాధించింది. కాగా ఈ జట్టులో వాసీం మూడు, వెంకటరమణ రెండు, ప్రణయ్ ఒక వికెట్లు తీసి జట్టు విజయానికి తోడ్పడ్డారు. జట్టులో అత్యధిక పరుగులు చేసిన శ్రీనివాస్ మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్‌గా ఎంపికయ్యాడు. కాగా రెండు జట్లలో మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు చెరో రూ.1000 నగదును జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి ప్రదీప్ చేతుల మీదుగా అందజేశారు.





మ్యాన్‌ఆఫ్‌దమ్యాచ్ అవార్డు అందుకుంటున్న ఆసిఫాబాద్ క్రీడాకారుడు శ్రీనివాస్

తెలంగాణ తాడాట జట్టు మేనేజర్లుగా జిల్లావాసులు

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: తెలంగాణ తాడాట జట్టు మేనేజర్లుగా జిల్లావాసులు వ్యవహరించనున్నారు. ఈమేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, రాష్ట్ర పాఠశాల క్రీడా సమాఖ్య వారిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు వెంకటరమణ అండర్-19 జట్టుకు, మావలలోని ఎస్ఆర్ ప్రైమ్ ఉన్నతపాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కె.కల్యాణ్ అండర్-17 జట్టుకు మేనేజర్లుగా వ్యవహరిస్తారు. తెలంగాణ తాడాట అండర్-17 జట్టు శిక్షకుడిగా జిల్లా కేంద్రానికి చెందిన ప్రభుత్వ పాఠశాల నెం.1 వ్యాయామ ఉపాధ్యాయుడు ఎన్.హరిచరణ్‌ను నియమించారు. వీరి ఎంపిక పట్ల జిల్లా విద్యాశాఖాధికారి రవికాంత్‌రావు, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, పెటా సంఘం జిల్లా అధ్యక్షుడు పార్థసారథి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయుడు దయానందరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.


తెలంగాణ తాడాట జట్టు మేనేజర్లుగా కల్యాణ్, వెంకటరమణ



మావల చెరువులో రంగుల శుభోదయం


ఉదయిస్తున్న సూర్యుడు పులకరించేలా

ప్రకృతి కనువిందు!

ఆదిలాబాద్ జిల్లాలోని వివిధ చెరువుల సూర్యుడు ఉదయిస్తూ..అస్తమిస్తున్న భానుడి అందాలతో పాటు ప్రతిబింబ చిత్రాలు కనువిందు చేస్తున్నాయి. ఆ చిత్రాలే ఇవి..

చిత్రాలు ఈనాడు - ఆదిలాబాద్


అంకోలి చెరువులో ప్రతిబింబం

అడాణేశ్వర్ పుణ్యతిథికి తరలిన భక్తులు

భీంపూర్, న్యూస్‌టుడే: సద్గురు అడాణేశ్వర్ మహారాజ్ పుణ్యతిథి వేడుకల్లో పాల్గొనేందుకు అంతర్గాంకు చెందిన భక్తులు సోమవారం మహారాష్ట్రలోని అమరావతికి ప్రత్యేక వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. గ్రామం నుంచి 50 మందికి పైగా భక్తులు తరలివెళ్లారు. మంగళవారం అక్కడ జరిగే వేడుకల్లో పాల్గొని తిరుగుముఖం పడతారు. వారం రోజుల ముందు కొందరు భక్తులు పాదయాత్రకు తరలివెళ్లారు. ఏటా జనవరిలో మహారాజ్ పుణ్యతిథి వేడుకలు అమరావతిలో నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది.


అమరావతికి వాహనాల్లో తరలివెళ్తున్న అంతర్గాం గ్రామస్థులు

ఆశాలకు రూ.12.28 లక్షలు విడుదల

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో క్షయ నివారణకు రోగి సహాయకులుగా పని చేసిన 933 మంది ఆశా కార్యకర్తలకు రూ.12.28 లక్షలు విడుదల చేసినట్లు జిల్లా క్షయ నివారణ అధికారి తొడసం చందు తెలిపారు. ఈ మేరకు 2016 జూన్ వరకు ప్రోత్సాహకాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. దీన్ని ఆశా కార్యకర్తలు గమనించాలని సూచించారు.

బెల్లంపల్లి

మారమ్మ ఆలయంలో బోనాల పండుగ

నెన్నెల, న్యూస్‌టుడే: మండలం కేంద్రంలోని మారమ్మ అలయంలో గిరజనులు బోనాల పండుగ నిర్వహించారు. ఓగ్గు శంకర్ పూజారి ఆధ్వర్యంలో పట్నాలు వేశారు. కొత్త బియ్యంతో బోనాల్లో వంటలు చేసి దేవతలకు అర్పించారు. ఆలయంలో గిరజనలు ప్రత్యేక పూజలు చేశారు. వారం రోజుల పాటు గ్రామంలో మారమ్మ, లక్ష్మి దేవరలను ఉరేగించిన అనంతరం బోనాల పంగుడ నిర్వాహిస్తామని చెప్పారు. ప్రతిఏటా ఈకార్యక్రమం పాడి పంట బాగండాలని గ్రామం చల్లగా ఉండాలని లోక కల్యాణం కోసం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమలో పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు గ్రామస్థులు పాల్గొని పాల్గొన్నారు.



సైకిల్‌పై ప్రచారం చేస్తున్న నాదిర్‌షానక్వీ

‘కుల రహిత సమాజాన్ని నిర్మిద్దాం’

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: సామాజిక సేవ కార్యకర్తగా ఉన్న బెల్లంపల్లికి చెందిన నాదిర్‌షానక్వీ అన్నాహజారేను పోలి ఉండటంతో పాటు ఆయన కార్యకలాపాలు సేవకు అంకితం కావడంతో తెలంగాణ హజారేగా పేరుపొందారు. ఆయన హజారే వేషధారణతో వివిధ రాష్ట్రాల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన సైకిల్ మీద కుల, మత రహిత సమాజాన్ని నిర్మిద్దాం’ అనే నినాదంతో ఉన్న నామఫలకంతో బెల్లంపల్లి పట్టణ వీధుల్లో పర్యటించారు. ఆయన స్వచ్ఛభారత్ పై కూడా ఇలాగే ప్రచారం చేస్తున్నారు. ఆయనను అందరు అభినందించారు.


పూజలో పాల్గొన్న ఛైర్‌పర్సన్ సునీతారాణి

గూడెంలో ఛైర్‌పర్సన్ పూజలు

బెల్లంపల్లి: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం బెల్లంపల్లి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పసుల సునీతారాణి దండేపల్లి మండలంలోని గూడెం సత్యనారాయణ స్వామి దేవాలయంలో వ్రతంలో పాల్గొన్నారు. ఆమె తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ పూజల్లో కౌన్సిలర్లు బి.రాజేశ్వర్, ఎల్.రాములు, నాయకులు పి.మహేష్, రాజేష్, రాజం తదితరులు పాల్గొన్నారు.



బాబోయ్! ఇదీ దారే

ఇదీ ఏ అటవీ ప్రాంతంలోనో, మారుమూల పల్లెలో ఉన్న దారి కాదు. సాక్షాత్తు బెల్లంపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న 24 డీప్‌బస్తిలో ఉన్న అంతర్గత దారి ఇదీ. హన్మాన్‌బస్తి నుంచి 24డీప్‌బస్తి వరకు వేసిన సిమెంట్ దారికి ఇరువైపుల ఏపుగా పిచ్చిమొక్కలు, చెట్లు పెరగడంతో దారి ఇరుకుగామారింది. ఈ మార్గంలో పగలే భయంగా ఉంటే రాత్రిళ్లు ప్రజలు ఇటు రావాలంటేనే జంకుతున్నారు. బల్దియా అధికారులు శ్రద్ధ చూపి ఈదారిని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, బెల్లంపల్లి

5న దివ్యాంగుల సమావేశం

బెల్లంపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఈ నెల 5న పట్టణంలోని తిలక్ మైదానంలో దివ్యాంగుల సమావేశం నిర్వహించనున్నట్లు దివ్యాంగులు తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఉదయం 10గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెప్పారు. దివ్యాంగుల సమస్యలు, భవిష్యత్ కార్యచరణపై చర్చ ఉంటుందని తెలిపారు.

ఈత కొలను మూసివేత

- నిరుపయోగంగా నిర్మాణాలు
- ఆధునికీకరిస్తే అందరికీ ఉపయోగం


నిర్వహణలేని ఈత కొలను నిర్మాణాలు ఇవే

బెల్లంపల్లి, న్యూస్‌టుడే

సింగరేణి అధికారుల ఏకపక్ష నిర్ణయానికి, నిర్లక్ష్యానికి సాక్ష్యం ఇది. అవసరానికి లక్షలు వెచ్చించి నిర్మించిన నిర్మాణాలను కనీసం పట్టించుకోకుండా వదిలేసిన విచిత్రం. సింగరేణి ఆవిర్భావం నుంచి బొగ్గు ఉత్పత్తిలో కీలకమైన కేంద్రంగా ఉన్న బెల్లంపల్లి పట్టణంలో ఉన్న అన్నీ క్రీడా సౌకర్యాలను అధికారులు గాలికి వదిలేశారు. ప్రస్తుతం ఇలాంటి నిర్మాణం చేపడితే కనీసం కోటి రూపాయలకు పైగా వెచ్చించాలి. ఇలాంటి ఆధునిక సౌకర్యాలు గల పాత ఈత కొలనును సింగరేణి బెల్లంపల్లి ఏరియా అధికారులు నిర్వహణ మరిచి శాశ్వతంగా మూసేశారు. పాత వాటికి పాతర వేస్తు కొత్త నిర్మాణాలకు తెరలేపుతున్నారు. బెల్లంపల్లిలో ఆధునిక వసతులతో ఉండి నిర్వహణలేక శిథిలమైన సింగరేణి ఈత కొలనుపై న్యూస్‌టుడే కథనం..

పట్టణం ఆవిర్భావం అనంతరం ఊరికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో సింగరేణి యాజమాన్యం 60 ఏళ్ల క్రితం బూదాగెస్ట్‌హస్, ఇల్లందు క్లబ్‌లను నిర్మించారు. వాటికి ఆనుకుని అక్కడే నివాసాల్లో ఉండే అప్పటి ఉత్తరాది రాష్ట్రాల, బ్రిటీషు అధికారులకు ఆధునిక వసతులతో ఈతకొలనును కూడా నిర్మించారు. ఇక్కడ ఏరియా కేంద్రంగా బెల్లంపల్లి కొనసాగిన సంవత్సరాలు బూదాగెస్ట్ ఇల్లందు క్లబ్‌లతో పాటు ఈత కొలనుకూడ నిర్వహణ బాగా చేసే వారు. ఇక్కడ కేవలం సింగరేణిలో గుర్తించిన కొందరు అధికారులు, వారి కుటుంబాల వారు దీన్ని వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశారు. అప్పుడు ఇక్కడ ఎంతో అందమైన ఉద్యానవనాలు, నిర్వహణతో బూదా అతిథిగృహం, ఇల్లందు క్లబ్‌లు కళకళలాడేవి. మారిన సింగరేణి ప్రణాళికలతో పాటు ఇక్కడ ఉన్న బొగ్గు నిక్షేపాలు తగ్గడంతో బొగ్గుగనులన్నింటిని వరుసగా మూతపెట్టారు. బెల్లంపల్లి కేంద్రంగా ఉన్న అన్నీ విభాగాలను మూసివేయడంతో పాటు కొన్నింటిని ఇతర ప్రాంతాలకు తరలించారు. బెల్లంపల్లిలో ఉన్న జీ.ఎం. కార్యాలయాన్ని మారుమూల ప్రాంతమైన గోలేటి టౌన్‌షిప్ అటవీ ప్రాంతానికి తరలించారు. ప్రస్తుతం గోలేటిలో కూడా అంతగా అవసరం లేకున్నా రూ.కోటి వెచ్చించి మరో ఈత కొలను నిర్మించడం విశేషం. గోలేటిలో కూడా నిర్వహణపై నీలినీడలు కమ్ముకున్నట్లు తెలుస్తోంది. బెల్లంపల్లి పట్టణంలో ఉండే వేలాది మంది కార్మికులు, వందల మంది క్రీడాకారులకు, వారి కుటుంబాలకు ఉన్న అన్నీ సౌకర్యాలను క్రమంగా సింగరేణి అధికారులు దూరం చేస్తు వస్తున్నారు. సింగరేణి యాజమాన్యం ఏటా కార్మికుల సంక్షేమానికి కోట్లాది రూపాయలను ఖర్చు చేస్తున్నా అందులో అసలు వాటికి మాత్రం వీటిని కేటాయించడం లేదనే విమర్శలున్నాయి. ప్రస్తుతం బెల్లంపల్లిలో ఏరియా కార్మికులు, ఇతర ఏరియాల్లో పనిచేసే వేలాది మంది కార్మికులు వారి కుటుంబాలు వివిధ బస్తీల్లో నివాసం ఉంటున్నారు. ఇక్కడ బూదా గెస్ట్‌హౌజ్ ఉన్న ఈత కొలనును తిరిగి ప్రారంభించి, దానికి అన్నీ ఆధునిక వసతులు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక కార్మికులు కోరుతున్నారు.


నీళ్లు లేక వెలవెలబోతున్న ఈత కొలను

ఈత కొలను అందుబాటులోకి తీసుకురావాలి

✤ ఇల్లందు క్లబ్‌ను, బూదాగెస్ట్‌హౌస్‌లకు అన్నీ ఆధునిక హంగులు కల్పించాలి.

✤ నిబంధనలు సడలించి కార్మికులతో పాటు అన్నీ శాఖల ఉద్యోగులకు ఇక్కడ సభ్యత్వం కల్పించాలి.

✤ ఇక్కడే ఉన్న ఈత కొలనును కూడా ఆధునికీకరించి సింగరేణి కార్మికులు, వారి కుటుంబాలకు అందుబాటులో ఉంచాలి.

✤ సింగరేణి కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించే అన్నీ స్థాయి ఈతల పోటీలను ఇక్కడ నిర్వహించాలి.

✤ నిత్యం జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో జిల్లాలో అన్నీ స్థాయిల ఈతల పోటీలను ఇక్కడే నిర్వహించే అవకాశం కల్పించాలి.

కార్మికుల సంక్షేమంలో ఇదీ భాగమే

- జి.మోహన్, ఎన్ఎస్ఎస్ అధికారి



సింగరేణి యాజమాన్యం సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా ఈత కొలనులను కొనసాగించాలి. లేనిపోని కారణాలతో దీన్ని మూసివేయడం తగదు. కార్మికులు, వారి పిల్లలకు ఇది ఎంతో ఉపయోగకరం. ఈతను అన్నీవయస్సుల వారు సాధన చేయడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. అంతేగాకుండా కొన్ని రోగాలు దూరం అవుతాయి.

ఆరోగ్యానికి ఈత ఎంతో మంచిది

- కమల్‌కిషోర్ సార్డా, వివేకానంద వాకర్స్ అసోసియేషన్



సంపూర్ణ ఆరోగ్యానికి ఈత ఎంతో మంచిది. తక్షణమే బూదా అతిథిగృహంలో ఉన్న మూతపడిన ఈత కొలనును ప్రారంభించాలి. వేలాది మంది కార్మికులకు గుండెజబ్బులు, ఇతర దీర్ఘకాలిక రోగాలు వస్తున్నాయి. ఈత నేర్చుకుని సాధనచేస్తే అన్నీ దూరం అవుతాయి. కార్మికుల పిల్లలకు పోటీల్లో పాల్గొనే అవకాశం వస్తుంది. దీనికి సింగరేణి అధికారులు తగిన శ్రద్ధచూపాలి.

చురుగ్గా సాగుతున్న క్యాంపు కార్యాలయం పనులు

- రూ.80 లక్షల నిధుల కేటాయింపు

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నియోజకవర్గం కేంద్రాల్లో శాసనసభ్యులు ఉండేందుకు వీలుగా నివాసంతోపాటు అక్కడే క్యాంపు కార్యాలయం కోసం నిధులను మంజూరు చేసింది. ఇందులో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని పాత సింగరేణి ఉన్నత పాఠశాల ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలంలో ఎమ్మెల్యే నివాసం, క్యాంపు కార్యాలయానికి రూ. కోటి మంజూరు చేసింది. ఈ నిర్మాణం పనులను రహదారులు భవనాల శాఖ ద్వారా చేపట్టడానికి టెండర్లు పిలవగా బెల్లంపల్లి కార్యాలయం పనిని స్థానిక గుత్తేదారు దక్కించుకున్నారు. ప్రస్తుతం రూ. 80 లక్షల నిధులతో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గత ఏప్రిల్ నెలలో ఇక్కడ పనులను ప్రారంభించడంతో ప్రస్తుతం తదిమెరుగులు దిద్దుతున్నారు. కింద ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, పెద్ద హాల్, మొదటి అంతస్తులో బెడ్‌రూములు, కిచెన్, హాల్ నిర్మిస్తున్నారు. తెరాస ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రతి నియోజకవర్గం కేంద్రంలో ఎమ్మెల్యేలకు ఇలాంటి భవనాలను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇక్కడ పనులు సాగుతున్నాయి. మరో రెండు నెలల్లో అన్నీ పనులు పూర్తి చేస్తే భవనం ప్రారంభానికి సిద్ధం చేసే అవకాశాలున్నాయి.


ముస్తాబవుతున్న క్యాంపు కార్యాలయం

గ్రామ పంచాయతీ నిధులతో చేతి పంపు ఏర్పాటు

వేమనపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని నీల్వాయి కిందివాడలో సోమవారం రూ. లక్ష నిధులతో చేపట్టిన చేతి పంపు పనులను జడ్పీటీసీ సభ్యుడు సంతోష్‌కుమార్ ప్రారంభించారు. తాగునీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని చేతిపంపును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా నీల్వాయి గ్రామ పంచాయతీలో తాగునీటి ఎద్దడి జనావాలను గుర్తించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కుర్రు వెంకటేషం, సర్పంచి మళ్ళిక, ఉపసర్పంచి తిరుపతి రెడ్డి, నాయకులు సాబీర్‌అలీ, మధుసూధన్, పూర్ణచెంద్రారెడ్డి, మోహన్, పున్నం తదితరులు పాల్గొన్నారు.


పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ సభ్యుడు సంతోష్ కుమార్

నిన్నటి కూరగాయల ధరలు

కిలో రూపాయల్లో: టమాట 10, వంకాయలు 30, బెండకాయలు 30, బీరకాయలు 40, క్యాబేజీ 30, అలసంద 30, దొండకాయ 40, చిక్కుడుకాయ 60, కాకరకాయ 40, పచ్చిమిరపకాయలు 40, కాలిఫ్లవర్ 40, బంగాళదుంప 20, గోరు చిక్కుడు 30.

మూఢనమ్మకాలపై అవగాహన

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని సాయికుంటలో సోమవారం స్థానిక మంచిర్యాల వృత్తివిద్యా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఇంటింటికి తిరుగుతూ మూఢనమ్మకాలు, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ కవర్లను వినియోగించడం వల్ల ఏర్పడే అనర్థాలను వివరించారు. దీంతో పాటు చెన్నూరు రోడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిచ్చిమొక్కలను తొలగించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి శ్రీదేవి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

బెల్లంపల్లి

నూతన సంవత్సరానికి సాదరస్వాగతం

★ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నయ్య

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతు కొత్త సంవత్సరం 2018 కి అన్నివర్గాల ప్రజలు ఘనంగా సాదరస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి నుంచి బెల్లంపల్లి పట్టణంలోని వివిధ వార్డుల్లో ఇందుకోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసుకున్న శిబిరాల్లో యువకులు పెద్దఎత్తున ఆడి, పాడారు. కొత్త సంవత్సరం ప్రారంభం అయిన సమయంలో పెద్దఎత్తున కేక్‌లను కత్తిరించి కేరింతలు కొట్టారు. ఈసారి పోలీసులు కొత్త సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని కొన్ని కఠిన నిబంధనలను పెట్టడంతోయువకులు దారుల్లో, వీధుల్లో తిరగడం తగ్గింది. దీంతో చాలా మంది నివాసాల్లోనే వేడుకలను జరుపుకున్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ రకాల వంటకాలతో వెలిసి దుకాణాలు, బేకరిలు కళకళలాడాయి. మద్యం దుకాణాలుకిక్కిరిసి పోయాయి. కొత్త సంవత్సరం ప్రారంభం రోజును పురస్కరించుకుని ఉదయం చాలా మంది మహిళలు వాకిల్లలో రంగురంగుల ముగ్గులు వేశారు. పట్టణంలోని సీఎస్ఐ, సీఎంఐ, పెంతోకోస్తు, ఇతర చర్చిల్లో ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.

శ్రీకోదండరామాలయంలో..

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య స్థానిక శ్రీకోదండరామాలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. కొత్త సంవత్సరంలో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కొత్త ఆశలతో, లక్ష్యం అందరం ముందుకు వెళ్లాలనిఆయన కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ తెరాస అధ్యక్షుడు బి. నారాయణ, నాయకులు ఎస్. శ్రావణ్, మద్దికిషోర్, జి. రాజం, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: నూతన సంవత్సరం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన నూతన సంత్సరం కేక్‌ను కోసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణి చేశారు. ఆయన అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, అధికారులు వచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమాల్లో ఎంపీపీ పి. సుభాష్‌రావు, పట్టణ తెరాస అధ్యక్షుడు బి. నారాయణ, సర్పంచి మంద అనిత, నాయకులు పెద్దన్న, ఎస్. కె. యూసుఫ్, జి. రాజం, రాంచందర్, శంకర్‌సింగ్,రాజలింగు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సత్యదేవుని మినిస్ట్రిస్ చర్చిలో నూతన సంవత్సరం ప్రార్థనల్లో పాల్గొన్నారు.

కాసిపేట గ్రామీణం: నూతన సంవత్సర వేడుకలను మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు యువకులు, యువతులు, మహిళలు చిన్నారులు ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. కేకులు కోసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం ఉదయం మహిళలు, యువతులు ఇళ్ల ముందు వేసిన రంగు రంగుల ముగ్గులు ఆకర్షణగా నిలిచాయి.

తాండూరు: నూతన సంవత్సర వేడుకలను తాండూరు మండలంలో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం సాయంత్రం నుంచే 2018 సంవత్సరానికి స్వాగతం పలికే కార్యక్రమాలను నిర్వహించారు. సోమవారం ఇళ్ల ముందు కూడా 2018 సంవత్సర ముగ్గులు వేసి వాకిళ్లను అలంకరించారు. సోమవారం తాండూరు రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. తహసీల్దారు రామచంద్రయ్య, ఉప తహసీల్దారు మాణిక్‌రావు, ఆర్ఐ ప్రభులింగం, ఇతర సిబ్బంది పాల్గొని కేకు కోసి సంబరాలు నిర్వహించారు.

బెల్లంపల్లి గ్రామీణం: బెల్లంపల్లి మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలను యువకులు, గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్ధరాత్రి యువకులు కేకులు సంబరాలు చేసుకున్నారు. సోమవారం ఉదయం గ్రామాల్లో ముగ్గులతో నూతన ఏడాదికి స్వాగతం పలికారు. మండలంలోని ఆకెనపల్లి, పాతబెల్లంపల్లి, గురిజాల, చాకెపల్లి, కన్నాల, పెర్కపల్లి, బట్వాన్‌పల్లి గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో యువకులు, గ్రామీణులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

నెన్నెల: నెన్నెల మండలంలో ఆంగ్ల సంవత్సరాది వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే ఇళ్ల ముందు చిన్నారులు రంగు రంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని చర్చీల్లో ఆదివారం రాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురు యువకులు ఆట పాటలతో సందడి చేశారు. గ్రామాల్లో పండుగ వాతావరణ నెలకొంది. ప్రభత్వం సైతం సెలవు ప్రకటించడంతో చిన్నారులు, కళాశాల విద్యార్థులు పల్లెలో సందడి చేశారు.



శ్రీకోదండరామాలయంలో ఎమ్మెల్యే చిన్నయ్య పూజలు



దుబ్బపల్లిలో ముగ్గులు వేస్తున్న యువతులు



చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే చిన్నయ్య



సంబరాలు చేసుకుంటున్న రెవెన్యూ సిబ్బంది



మొక్క పెరిగేదెలా..!

నేటి చిత్రం

హరితహారంలో నాటిన మొక్కలు ప్రాణం పోయమంటూ ప్రాధేయపడుతున్నాయి. బెల్లంపల్లి మండల పరిషత్ కార్యాలయం నుంచి మొదలుకుని భీమిని, నెన్నెల మండలాల వరకు రోడ్డుకు ఇరువైపుల హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. అయితే కొన్ని మొక్కలు నీళ్లు లేక ఎండిపోతున్నాయి. మరికొన్ని మొక్కలు కంచె ఉండగానే కిందపడిపోతున్నాయి. అయితే కంచెకు బలమైన ఊతం లేకపోవడంతో మొక్కలతో పాటు కంచెలు పడిపోతున్నాయి. కంచెలకు బలమైన కర్రలు పాతితే మొక్కలు కూడ నిలువుగా పెరిగే అవకాశం ఉంది.

- న్యూస్‌టుడే, బెల్లంపల్లి పట్టణం

నిర్మించారు.. నిర్వహణ మరిచారు



దర్పణం

జోగాపూర్ గ్రామంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిర్వహణ లేక నిరుపయోగంగా ఉంది. ఐదేళ్ల క్రితం రూ. 10 లక్షలతో నిర్మించినా నేటివరకు వినియోగంలోకి రాలేదు. అధికారులు నిర్వహణ విషయంలో శ్రద్ధ చూపలేదు. జోగాపూర్ మత్తడి వాగులో బావి తవ్వారు అక్కడి నుంచి ట్యాంక్‌కు వాటర్ ఎక్కించి రెండు గ్రామాలకు నీటిని సరఫరా చేయాలి. జోగాపూర్ గ్రామస్థులు ఘన్‌పూర్ గ్రామానికి నీటిని సరఫరా చేస్తే మాగ్రామానికి నీరు సరిపోదని అడ్డుకున్నారు. దీంతో ఘన్‌పూర్ గ్రామానికి నీటి సరఫరా చేయలేదు. కనీసం జోగాపూర్ గ్రామంకు సైతం ట్యాంక్ ద్వార నీటి సరఫరా లేదు. కేవలం నేరుగా పంపింగ్ ద్వారా సరఫరా చేస్తున్నారు. దీంతో నీటి ట్యాంక్ అలంకారప్రాయంగా దర్శనమిస్తోంది.

- న్యూస్‌టుడే, నెన్నెల

సంతలో పశువులకు నీరు కరవు

ముత్యంపేట(దండేపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: దండేపల్లి మండలం ముత్యంపేట పశువుల సంతలో పశువులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. నీటి కోసం ఏర్పాటు చేసిన నీటితొట్లలో నీరు నింపకపోవడంతో రైతులు వాటికి నీరు పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వాటిలో నీరు ఏర్పాటు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



ముత్యంపేట సంతలో నీరు లేక ఖాళీగా ఉన్న నీటితొట్లు

సేంద్రీయ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలి

భారతీయ రైతు సహకార సంఘం జిల్లా నాయకులు కేవి ప్రతాప్

నర్సింగాపూర్ (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: రైతులు సేంద్రీయ వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని భారతీయ రైతు సహకార సంఘం జిల్లా నాయకులు కేవి ప్రతాప్ అన్నారు. సోమవారం హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామంతో భారతీయ రైతు సహకార సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతు సహకార సంఘం ఏర్పడి ఏడాది ముగిసినందున చేసిన పొదుపులు, ఆదాయ వ్యయాలను ప్రతి రైతు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో పాటు వ్యవసాయంలో రైతులకు కావాల్సిన సహకారాన్ని సంఘం ద్వారా అందించేందుకు చేపట్టాల్సిన చర్యలపై వివరించారు. అనంతరం ప్రస్తుత యాసంగి పంటలకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు, వేసే పంటలపై చర్చించారు. రసాయనిక ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సేంద్రీయ ఎరువుల వినియోగం పెంచుకుంటే భూమిలో సారం పెరిగి పంటల్లో మేలైన దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. కొంతమేరకు ఇబ్బందులు ఎదురైనా రైతులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు బొలిశెట్టి తిరుపతి, ప్రధానకార్యదర్శి ఏనుగు భూపతిరెడ్డి, ఎనగందుల కృష్ణమూర్తి, మారు వెంకటరెడ్డి, మల్లేష్, శ్రీనివాస్, తదితరులు గుడిపేట, నంనూరు, నర్సింగాపూర్, రాపల్లి, కర్ణమామిడి, టీకనపల్లి తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేవి ప్రతాప్, పాల్గొన్న నాయకులు

రక్తనిధి కేంద్రంలో నిల్వలు

ఏసీసీ(మంచిర్యాల): మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తనిధి కేంద్రంలో నిల్వలు సోమవారం వరకు ఎ పాజిటివ్ 8, ఎ నెగటివ్ 2, బి పాజిటివ్ 44, బి నెగటివ్ 1, ఏబీ పాజిటివ్ 3, ఏబీ నెగటివ్ 1, ఒ పాజిటివ్ 33, ఒ నెగటివ్ 8 అన్ని పరీక్షలు చేసి సిద్ధంగా ఉన్నాయి. రక్తం అవసరం ఉన్నవారు కేంద్రం స్థిరవాణి సంఖ్య(08736-259259, 252259)లను, లేదా రక్తనిధి కేంద్రం నిర్వాహకుడు డా. డి. విష్ణుమూర్తి చరవాణి(9492557337)ని సంప్రదించగలరు.

చెన్నూరు

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

కోటపల్లి: కోటపల్లి మండలం సూపాక గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో కోట దుర్గయ్య అనే రైతుకు చెందిన గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. సుమారు రెండు ఎకరాలకు సంబంధించిన వరిగడ్డిని ఇటీవల పెరట్లో నిల్వచేయగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో పశుగ్రాసం పూర్తిగా కాలిబూడిదైంది. ఈ ప్రమాదంలో బాధితునికి రూ. 25 వేల ఆర్థికనష్టం వాటిల్లగా వీఆర్వో రవిందర్ సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

జైపూర్, న్యూస్‌టుడే: మాదిగలు రాజకీయంగా అభివృద్ధి చెందినప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మార్పీఎస్(టీఎస్) మండలాధ్యక్షుడు రేగుంట గట్టయ్య అన్నారు. సోమవారం ఇందారంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మాదిగలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారి అభివృద్ధి కోసం వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, డప్పు, చెప్పుకు రూ.2 వేలు పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాదిగలకు రాజకీయ చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ నెల 6,7 తేదీల్లో నాగార్జున సాగర్‌లో రాజకీయ శిక్షణ తరగతులకు నిర్వహిస్తామని తెలిపారు.

విలువైన దస్త్రాలకు రక్షణ కరవు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే:

మందమర్రి పురపాలిక కార్యాలయంలో విలువైన దస్తావేజులకు భద్రత లేకుండా పోయింది. జాగ్రత్తగా భద్రపరచాల్సిన అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు. దీంతో ఇప్పటికే అనేక విలువైన దస్తావేజులు మాయం అయ్యాయి. పాలకవర్గం లేక అడిగేవారు లేకపోవడంతో విలువైన పత్రాలను అందరు తిరిగేచోట భద్రపరచడం విస్మయానికి గురి చేస్తోంది. అధికారులు తమ గదుల్లో బీరువాలల్లో కొన్ని భద్రపరిచినా ఆ గదులకు రక్షణగా కిటికి అద్దాలు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. మందమర్రి పురపాలికలో విలువైన దస్త్రాలకు రక్షణ కల్పించాల్సిన అవసరంపై 'న్యూస్‌టుడే' కథనం.

- కార్యాలయం గదుల కిటికీలకు అద్దాలు లేవు
- అనుకోని సంఘటన జరిగితే భారీ నష్టం
- మందమర్రి పురపాలికలో ఇదీ పరిస్థితి


అద్దం లేని కిటికి పక్కన బీరువా



ఐకేపీ గదిలోకి కిటికీకి అడ్డుగా పెట్టిన నామాఫలకం

మందమర్రి పురపాలికగా అవతరించి 20 ఏళ్లు అవుతుంది. ఎన్నికలు జరగకపోవడంతో పాలకవర్గం లేకుండా పోయింది. మొదట్లో చిన్న భవనంలో కొనసాగిన బల్దియా అనంతరం అక్కడ నూతన భవనం నిర్మిస్తుండడంతో మూడేళ్ల పాటు సింగరేణి కమ్యూనిటిహాల్ పక్కన సింగరేణి క్వార్టర్‌లో కొనసాగించారు. సుమారు ఎనిమిది ఎకరాల్లో పది గదులతో విశాలమైన నూతన భవనాన్ని రూ.60 లక్షలతో నిర్మించి 2008లో ప్రారంభించారు.. ఈ గదులకు రక్షణగా ఆధునిక పద్ధతిలో అద్దాలతో కిటికీలను ఏర్పాటు చేశారు.

తెలంగాణ ఉద్యమం సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పురపాలిక కార్యాలయంలోని అద్దాలను ధ్వంసం చేశారు. ఇది జరిగి దాదాపు ఏడేళ్లు అవుతున్నా ఇంత వరకు తిరిగి వాటిని బాగు చేయలేదు. కార్యాలయంలో అన్ని గదుల కిటికీ అద్దాలు ధ్వంసం కావడంతో కార్యాలయంలో విలువైన దస్తావేజులకు రక్షణ లేకుండా పోయింది. పురపాలిక పరిధిలోని 24 వార్డుల అభివృద్ధి పనులు, పుర ప్రజల వివరాలు, వారి ఇళ్లకు సంబంధించినవి, కార్మికులు, అధికారులకు సంబంధించిన అనేక పత్రాల భద్రత అయోమయంగా మారింది. కార్యాలయంలో కిటికీల పక్కనే రూ.లక్షలతో కొనుగోలు చేసిన సంగణకాలు, ఇతర విలువైన సామగ్రి ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక అధికారులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఓసారి తహసీల్దార్ కార్యాలయంలో రక్షణ ఏర్పాట్లు సక్రమంగా లేకపోవడంతో ఎంతో విలువైన దస్తావేజులు దగ్ధమయ్యాయి.

మూడేళ్ల కిందటి పత్రాల్లో కొన్ని లేవు..

దస్తావేజులను భద్రపరచడంలో కొందరు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. గతంలో నల్లా కనెక్షన్లకు సంబంధించిన దస్తావేజులు, పన్ను వసూళ్లు, ట్రేడ్‌లైసెన్స్‌లకు, అభివృద్ధి పనులకు సంబంధించి అనేక పత్రాలు మాయం చేసిన విషయం తెలిసిందే. ఇటీవల కాలంలోని దస్తావేజుల సమాచారం మాత్రమే సంబంధిత అధికారుల వద్ద ఉన్నాయి. సుమారు 3 నుంచి 10 ఏళ్లకు సంబంధించిన పత్రాలు కొన్ని తమ కార్యాలయంలో లేవని అధికారులే చెబుతున్నారు. దీనికి తోడు వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన గదిలో పన్నులకు సంబంధించిన పత్రాల పుస్తకాలు ఉంచుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.


కిటికీ పక్కనే విలువైన దస్తావేజులు

అధికారులు స్పందించాలి



గుడ్ల రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

కార్యాలయంలోని కిటికీ అద్దాలు ధ్వంసమై ఏడేళ్లు అవుతుంది. అధికారులు అద్దాలను బిగించేందుకు చర్యలు చేపట్టలేదు. దీంతో కార్యాలయంలో ఎంతో విలువైన దస్తావేజుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. ఆకతాయిలు గాని ఇతర వ్యక్తులతో అనుకోని సంఘటన జరిగితే పరిస్థితి తీవ్రంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విలువైన పత్రాలు, కంప్యూటర్లకు భద్రత కల్పించాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం



- సమ్మయ్య, మున్సిపల్ కమిషనర్

మందమర్రి బల్దియాకు వచ్చే నిధులను కార్యాలయం అవసరానికి వినియోగించే అవకాశం లేదు. కార్యాలయంలో కిటికీల ఏర్పాటు, ఇతర సామగ్రి కొనుగోలు చేసే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు చేపడుతాం. ఇందుకోసం త్వరలో ప్రతిపాదనలను సిద్ధం చేసేందుకు కసరత్తు ప్రారంభిస్తాం.

తెరపై ఈనాడు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: మంచిర్యాలలో... శ్రీనివాస- ఎంసీఏ, వెంకటేశ్వర- హలో, సీసీసీలో దేవి తిరుమల స్క్రీన్-1లో- ఎంసీఏ, స్క్రీన్-2లో హలో. లక్ష్మీ కాంప్లెక్స్: ఆక్సిజన్.


కిష్టంపేట పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్డి

స్వచ్ఛ ఆశయం నీరుగారుతోంది

దర్పణం

మండలంలోని కిష్టంపేట జిల్లాపరిషత్తు పాఠశాలలో రెండేళ్లక్రితం చేపట్టిన మరుగుదొడ్డి పనులు అసంపూర్తిగానే దర్శనమిస్తున్నాయి. 2015లో స్వచ్ఛ పాఠశాల పథకంలో మరుగుదొడ్డి నిర్మాణ పనులను ప్రారంభించిన గుత్తేదారు నీటిసరఫరా కోసం పైప్‌లైన్, వాటర్ ట్యాంకు, తదితర పనులను ఇంకా పూర్తి చేయలేదు. వేలాది రూపాయలు వెచ్చించినా.. ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో స్వచ్ఛ ఆశయం నీరుగారుతోంది. ఇప్పటికైన ఆర్వీఎం అధికారులు స్పందించి మరుగుదొడ్డి పనులను పూర్తిచేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, చెన్నూరు గ్రామీణం

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: రైతులకు నిరంతరం 24 గంటల పాటు విద్యుత్తు సరఫరా పంపిణీ ప్రారంభించిన సందర్భంగా మందమర్రి మండలం చిర్రకుంట గ్రామంలో సోమవారం తెరాస ఆధ్వర్యంలో రైతులు కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వొడ్నాల కొమురయ్య మాట్లాడుతూ కేసీఆర్, రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి హామీని నెరవేర్చారన్నారు. 24 గంటల పాటు విద్యుత్తు సరఫరాతో రైతుల కష్టాలు తొలగిపోతాయని హర్షం వ్యక్తం చేశారు. ఇక నుంచి రాత్రిపూట పొలాల వద్ద నిరీక్షించాల్సిన అవసరం లేదన్నారు. రైతులు పండించే రెండు పంటలకు ఎకరాకు రూ.8 వేల చొప్పున అందించేందుకు సిద్ధం అవుతున్నారని కొనియాడారు. రైతుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో అమలు కాబోతున్నాయని వివరించారు. కేసీఆర్‌కు రైతులు జీవితాంతం రుణపడి ఉంటారని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలం శేఖర్, రాజశేఖర్, కంది ముకుందరెడ్డి, అడప శంకర్, నెరళ్ల మల్లేష్, సున్నం శివ, నంసాని అశోక్, రాంటెంకి శ్రావణ్‌కుమార్, దుర్గం సాగర్ తదితరులు పాల్గొన్నారు.


కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న తెరాస నాయకులు, రైతులు

స్వామియే శరణం అయ్యప్ప

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: 'స్వామియే శరణం అయ్యప్ప, హరిహర సుధనే శరణం అయ్యప్ప...వీరాధి వీరనే శరణం అయ్యప్ప' అంటూ మాలధారణ చేసిన భక్తుల భజన, కీర్తనలతో ఈ ప్రాంతమంతా మార్మోగింది. సోమవారం రాత్రి రామకృష్ణాపూర్ పట్టణంలోని విజయగణపతి దేవాలయ ప్రాంగణంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వామి గాధరాజు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పండితులు పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. గోదావరి జలంతో కలశ పూజ, అయ్యప్పస్వామికి పాలు, పెరుగు, తేనే, చందనం, విభూది, గంధం, పన్నీరు, పూలతో అభిషేకించారు. భజన, హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు 18 మెట్లు వెలిగిస్తున్న క్రమంలో శరణుఘోషతో తన్మయత్వంతో ఊగిపోయారు. మధ్యాహ్నం,రాత్రి భక్తులందరికి మహా అన్నదానం నిర్వహించారు.


గీతాలు ఆలపిస్తున్న స్వాములు


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

ఘనంగా మహార్ విజయోత్సవం

కోటపల్లి, న్యూస్‌టుడే: విజయానికి చిహ్నంగా నిలిచిన మహార్ విజయోత్సవ దినం 200 సంవత్సరాలు దాటిన సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం కోటపల్లి మండలం బోరంపల్లి గ్రామంలో నేతకాని మహార్ కులహక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంఘం జిల్లా యూత్ నాయకులు దుర్గం కృష్ణదాస్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి మహార్ కులస్థులు నాడు అణచివేతకు గురైన సంఘటనలు తదుపరి సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాడి సారయ్య, గోమాస రాజసమ్ములు, దుర్గం తిరమల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పాల వర్తక సంఘం కమిటీ ఎన్నిక

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి మండల పాలవర్తక సంఘం నూతన కమిటీని ఎంపికచేసినట్లు సంఘం నూతన అధ్యక్షుడు వీరమల్ల రాజయ్య(ఆర్కేపీ) సోమవారం తెలిపారు. సంఘం ఉపాధ్యక్షుడిగా ఎండీ.ఫిరోజ్(సారంగపల్లి), ప్రధాన కార్యదర్శి బండారి లింగమూర్తి(వెంకటాపూర్), కోశాధికారి సంగ కుమారస్వామి(మందమర్రి), కార్యదర్శులు ఐట్ల శ్రీనివాస్(బొక్కలగుట్ట), మంచికట్ల శ్రీనివాస్(శేషపల్లి), సహాయ కార్యదర్శులుగా బొలిశెట్టి స్వరూప(మందమర్రి), అత్తి రవి(చిర్రకుంట), సభ్యులు బండారు శంకరయ్య, ముచ్చమర్తి మల్లక్క, బాసాని శ్రీనివాస్, తాళ్లపెల్లి బుచ్చమ్మ, కాసర్ల నారాయణ, అంకతి రాయమల్లు, బైర రవి, కుడిద లింగమూర్తి, పెంట రమేష్‌లను ఎంపికచేసినట్లు ఆయన తెలిపారు.

చెన్నూరు

జాతిని ఐక్యం చేయాలి

జైపూర్, న్యూస్‌టుడే: నేతకానిలు జాతి వివక్షకు గురవుతున్నారని, ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగల్గుతామని మండలాధ్యక్షుడు జుంబిడి రాజమల్లు అన్నారు. సోమవారం నర్సింగాపూర్ గ్రామంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. కులస్థులను చైతన్య పరుస్తూ, హక్కులను సాధించాలన్నారు. అనంతరం గ్రామ నూతన కమిటీ నియామకం జరిగింది. అధ్యక్షుడిగా పాయిడి రాజేష్, ఉపాధ్యక్షుడిగా జుంబిడి సాయి కుమార్, ప్రధాన కార్యదర్శిగా చిన్న లింగయ్య, కార్యదర్శిగా జుంబిడి లింగయ్య, కోశాధికారిగా పెద్ద లింగయ్య, గౌరవధ్యక్షుడిగా పాయిడి రాజలింగు, యువత అధ్యక్ష, కార్యదర్శులుగా దుర్గం రాజేష్, సరేష్‌లను ఎన్నుకున్నారు.



ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు

చెన్నూరు, న్యూస్‌టుడే: నియోజకవర్గవ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు అంబరాన్ని తాకాయి. రాత్రి 12 గంటలకు చెన్నూరు పట్టణమంతా బాణాసంచా చప్పుళ్లతో హోరెత్తింది. సోమవారం ఎక్కడ చూసినా పండగ వాతావరణం నెలకొంది. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఏ ఇంటి ముందు చూసినా మహిళలు, యువతులు రంగురంగుల ముగ్గులు వేసి ఉత్సాహంగా వేడుకలను జరుపుకొన్నారు. వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక కస్తూర్బా ఆశ్రమ పాఠశాల, రైజింగ్ సన్, లయోల, కేటీఎస్, ఎస్‌జీవీ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. తరగతి గదులను అందంగా అలంకరించారు. నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ అర్ధరాత్రి కేకును కోసి ఉపాధ్యాయులు, విద్యార్థులు వేడుకలను ఘనంగా నిర్వహించుకొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ కిషోర్, ఎస్సైలు ప్రవీణ్‌కుమార్, బెనర్జీలు పట్టణంలో భారీ బందోబస్తు నిర్వహించారు.


చెన్నూరులో వేడుకలను జరుపుకొంటున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


వాగ్దేవి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు

చెన్నూరు గ్రామీణం: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాల్లోని యువతీ యువకులు, విద్యార్థులు, చిన్నారులు శనివారం అర్ధరాత్రి కేకులు కోసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు, యువతులు, చిన్నారులు ఇళ్లముందు రంగులతో అందమైన ముగ్గులు వేశారు.


నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న యువకులు

మందమర్రి పట్టణం: నూతన సంవత్సర వేడుకలను సోమవారం ప్రజలు, వివిధ పార్టీలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు వారి ఇళ్ల ముందు అందమైన ముగ్గులు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సీఐ రాంచందర్‌రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 8 గంటల నుంచి శుక్రవారం తెల్లవారుజామున ఐదు గంటల వరకు స్థానిక సాయి బాబా ఆలయం, పాలచెట్టు, పాతబస్టాండ్ ప్రాంతాలలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిని అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ నిర్వహించి వదిలేశారు.


మందమర్రిలో చిన్నారితో కేక్ కోయిస్తున్న తండ్రి

మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్‌రావు కేక్ కోసి సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మరింత సమర్థంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ప్రదీప్‌కుమార్, భాస్కర్‌రావు, ఎస్సై వెంకటేశ్వర్లుతో పాటు కానిస్టేబుళ్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జైపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను చిన్న, పెద్ద అంతా ఘనంగా నిర్వహించుకున్నారు. అర్ధరాత్రి వరకు వేచి చూసిన యువత 12 గంటల తర్వాత నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేస్తూ, బాణాసంచా కాల్చారు. క్రైస్తవులు వారి మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచి మహిళలు ముగ్గులు వేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తనిఖీలు నిర్వహించారు.

కోటపల్లి: కోటపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను చిన్నారుల నుంచి మొదలుకొని యువకులు, మహిళలు, పెద్దల వరకు సోమవారం తెల్లవారుజాము వరకు ఆనందోత్సాహాలతో నిర్వహించారు. స్థానిక పోలీస్‌స్టేషన్లో ఎస్సై వెంకన్న విద్యార్థులతో కలిసి కేకును కోశారు. ఆశ్రమ వసతిగృహ విద్యార్థినులు వివిధ ఆకృతులతో కూడిన రంగవల్లులతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించారు.


మందమర్రిలో ముగ్గులు వేస్తున్న మహిళలు


వేడుకల్లో పాలుపంచుకున్న సీఐ రాంచందర్‌రావు, ఎస్సైలు ప్రదీప్‌కుమార్, భాస్కర్‌రావు, సతీష్

మహిళలకు ముగ్గుల పోటీలు

కోటపల్లి: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం కోటపల్లి మండలం సర్వాయిపేట్ గ్రామంలో తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చారు. విజేతలను ఎంపికచేసి నిర్వాహకులు బహుమతులను అందించారు. ప్రథమ బహుమతి దుర్గం శ్రావణి, ద్వితీయ బహుమతి బుక్య అంజుం, తృతీయ బహుమతి సంధ్యారాణి, వనజ, దుర్గం రాజేశ్వరి గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్ణేతలు జేక సునిత, రాజేశ్వరితో పాటు టీమాస్ మండల నాయకులు కావెరి రవి, దొబ్బల సమ్మయ్య, వెంకటి, మల్లేష్, శారద, శ్రీలత, పార్వతి తదితరులు పాల్గొన్నారు.


ముగ్గులు వేస్తున్న యువతులు


అందమైన రంగవల్లులను వేస్తున్న మహిళలు


పోలీస్‌స్టేషన్ ఆవరణలో కేకును కోస్తున్న ఎస్సై వెంకన్న


రంగవల్లులు వేస్తున్న ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

ప్రజలు సంతోషంగా ఉండాలి

నూతన సంవత్సర వేడుకల్లో విప్ నల్లాల ఓదెలు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: నూతన సంవత్సరంలో ప్రజలు మరింత ఎక్కువ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ఆకాంక్షించారు. సోమవారం మందమర్రిలోని తన నివాసంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక వ్యాపార సంఘం సభ్యుల సమక్షంలో కేక్ కోసి అందరికీ పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఓదెలు మాట్లాడుతూ నిత్యం నియోజికర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూనే వారి సమస్యల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజల్లో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన 26 సంక్షేమ పథకాలతో ప్రజలందరు ఆనందంగా ఉన్నారని తెలిపారు. నిరుద్యోగ సమస్యను అధిగమించేందుకు, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేలాది ఉద్యోగాలను భర్తీ చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అర్హులైన ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొలిషెట్టి కనుకయ్య, నల్లాల క్రాంతి, ఎస్. ప్రభాకర్. జె.రవీందర్, మేడిపల్లి సంపత్, బట్టు రాజ్‌కుమార్, నూతి తిరుపతి, పెండ్రి రాజిరెడ్డి, మంద తిరుమల్, ఎర్రరాజు, పైడిమల్ల నర్సింగ్, పాణీ తదితరులు పాల్గొన్నారు.


మందమర్రిలో కేకును నాయకులకు తినిపిస్తున్న విప్ ఓదెలు


తన కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలు జరుపుకొంటున్న విప్ ఓదెలు

బోరుపంపు చుట్టూ మురుగునీటి కంపు

చెన్నూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దుగ్నెపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా ఉన్నాయి. ప్రధాన రహదారి పక్కనే ఉన్న బోరుపంపు చట్టు మురుగునీళ్లు నిలిచిఉన్నాయి. దీంతో నీళ్లు కలుషితమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. వెంటనే పంచాయతీ అధికారులు స్పందించి బోరు పంపు వద్ద మురుగునీళ్లు నిలిచి ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


దుగ్నెపల్లిలో బోరుపంపు చుట్టు మురుగునీటి కంపు

కూరగాయల ధరలు

మందమర్రి పట్టణం, న్యూస్‌టుడే: నిన్నటి ధరలు:, కిలో రూపాయల్లో: టమాట 10, వంకాయ 30, మిర్చి 30, బెండకాయ 50, అల్చింత 30, దొండ 30, క్యాబేజీ 40, కాలిఫ్లవర్ 50, కాకర 40, బోడ కాకర 150, క్యారెట్ 70, బీర 80, గోరుచిక్కుడు 40, చిక్కుడు 50, సొరకాయ 15, పాలకూర 20, తోటకూర 20, చుక్కకూర 30, కోతిమీర్ 30